ఇక చూసుకో నను తెలుసుకో నేనే...నేనే....నేనే... ॥ఈ॥

**సిరిసంపదలు(1962)** **గానం : ఎస్.జానకి,ఘంటసాల**
**సంగీతం : మాస్టర్ వేణు** **రచన : ఆచార్య ఆత్రేయ**

పల్లవి : ఈ పగలు రేయిగా పండు వెన్నెలగ మారినదేమి చెలీ
ఆ కారణమేమి చెలీ మె : ఆ......
దు: ఊ.....వింతకాదు నా చెంతనున్నది
వెండి వెన్నెల జాబిలి నిండు పున్నమి జాబిలి మె: ఓ......

చ1)దు: మనసున తొణికే చిరునవ్వెందుకు పెదవుల మీదికి రానీవు
మె: ఆహా, ఓహో అహా ఆ...
దు: మనసున తొణికే చిరునవ్వెందుకు పెదువుల మీదికి రానీవు
పెదవి కదిపితే మదిలో మెదిలే మాట తెలియునని మానేవు; మె:ఊ.....
దు: వెండి వెన్నెల జాబిలి నిండు పున్నమి జాబిలి
మె: ఆ...... దు: ఓ....ఆ : ఆ....... దు : ఊ........

చ2దు: కన్నులు తెలిపే కథలనెందుకు రెప్పలార్చియే మార్చేవు
మె: ఆ........ఆ.........
దు: కన్నులు తెలిపే కథలనెందుకు రెప్పలార్చియేమార్చేవు
చెంపలు పూచే కెంపులు నాతో నిజము తెలుపునని దడిసేవు
మె: ఓహో హో
దు: వెండి వెన్నెల అటువైపు తిరిగితే అగుపడదనుకుని నవ్వేవు

www.mohanpublications.com

ఆధ్యాత్మిక జ్యోతిష,వాస్తు,వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములు
మోహన్ పబ్లికేషన్స్ - కోటగుమ్మం, రాజమండ్రి


3)దు : అలుకచూపి అటువైపుతిరిగితే అగుపడదనుకుని నవ్వేవు; మె:ఉహ్హూ హ్హూ
దు: అలుక చూపి అటువైపు తిరిగితే అగుపడదనుకుని నవ్వేవు
నల్లని జడలో మల్లెపూలు నీ నవ్వునకర్థము చూపేను మె:ఆహా
దు: వెండి వెన్నెల జాబిలి నిండుపున్నమి జాబిలి
ఇ: ఆహా హా....ఊహు......

**ఎర్రగులాబీలు (1979)** **గానం : ఎస్.జానకి,బాలు**
**సంగీతం : ఎమ్.ఎస్.విశ్వనాథన్** **రచన : రాజశ్రీ**

పల్లవి : ఈ ఎర్రగులాబీ విరిసినది తొలిసారి ననుకోరి
ఆశే రేపింది నాలో అందం తొణికింది నీలో స్వర్గం వెలిసింది భువిలో
మె: ఈ ఎర్ర గులాబీ విరిసినది తొలిసారి నినుకోరి
ఆశే రేపింది నీలో...అందం తొణికింది నాలో
స్వర్గం వెలసింది భువిలో....
దు: ఈ ఎర్రగులాబీ విరిసినది ....విరిసినది....
చ1)దు: లతనై నీ జడపై నిన్నే పెనవేయనా
మె: కథనై నీ కలని... నిన్నే మురిపించనా
దు: నేనే నీకే సొంతం
మె: నననన....నీకెందుకు ఈ అనుబంధం
దు: రరరరరరరర....రరరరరరరరా... ॥ఈఎర్ర॥
చ2)దు: పెదవిని...మధువులు...నేడే చవిచూడనా
మె: నాదనీ..ఇకలేదనీ....నీకే అందివ్వనా...
దు: వయసును వయసే దోచేది
మె: రారరరరరరర....అది మనసున ఏదో జరిగేది...
దు: రరరరరరరర...రరరరరరరరరరా... ॥ఈఎర్ర॥

**ప్రతిఘటన (1985)** **గానం : ఎస్.జానకి**
**సంగీతం : చక్రవర్తి** **రచన : వేటూరి**

పల్లవి : ఈదుర్యోధన దుశ్శాసన దుర్వినీత లోకంలో
రక్తాశ్రులు చిందిస్తూ రాస్తున్నా శోకంతో
మరో మహాభారతం...ఆరవ వేదం...
మానభంగ పర్వంలో...మాతృహృదయ నిర్వేదం...నిర్వేదం
చ1) : పుడుతూనే పాలకేడ్చి....పుట్టి జంపాల కేడ్చి
పెరిగిపెద్దకాగానే...ముద్దూ మురిపాల కేడ్చి..
తనువంతా దోచుకున్న తనయులు మీరు....
మగసిరితో బతకలేక కీచకులై కుటిల కామ మ్లేచ్ఛకులై
స్త్రీజాతిని అవమానిస్తే... మీ అమ్మల స్తన్యంతో...మీ అక్కల రక్తంతో
రంగరించి వ్రాస్తూన్న ఈనాడే మీకోసం

ఆధ్యాత్మిక జ్యోతిష,వాస్తు,వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములు
మోహన్ పబ్లికేషన్స్ - కోటగుమ్మం, రాజమండ్రి


మరో మహాభారతం..ఆరవ వేదం మానభంగ పర్వంలో
మాతృహృదయ నిర్వేదం...నిర్వేదం

చ2) : కన్న మహాపాపానికి ఆడది తల్లిగమారి
ఈ కండలు పెంచినదీ గుండెలతో కాదా
ఎర్రని తన రక్తాన్నే తెల్లని నెత్తురు చేసి
పెంచుతున్న తల్లి ఒక ఆడదని మరిచారా
కనపడలేదా అక్కడ పాపలుగా మీ చరిత్ర
ఏనాడో నీవుంచిన లేత పెదవిముద్ర
ప్రతీభారత సతి మానం చంద్రమతి మాంగల్యం
మర్మస్థానం కాదది నీ జన్మస్థానం
మానవతకి మోక్షమిచ్చు పుణ్యక్షేత్రం
శిశువులుగా మీరుపుట్టి పశువులగా మారితే
మానవ రూపంలోనే దానవులై పెరిగితే
సభ్యతకి సంస్కృతులికి సమాధులే కడితే
కన్నులుండి చూడలేని ధృతరాష్ట్రుల పాలనలో
భర్తలుండి విధవలైన ద్రౌపది ఆక్రందనలో
నవశక్తులు యువశక్తులు నిర్వీర్యం అవుతూంటే
ఏమైపోతుందీ సభ్య సమాజం ఏమైపోతుందీ మానవధర్మం
ఏమైపోతుందీ ఈ భారతదేశం మన భారతదేశం మన భారతదేశం

**పడమటిసంధ్యారాగం (1987)** **గానం : ఎస్.జానకి,బాలు**

**సంగీతం : బాలు** **రచన : వేటూరి**

పల్లవి : ఈ తూరుపు ఆ పశ్చిమం సంగమించిన
ఈ శుభవేళ పడమటి సంధ్యారాగాలేవో పారాణి పూసెనులే

దు: యూ ఆవకాయ్...మి ఐస్‌క్రీమ్
దీసీజ్ దహాట్ అండ్ స్వీట్‌లవ్స్ డ్రీమ్
యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ హార్ట్స్ వియ్ హేవ్
లైక్ ఇండియన్ 'నమస్తే'

చ1)మె: ఆకసంలో తార సుడిగాలికారని దీపం
గుడిలేని దైవం కోసం ఒడిచేరుతున్నదిలే
సాగరంలో కెరటం..ఉప్పొంగిన నా హృదయం
అలిసేది కాదనురాగం ఈ జన్మ సంగీతం
గ్రహణాలులేని ఆ తారలన్ని గగనాన కలిసే ఈవేళలోని
కలిసింది ఈ బంధం...కలిసింది ఈ బంధం ॥ఈతూరుపు॥

చ2)దు: లేడీస్ అండ్ జంటిల్మన్ దీసీజ్ యువర్ కేప్టెన్

www.mohanpublications.com

స్పీకింగ్‌ఫ్రమ్ ద కాక్‌పిట్ ఆన్‌ఫార్చ్యునేట్లీ
వియ్ కాట్ ఫైర్...ఆన్ ఆల్ ద ఇంజన్స్....
ఐ అడ్వైజ్‌యు టు పుట్ ఆన్ యువర్ పారాచూట్స్..
అండ్ బెయిల్ ఔట్ ఇమ్మీడియట్లీ...
మె: చైత్ర కోయిలలెన్నో మైత్రి వేణువులూదె
మనసైన పాటలకోసం మౌనాల ఆశలు పూసె
ఏడేడు రంగుల దీపం ఋణమైనదీ ప్రియసంబంధం
ఏదేశమైనా ఆకాశమొకటే ఏజంటకైనా అనురాగమొక్కటే...
అపురూపమీ ప్రణయం...అపురూపమీ ప్రణయం... ॥ఈతూరుపు

**అభిలాష (1983)** **గానం : ఎస్.జానకి,బాలు**
**సంగీతం : ఇళయరాజా** **రచన : ఆచార్య ఆత్రేయ**

పల్లవి : మె : ఉరకలై గోదావరి ఉరికె నా ఒడిలోనికి
సొగసులై బృందావని విరిసె నా సిగలోనికి..
డు : జతవెతుకు హృదయానికి శ్రుతి తెలిపె మురళీ
చిగురాకు చరణాలకి సిరిమువ్వ రవళీ రసమయం జగతి ॥ఉరక॥
చ1డు): నీ ప్రణయభావం నా జీవరాగం
రాగాలు తెలిపే భావాలు నిజమైనవి
మె : లోకాలు మురిసే స్నేహాలు ఋజువైనవి.
అనురాగ రాగాల స్వరలోకమే మనదైనది ॥ఉరక॥
చ2డు: నా పేద హృదయంనీ ప్రేమ నిలయం
నాదైన బ్రతుకే ఏనాడో నీదైనది
మె: నీవన్న మనిషే ఈనాడు నాదైనది
ఒకగుండె అభిలాష పదిమందికి బ్రతుకైనది... ॥ఉరక॥

**ప్రేమించు పెళ్ళాడు (1985)** **గానం : ఎస్.జానకి,బాలు**
**సంగీతం : ఇళయరాజా** **రచన : వేటూరి**

పల్లవి : డు : ఈ చైత్రవీణ...ఝుం ఝుమ్మనీ
మె : ఈచైత్రవీణ ఝుం ఝుమ్మనీ
డు: రొదగా నా ఎదలో తుమ్మెదలా చేసే ప్రేమాలాపన
మె: రొదగా నా ఎదలో తుమ్మెదలా చేసే ప్రేమాలాపన
డు: ఈచైత్రవీణ ఝుం ఝుమ్మనీ ఇ : లలలాల..లలలాల
చ1)డు: విడిపోలేని....విరి తీవెలలో విరులే మరులైపోతుంటే
మె: ఎడబాటేదీ ఎదలోతులలో అదియే వలపే పుడుతుంటే
డు: తనువు తనువు తరువూ – తరువై పుప్పొడి ముద్దేపెడుతుంటే
మె: పూలే గంధం పూస్తుంటే

www.mohanpublications.com

ఆధ్యాత్మిక జ్యోతిష,వాస్తు,వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములు
మోహన్ పబ్లికేషన్స్ - కోటగుమ్మం, రాజమండ్రి



దు: తొలిగా నా చెలితో కౌగిలిలో సాగే ప్రేమారాధన.. ॥ఈచైత్ర॥
చ2)మె: గళమే పాడే...కళకోయిలనే వలచి పిలిచే నా గీతంవో
దు: నదియైసాగే ఋతుశోభలనే అభిషేకించే మకరందం
మె: గగనం భువనం కలిసే సొగసే సంధ్యారాగం...అవుతూంటే...
దు: లయలే ప్రియమై పోతుంటే
మె: వనమే యవ్వనమై జీవనమై సాగే రాగాలాపన
దు: ఈచైత్రవీణ...ఝుం ఝుమ్మనీ
మె: ఈచైత్రవీణం..ఝుం ఝుమ్మనీ
దు: రొదగా మె: నా ఎదలో
దు: తుమ్మెదలా చేసే.... మె : ప్రేమాలాపన...

**పట్టుకుంటే లక్ష! (1971)** **గానం : ఎస్.జానకి,**
**సంగీతం : ఘంటసాల** **రచన : ప్రయాగ**

పల్లవి : ఉలికిపడతావేల బెదరిపోతావేల
గొప్పలెన్నో చెప్పావు కోతలెన్నో కోశావు
నీరుగారి పోయావు ఇంతేనా ॥ఉలికి॥
చ1) : వేషాలు వేసినావు-మీసాలె దువ్వినావు
పిస్తోలు చేతబూని - వస్తాదై వచ్చినావు
అందరినీ హడలగొట్టి - అమ్మాయిని చేతబట్టి
అడవిలోకి చేరావు - నీవే హడలిపోయావు ॥ఉలికి॥
చ2) : చురుకైనా చిన్నదాన్ని - సొగసెంతో వున్నదాన్ని
నినుమెచ్చి వచ్చినాను - వలపంతా ఇచ్చినాను
నీతోనే వుంటాను - నీలో మార్పు తెస్తాను
మగవారెవరన్నా - నేనే అణచి వేస్తాను ॥ఉలికి॥

**సాయిమహిమ(2000)** **గానం : ఎస్.జానకి,బృందం**
**సంగీతం : ఆదిత్య పౌడ్వాల్** **రచన : డా.సి.నారాయణరెడ్డి**

పల్లవి : ఎంతెంత దయనీది ఓ సాయీ...ఎంతెంత దయనీది
ఓసాయీ...నిన్ను ఏమని పొగడను సర్వాంతర్యామీ
ఎంతెంత దయనీది ఓసాయీ..నిన్ను ఏమని పొగడను
సర్వాంతర్యామీ...ఎంతెంత దయనీది ఓ సాయీ..
ఎంతెంత దయనీది ఓసాయీ....
చ1) : తొగించినావు వ్యాధులు ఊదితో
వెలిగించినావు దివ్వెలు నీటితో ॥తొలగించి॥
నడులకు అందవు నుతులకు పొంగవు ॥2
పాపాలు కడిగేసే పావన గంగవు ॥ఎంతెంత॥

www.mohanpublications.com

ఆధ్యాత్మిక జ్యోతిష,వాస్తు,వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములు
మోహన్ పబ్లికేషన్స్ - కోటగుమ్మం, రాజమండ్రి



చ2) : భక్త కబీరే నీ మతమన్నావు–భగవానుడే నీ కులమన్నావు ॥భక్త॥
అణువున నిండిన బ్రహ్మాండంలా ఆ..ఆ...ఆ...ఆ...ఆ...
అణువుననిండిన బ్రహ్మాండంలా అందరిలోనీవే కొలువున్నావు॥ఎంతెంత
చ3) : ప్రభవించినావు మానవమూర్తివై–ప్రసరించినావు ఆరని జ్యోతివై॥ప్రభ
మారుతి నీవే గణపతి నీవే మారుతినీవే గణపతి నీవే
సర్వదేవతల నవ్యానుకృతి నీవే ॥ఎంతెంత॥
ఆలాపన: ఆ : బాబా సాయిబాబా బృం : బాబా..సాయిబాబా
ఆ : బాబా...మా సాయిబాబా బృం : బాబా..మా సాయిబాబా
ఆ: బాబా...షిర్డీసాయిబాబా బృం : బాబా...షిర్డీసాయిబాబా
అ: బాబా...షిర్డీబాబా...బాబా...షిర్డీబాబా...షిర్డీ బాబా

**దొంగలకు దొంగ (1977)** **గానం : ఎస్.జానకి,**
**సంగీతం : సత్యం**

సాకీ : ఎవ్వరేమన్ననూ తోడు రాకున్నా ఆ
ఒంటరిగానే పోరా బాబూ పో నీదారి నీవే
పల్లవి: సాగిపోరా నీ గమ్యం చేరుకోరా – 2
చ1) : నడిచిన కందే పసి పాదాలు – కోమలమైన మీదేహాలు
వడివడిగా ఆ.. తడబడక ఆ – చేయాలెన్నో మజిలీలు
దూరమెంతైనను భారమెంతైన ఆగకుండా
సాగిపోరా నీ గమ్యం చేరుకోరా సాగిపోరా నీ గమ్యంచేరుకోరా
చ2) : మదిలో జ్వాలా రగిలినవాడు – లోకంచూపదు నీపై జాలీ
నీలో నీకు నమ్మకముంటే ఏ జగతిని నీవే మార్చాలి
ఎంత బాధైనను వింతగాధైనను కన్నీరేల పోరాబాబు పో
సాగిపోరా.... నీ గమ్యం చేరుకోరా.... ॥ఎవ్వరే॥

**అడవిరాముడు (1977)** **గానం : ఎస్.జానకి,సుశీల,బృందం**
**సంగీతం : కె.వి.మహదేవన్** **రచన : వేటూరి**

పల్లవి : సు: ఎన్నాళ్ళకెన్నాళ్ళ కెన్నాళ్ళకు ఎన్నెల్లు తిరిగొచ్చె మా కళ్ళకు
గొరవంక పిలిచింది తిరనాళ్ళకు – నెలవంక పొడిచింది శానాళ్ళకు
జా: ఎన్నాళ్ళ కెన్నాళ్ళకెన్నాళ్ళకు ఎన్నెల్లు తిరిగొచ్చె మా కళ్ళకు
బృం: ఒహోహో......ఒహోహో
చ1సు: ఎన్నాచిలికె మనసు – ఎన్నెల్లొలికే సొగసు
కదిలొస్తె కానుకలుయ్యాలో
కనుమంతా పండుగలు ఇయ్యాలో
జా: వంకజాబిలినువ్వు వాలుసూపులు రువ్వు
వన్నెలాడు దరికొస్తే ఉయ్యాలో

www.mohanpublications.com

ఆధ్యాత్మిక జ్యోతిష,వాస్తు,వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములు
మోహన్ పబ్లికేషన్స్ - కోటగుమ్మం, రాజమండ్రి


కన్నెలేడి గంతులేసె ఇయ్యాలో
దు: ముద్దులగుమ్మా కులికె-మువ్వలబొమ్మా పలికె
పగలే వెన్నెలకాసే పలుకే తేనెలు కురిసె
సు: మా రాముడొస్తుంటే ఉయ్యాలో - ఉయ్యాలో
బృం: ఉయ్యాలో-ఉయ్యాలో
జా: మానోములేపండె ఇయ్యాలో ఇయ్యాలో
బృం: ఇయ్యాలో ...ఇయ్యాలో...ఓహోహో ॥ఎన్నాళ్ళు॥
చ3)దు: రెమ్మా కొమ్మారేపుమాపు జుమ్మనిపాడే ఏలేలో ఏలేలో
బృం: ఏలేలే ఏలేలో
సు: కమ్మనితేనెలు తెమ్మనిపాడే - తుమ్మెదలాడే వాలాలో వాలాలో
బృం: వాలాలో వాలాలో
దు: కొండాపలికెకోనా పలికె-గుండె పలికె ఏలేలో ఏలేలో
బృం: ఏలేలో..ఏలేలో
జా: కొండవునీవై కోననకువచ్చిన పండగ సందడి కోలాలో కోలాలో
బృం: కోలాలో....కోలాలో
దు: పారే ఏటికి నీరు పండగ పాడే నోటికి పాట పండగ
మీ ఆటలే ఈ పూట పండగ
సు: నీ పాటలో మా బ్రతుకు పండగ
బృం: ఆహో...ఓహో...ఆహో...ఓహో... ॥ఎన్నాళ్ళు॥
చ3)సు: ఎదిగి వచ్చినవాడు ఎవ్వడే చిలకా
జా: నీ ఎదనున్న రాముడే ... ఓ రామచిలకా
సు: పలికి తేనేచాలు పులకేమి చిలకా
జా: పలుకు తేనెల సీత పలికింది గనక
దు: అ అడవిన గాచిన వెన్నెలలే ఆ రామచంద్రుని వెలుగులు
ఈ కోనల పలికిన కోయిల కోదండరాముని కోవెల
మనిషి ఎదిగితే రాముడని మనసు వెలిగితే దేవుడని
మీ ఒడిలోనే నాకు తెలిసింది-నా గుడి మీ ఒడిలోనే వెలిసింది॥ఎన్నా
బృం: అహ ఆహోహో...ఒహో ఒహోహో ॥2

**పరమానంద శిష్యుల కథ (1966)** **గానం : ఎస్.జానకి,ఘంటసాల**
**సంగీతం : ఘంటసాల** **రచన : సదాశివబ్రహ్మం**

ప.మె : ఎనలేని ఆనందమీరేయి
మనకింక రాబోదు ఈ హాయి ॥ఎనలేని॥
చ1)మె: మురిపించనా ప్రేమ కురిపించనా
నా కౌగిటిలో నిన్ను కరిగించనా ఆఁ....

ఆధ్యాత్మిక జ్యోతిష,వాస్తు,వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములు
మోహన్ పబ్లికేషన్స్ - కోటగుమ్మం, రాజమండ్రి



మురిపించనా ప్రేమ కురిపించనా
నా కౌగిటిలో నిన్ను కరిగించనా
డు : మురిపించి నీ ప్రేమ కురిపించనా ॥2
పరవశమై మేను మరచేపోనా... ॥ఎనలేని॥
చ2)మె: శృంగార జలధి తరంగాల తేలించి
ఉయ్యాల లూగించి లాలించనా ఆ...
శృంగార జలధి తరంగాల తేలించి ఉయ్యాల లూగించి లాలించనా
డు : కనుదోయికే విందునీ అందమూ
కనుదోయికే విందు నీ అందమూ ప్రేమానురాగాలే ఈబంధము
మె : ఆc....
ఇద్దరు: ఎనలేని ఆనందమీరేయి ఆ....
మె : ఆ మనకింక రాదోయి ఈ హాయి
డు : ఆ.... మె :ఆ....
డు : ఎనలేని ఆనందమీరేయి మనకింక రాబోదు ఈ హాయి

**దేవాంతకుడు (1960)** **గానం : ఎస్.జానకి,పి.బి.శ్రీనివాస్**
**సంగీతం : అశ్వత్థామ** **రచన : ఆరుద్ర**

పల్లవి : ఆ: ఎంతమధురసీమ ప్రియతమా..సంతతము మనమిచటే
సంతతము మనమిచటే సంచరించుదామా ॥ఎంత॥
డు: వినువీధుల తారకలే - విరజాజుల మాలికలై ॥2
కనులముందు నిలువగా-కనుల ముందు నిలువగా
నీ-కురులలోన ముడిచెదనే ॥ఎంత॥
చ1)మె: గగన గంగ అలలలోన-కదలి ఆడుతామరలే ॥2
కరములందు వచ్చిచేర-కరములందు వచ్చిచేర
నీచరణ పూజచేయుదును ॥ఎంత॥
చ2)డు: ఎటుచూచిన అందమే చిందును మకరందమే ॥2
ఈ వన్నెల వెన్నెలలో ఈవన్నెల వెన్నెలలో ఓలలాడి సోలుదమా॥ఎంత॥
చ3)మె: కమ్మని ఈ వనమందున-కలసిమెలసి పాడుదుమా ॥2
కల్పవృక్ష ఛాయలోన కల్పవృక్షఛాయలోన కాపురమే చేయుదమా
ఇ: ఎంత మధురసీమ ప్రియతమా

**ప్రేమికుడు(1992)** **గానం : ఎస్.జానకి,బాలు,బృందం**
**సంగీతం : ఎ.ఆర్.రెహమాన్** **రచన : రాజశ్రీ**

పల్లవి : హే...ఎర్రాని కుర్రదాన్ని గోపాల అహ చుర్రుమంది
నీ చూపు నాకేలా...కోడికోసం వచ్చావా...గోపాలా...
దానిబుట్టకింద దాచాను గోపాలా..పుట్టతేనె కావాలా... గోపాలా..

దాని ముంతలోన వుంచాను గోపాలా
బృం: గోపాల గోపాల ...రేపల్లె గోపాల
మె: కొండంత సింగారమ్మందిస్తానీయాల రేపల్లే గోపాల... ॥కోడి॥

చ1)డు: ఈ ఊరి పువ్వు కోసం అమ్మడు ఏరుదాటి వచ్చావే
మె: పిల్లవాడి రాకకోసం కళ్ళతో వేచి వేచి చూశానే
డు: ఆయాసం వచ్చేలా ఐదారు కిలోమీటర్లు నడిచానే
హాయి హాయి హాయి భలే హాయి హాయిలే
మె: ఈ జోరు నీకేలా సందెపొద్దుదాక నువ్వాగలేవా
డు: ఆగలేను నేను...గుండెలో ఆగడాలు రగిలే
మె: చీకటి పడితే పంచుకో చెంగుచాటు సిరులే
డు: చెలియా నీ దేహం తళతళమెరిసే బంగారం
మె: అరెరే నీ నోటా కవితలు పలికెను ఎన్నో
కోడి కోసం వచ్చావా గోపాలా...దాని బుట్టక్రింద
దాచాను గోపాలా ఎర్రాని కుర్రదాన్ని గోపాలా
అహ చుర్రుమంది నీ చూపు నాకేలా చక్కాని చుక్క
నేను గోపాలా నీకు చిక్కుతాను సై అంటే ఈయాల...

చ2)మె: బుగ్గమీద ముద్దుపెడితే ఎక్కడో కలిగెను గిలిగింత
డు : చెవిలోన ముద్దుపెడితే అమ్మమ్మ కళ్ళలోన కవ్వింత
మె : మావయ్యో మావయ్య సిగ్గు మొగ్గలేసెను లేవయ్యా
బృం: లేలేలేలేలేలే...సన్నాయి లేలేలే...
డు : అయ్యయ్యో అయ్యయ్యో సిత్తరాలు చూసాను నీలోన
మె : చికుబుకు రైలే...జోరుగా వదిలెను పొగలే
డు : ఎత్తుపల్లమొస్తే నడకలో ఇకతికమకలే
మె : అహహా...ఈ పూట కనివిని ఎరుగని యోగం
డు : దొరికే ఈ చోట ఎవ్వరికి అందరి స్వర్గం... ॥కోడి॥

**ఆలుమగలు (1959)** **గానం : ఎస్.జానకి,ఘంటసాల**

**సంగీతం : కె.వి.మహదేవన్** **రచన : ఆచార్య ఆత్రేయ**

పల్లవి : ఎందుకూ కవ్వించేదెందుకూ
ఈ హృదయం కదిలింది కరిగించేదెందుకు ॥2
మె: ఎందుకూ దాచేది ఎందుకూ
నీ హృదయం దాచేసి చూసేది ఎందుకూ ॥2
చ1)డు: మాటలలో మెత్తదనం ప్రతిసారీ కొత్తదనం
కనిపించి కథవేరే అనిపించి

www.mohanpublications.com

ఆధ్యాత్మిక జ్యోతిష,వాస్తు,వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములు
మోహన్ పబ్లికేషన్స్ - కోటగుమ్మం, రాజమండ్రి



మగవారల మరపింతురు మగువలందరెందుకు ॥2
ఎందుకు – ఎందుకూ కవ్వించేదెందుకూ
ఈ హృదయం కదిలించి కరిగించేదెందుకు

చ2)మె: మనసార ప్రేమించి అనురాగం అర్పించి
తనవాడి మగవాడని తలపోసీ
అనుమానభిమానం అనుభవించేటందుకు ॥2
ఎందుకు – ఎందుకూ దాచేది ఎందుకూ
నీ హృదయం దాచేసి చూసేది ఎందుకు

చ3)దు: తీరిపోని మోహాలు తీయనైన గాయాలు
వినిపించి వెనకాలే తిప్పించే
పాలకుండ పగులవేసి పారిపోదురెందుకూ ॥2
ఎందుకూ ॥ఎందుకూ॥

చ4)మె: తెలుసుకోక మీ మోసం కలకాలం మీ కోసం
కాచుకుని భారాన్ని మోసుకోని
పతివ్రతల జాబితాలో పడి మగ్గేటందుకు ॥2
ఎందుకూ

దు: ఎందుకూ మె : ఎందుకూ॥

**మయూరి (1985)** **గానం : ఎస్.జానకి,బాలు,బృందం**

**సంగీతం : బాలు** **రచన : వేటూరి**

పల్లవి : ఎన్నెల్లో ముత్యమా...ఎండల్లో పద్మమా
చీకట్లో దీపమా – సిరికే ప్రతిరూపమా
ఏ పేరో ఏవూరో చెప్పవమ్మా తెలుగింటి కలికంటి
తేనెలమ్మా చెప్పవమ్మా తేనెలమ్మా చెప్పవమ్మా తేనెలమ్మా

చ1)దు: వచనం: మహాకవి గురజాడ మానసపుత్రికవు నీవు
పుత్తడి బొమ్మవా పూర్ణమ్మవా ఆ....ఆ...ఆ....

మె: నా కన్నులు కలువలరేకలని–నా అడుగులు హంసలరాకలని
నా పలుకులు తేనెల వాకలని – తెలిసి తెలిసిఎంతవగచినా
తాతతోనే ముడిపెట్టారు తాళితోనె ఉరితీశారు
అమ్మల్లారా అక్కల్లారా ఆకాశంలో ఓ చుక్కల్లారా
నెలకోసారి వస్తూవున్నా నిండుగ పున్నమినై
మీలోనే జీవిస్తున్నా పుత్తడి బొమ్మ పూర్ణమ్మనై
పుత్తడిబొమ్మ పూర్ణమ్మనై....

చ2)దు: విశ్వనాథుని చేత తొలినాటి కవితవై – విరితేనియలు
పొంగుసెలయేటి వనితలై–వెలుగొందు తెలుగు

www.mohanpublications.com

జిలుగుల రాణివి అవును కిన్నెరసానివి...
మె: తొలుత నా కన్నీరు కాల్వలై పారింది పిదప అది
వాగులై వంకలై పొంగింది తరగలై నురగలై
తరగలే పడగలై పడగలే అడుగులై
అడుగులే మడుగులై-పరుగులెత్తిన దానిని
నేనుపరువాల దొరసానిని కొడుకు దశనే దాటి
మగడు కాలేని - ఒకపదుచువాడికి తగని
గడుసు ఇల్లాలిని - నేను కిన్నెరసానిని - పెళ్ళైన
తెలుగు కన్నెల సాటిని - నేను కిన్నెరసానిని
పెళ్ళైన తెలుగు కన్నెల సాటిని...
చ3)డు: ఎవ్వరెరుగనిదమ్మ నండూరి ఎంకీ - పూవులా నవ్వేటి తెలుగుపూబంతీ
మె: కడవాకైన లేదు తొడిమంత ఎడము ఎడమెట్టా గుంటాది
పిడికిడేనడుము ॥2
మబ్బుతెరనే విడిచె వంకజాబిల్లి ఉబ్బరాల రైకలెబ్బెబ్బరిల్లి
బృం: అబ్బలాలో ఏమి నిబ్బరాలో
మె: జారుపైటే చాలు జావళీపాట బృం: లలలలల...లలలలా...
మె: నాయుడోరి జాణా నడిచేతి వీణా వెన్నుతడితే చాలు వెన్నెల్లు కరుగు
గోవు పొదుగుల్లోనా గోదారిపొంగు ఎన్నెలమ్మని చిలికి ఏడు మల్లెల కొదిగి
తెలుగింట పుట్టింది ఎలుగంటి ఎంకి ఎలుగంటి ఎంకి-చిలకంటి ఎంకి
బృం: ఎలుగంటి ఎంకి చిలకంటి ఎంకీ ఎలుగంటి ఎంకీ
చిలకంటి ఎంకీ ఎలుగంటి ఎంకీ చిలకంటి ఎంకీ....

**అందమైన అనుభవం (1976)** **గానం : ఎస్.జానకి,బాలు**
**సంగీతం : ఎం.ఎస్.విశ్వనాథన్** **రచన : ఆచార్య ఆత్రేయ**

ప.డు : ఏ...ఏహ...ఏ...ఆఆహాహా ఆ... మె : ఊహూం హూం
డు : లలలలల.....లలా...లాల...ఆ....అందమైన అనుభవం...
చ1మె: లలలలలలాలలలలా...రారారా..లల...ననన....లలలలా
డు : రరరర ననన ననన.... మె : అందమైన అనుభవం
ఇద్దరు: రరరరరా...అందమైన అనుభవం
డు : రరర....అందమైన మె : అనుభవం....
చ2డు: ఆ...ఆ...ఆ..ఆహాహా...ఆ..ఆ..ఆ..లల...ఆ
ఆ...నననననన......అందమైన అనుభవం
మె : ఆ...ఆ...ఆ...ఆ..నననన...ఆ...ఆ...ఆ.....
డు : ఆహాహా...ఆహాహా....ఊహూం మె : ననన...నననా....
డు : లలలలా ఊహూం మె : నననన...అందమైన అనుభవం

www.mohanpublications.com

ఆధ్యాత్మిక జ్యోతిష,వాస్తు,వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములు
మోహన్ పబ్లికేషన్స్ - కోటగుమ్మం, రాజమండ్రి



చ3ఇ : నననననన....అందమైన అనుభవం
డు : ఎనఫ్..హే...టు రిమంబర్.... మె : అందమైన అనుభవం

**కన్నెవయసు (1973)** **గానం : ఎస్.జానకి**
**సంగీతం : సత్యం** **రచన : దాశరథి**

పల్లవి : ఏ దివిలో విరిసన పారిజాతమో–ఏ కవిలో మెరిసిన ప్రేమగీతమో
నా మదిలో నీవై నిండిపోయెనే ॥ఏ దివిలో॥
అ.ప. : నీ రూపమె దివ్యదీపమై – నీ నవ్వులె నవ్యతారలై
నా కన్నుల వెన్నెల కాంతి నింపెనే.... ॥ఏదివిలో॥
చ1) : పాలబుగ్గలను లేతసిగ్గులు పల్లవించగా రావే
నీలి ముంగురులు పిల్లగాలితో ఆటలాడగా రావే
కాలి అందియలు ఘల్లు ఘల్లుమన రాజహంసలా రావే ॥ఏదివిలో॥
చ2) : నిదుర మబ్బులను మెరుపు తీగవై కలలురేపినది నీవే
బ్రతుకు వీణపై ప్రణయరాగములు ఆలపించినది నీవే
పదము పదములోమధువులూరగా కావ్యకన్యలారా వే... ॥ఏదివిలో॥
అంత్యపల్లవి : ఏ దివిలో విరిసిన పారిజాతమో
ఏ కవిలో మెరిసిన ప్రే మ గీ త మో...

**సుమంగళి (1965)** **గానం : ఎస్.జానకి,పి.బి.శ్రీనివాస్**
**సంగీతం : కె.వి. మహదేవన్** **రచన : ఆచార్య ఆత్రేయ**

ప.డు : ఏవేవో చిలిపి తలపులురుకుతున్నవి
అవి ఎలా ఎలా చెప్పాలో తెలియకున్నదీ ఏవేవో
మె : ఏవేవో వలపు తలపులురుకుతున్నవీ
అవి ఎలా ఎలా చెప్పాలో తెలియకున్నదీ ఏవేవో
చ1డు: కురులలోన మల్లెపూలు కులుకుచున్నవి
అరవిరిసిన పడుచుదనం పిలుచుచున్నది
మె : మరపురాని తొలిరేయి మరలరానిది
మగువ జీవితాన ఇదే మధురమన్నది ॥ఏవేవో॥
చ2డు: ఒక్క క్షణం మె : ఊహూఁ హూఁ
డు : ఒక్కక్షణం జారిపోతే దక్కదన్నది–కాలానికి బిగి కౌగిలి కళ్ళెమన్నది
మె : కన్నెమనసు ఏవేవో కలలు కన్నది–ఆ కలలరూపు ఈరేయే కాంచమన్నది
డు : ఊహూఁ మె : ఆహాఁ...॥ఏవేవో॥
చ3డు: తీయనైన తలపులేవో ముసురుతున్నవీ
తీసియున్న తలపులను మూయమన్నదీ..
మె : మనసుతోటి తనువుకూడ నీది కానున్నది
మనుగడ ఈనాటితో మనది కానున్నది ॥ఏవేవో॥

www.mohanpublications.com

ఆధ్యాత్మిక జ్యోతిష,వాస్తు,వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములు
మోహన్ పబ్లికేషన్స్ - కోటగుమ్మం, రాజమండ్రి



**చిల్లరకొట్టు చిట్టెమ్మ (1978)** **గానం : ఎస్.జానకి,బాలు**
**సంగీతం : రమేష్ నాయుడు** **రచన : దాసం గోపాలకృష్ణ**

ప.మె : ఏంటబ్బాయా....యిదేంటబ్బాయా
నాదుంపతెంచావు...నాకొంపముంచావు
నా వాలకం చూసి నా వాళ్ళడిగితే-ఏం చెప్పేది నేనేం చెప్పేది...2
దు : ఏంటి చిట్టెమ్మా ఇదేం గోలమ్మా-కుళ్ళుమోతోళ్ళు నిను కూకలేస్తేను
టాపు లేపలేవా టోపి వెయ్యలేవా
ఏదో చెప్పేసేయ్ నువ్వేదో చెప్పేసేయ్ -2
చ1మె కొత్తపల్లికోక నేకోరికట్టుకొచ్చా
ఆవురావురంటూ నన్నదిమి పట్టుకున్నావ్
నలిపినలిపి వేశావ్ మురికి మురికి చేశావ్ ఏంచెప్పేది నేనేంచెప్పేది ...2
దు : కోకనదరుచూసి కోడెగిత్తబెదిరి - తాడుతెంచుకోని తరిమి తరిమివేసి
బిత్తరబిత్తర చేసిందని నత్తి నత్తి పలకలేవా
ఏదో చెప్పేసేయ్ నువ్వేదో చెప్పేసేయ్ ....2 ॥ఏం॥
చ2మె: జుట్టు చెదిరిపోయె నా బొట్టు కరిగిపోయె
బుగ్గలేమో కందె మల్లెమొగ్గలేమో కమిలే
ముస్తాబులన్ని కూడ ముదనష్టమయ్యిపోయె
ఏం చెప్పేది నేనేం చెప్పేది ॥2
దు : కొబ్బరి తోటకాడ కోతిపిల్లను చూసి
ఎక్కిరింపబోతె ఎగిరి గంతులేసి
చిదిమి చిదిమి వదిలిందని గదిమి గదిమి చెప్పలేవా
ఏదో చెప్పేసెయ్...నువ్వేదో చెప్పేసేయ్...
మె : ఏం చెప్పేది...నేనేం చెప్పేది
దు : ఏదో చెప్పేసేయ్ నువ్వేదో చెప్పేసేయ్

**నవగ్రహ పూజామహిమ (1964)** **గానం : ఎస్.జానకి,ఘంటసాల**
**సంగీతం : రాజన్ - నాగేంద్ర** **రచన : జి.కృష్ణమూర్తి**

సాకీ దు: ఏనాడు ఎడబాసితిమే ఈనాడు విడిపోయినామే
మేనే ఇటనుండే...నా మనసు నీచెంత నుండే
ప.దు : ఎవ్వరో ఎందుకీరీతి సాధింతురూ-ఎవ్వరో ఏల పగబూని బాధింతురూ
కాదు తనవ్రాతయు దేవతల కోపము
కాదు ఇది మానవుని మోసము ఎవ్వరో ఎందుకీ రీతి సాధింతురూ
చ1మె: ఎవ్వారహో ఆలకించిరీ ఎదవీణ సవరించిరి
మైమరచీ నిదురించినా నా కనులు తెరిపించిరి

www.mohanpublications.com

ఆధ్యాత్మిక జ్యోతిష,వాస్తు,వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములు
మోహన్ పబ్లికేషన్స్ - కోటగుమ్మం, రాజమండ్రి


డు : కళ్ళలో జాలి తొలుకాడ మాటడునూ–ముళ్ళలో త్రోసి కసితోడు వేటాడును
మంచిని చేయును వంచనా చేయును–నమ్మగా గొంతులే కోయును
మె : ఎక్కడుంటివో ఓయి గాయకా–నా మేను పులకించగ
గాన మందునా లీనమైతినీ–నేనే నీదాననైతిని
డు : ఎవ్వరో ఎందుకీరీతి సాధింతురూ–ఎవ్వరో ఏల పగబూని బాధింతురూ
కాదు తలవ్రాతయు దేవతలకోపము–కాదు ఇది మానవుని మోసము

**నేరము-శిక్ష (1973)** **గానం : ఎస్.జానకి,బాలు**
**సంగీతం : ఎస్.రాజేశ్వరరావు** **రచన : కొసరాజు**

ప.మె : ఏమండిసారూ...ఓ బట్లరు దొరగారూ
అన్నీ తెలుసని అన్నారు...ఎన్నో కోతలు కోశారు
ఇంతేనా మీ పనితనమింతేనా ...ఓస్...
ఇంతేనా...మీ పనితనమింతేనా...
డు : అయ్యయ్యయ్యో అయ్యయ్యయ్యో
అంతటిమాట అనకండి...ఆఖరిదాకా ఆగండి
చూడండి...నాపని తనమేదో చూడండి...ఆఁ
చూడండి...నాపని తనమేదో చూడండి....
చ1మె: బీరకందచామ...ఏ కూరయినా ఒకటే ఓరామా
కోడి పలావు కూర్మా...తిందామంటే నల్లుల వాసన కర్మా
డు : ఎరువులు వేసిన కూరగాయలు–ఎవరు వడ్డించినా అంతేనమ్మా
కమ్మని రుచులు కావాలంటే కల్తీలేని శాల్తీనిచ్చి చూడండి
నా పనితనమేదో చూడండి...చూడండి నాపనితనమేదో చూడండి
మె : అందాకా ఈ ప్రాణం నిలిచేనా... ॥ఏమండీ॥
చ2డు: మనసు మమత మంచి...కలిపిదేవుడు వండిన
వంటే మనిషి...ఎందుకు ఉప్పుకారం
మీలోనే ఉన్నది కమ్మని మమకారం...
మె : తియ్యటి మాటలతోటి తీరునటయ్యా ఆకలి
చేతలలోనే చూపాలి నీ చేతి మహాత్మ్యం తెలపాలి
డు : చూడండి..నాపని తనమేదో చూడండి
మె : ఏమండీ సారూ... డు : ఒ..ఓ..ఓ...
మె : ఓ..బట్లరు దొరగారూ డు : ఓ..ఓ..ఓ..
మె : అన్నీ తెలుసని అన్నారూ...ఎన్నో కోతలు కోశారు
ఇంతేనా మీపనితనమింతేనా....ఓస్...ఇంతేనా
మీపనితనమింతేనా...

www.mohanpublications.com

ఆధ్యాత్మిక జ్యోతిష,వాస్తు,వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములు
మోహన్ పబ్లికేషన్స్ - కోటగుమ్మం, రాజమండ్రి



**సప్తపది (1981)** **గానం : ఎస్.జానకి,బాలు**

**సంగీతం : కె.వి.మహదేవన్** **రచన : వేటూరి**

ప.మె : ఏ కులము నీదంటే గోకులము నవ్వింది
మాధవుడు యాదవుడు మాకులమే లెమ్మంది
డు : ఏ కులము నీదంటే గోకులము నవ్వింది
మాధవుడు యాదవుడు మాకులమే లెమ్మంది
చ1డు: ఏడు వర్ణాలు కలిసి ఇంద్రధనసౌతాది
మె : అన్నివర్ణాలకు ఒకటే ఇహము పరముంటాది
డు : ఏడు వర్ణాలు కలసి ఇంద్రధనసౌతాది
మె : అన్నివర్ణాలకు ఒకటే ఇహము పరముంటాది ॥ఏ॥
చ2డు: ఆది నుండి ఆకాశం మూగది
మె : అనాదిగా తల్లి ధరణి మూగది
డు : ఆది నుండి ఆకాశం మూగది
మె : అనాదిగా తల్లి ధరణి మూగది
డు : నడుమ వచ్చి ఉరుముతాయి మబ్బులు 2సార్లు
మె : ఈ నడమంత్రపు మనుషులకే మాటలు ఇన్నిమాటలు ॥ఏ॥

**మా నాన్న నిర్దోషి (1970)** **గానం : ఎస్.జానకి,బాలు**

**సంగీతం : పెండ్యాల నాగేశ్వరరావు** **రచన : వీటూరి**

ప.మె: ఏమండి అబ్బాయిగారు ఏమండి అబ్బాయిగారు
ఎలా వున్నారు మీరెలా వున్నారు
చ1డు : కలత నిదురాయె కనులు బరువాయె
మేను సగమాయె తేనె వెగటాయె
ఏముంది అమ్మాయిగారు ఇలా వున్నాము...ఇలా వున్నాము
మె : కన్నియ రూపం దాచాలనీ నీ కనులు బరువాయెనేమో
నేను సగమై నిండాలనీ నీమేను సగమాయెనేమో...
నీమేను సగమయెనేమో... ॥ఏమండి॥
చ2డు: రేయి పగలాయె లేని దిగులాయె
మనసు ఓయమ్మో మాటవినదాయె
మె : చెలియ కౌగిట చేరాలనీ...కలవరించింది నీ మనసు
దోర సొగసు దోచాలనీ దారికాచింది నీ వయసు
దారి కాచింది నీ వయస్సు ॥ఏమండి॥

**డాక్టర్ చక్రవర్తి (1964)** **గానం : ఎస్.జానకి,పి.బి.శ్రీనివాస్**

**సంగీతం : సాలూరి రాజేశ్వరరావు** **రచన : కొసరాజు**

ప.డు : ఒంటిగ సమయం చిక్కిందీ-కంటికి నిద్దుర రానందీ
మనకూ మనకూ ఇనుపగోడవలె-తడిక అడ్డమై కూచుంది

www.mohanpublications.com

మె : ఒంటిగ సమయం చిక్కిందా–కంటికి నిద్దుర రాకుందా
మనకూ మనకూ మనసులు కలిసిన–తడిక అడ్డమై కూచుందా
చ1డు : ఇంటింటా ఒక మునలి ఘటం–ప్రేమికులకు అది పెనుభూతం
కదిలితే భయం–మెదిలితే భయం
ఎన్నాళ్ళోయీ ఇరకాటం–ఎన్నాళ్ళోయీ ఇరకాటం ॥ఒంటిగ॥
చ2మె : పెద్దతలొక్కటి ఉంటేనే–హద్దుపద్దులో వుంటాము
ప్రేమముదిరితే పిచ్చిరేగితే
పార్కులో మళ్ళీ సరిగమలే – పార్కులో మళ్ళీ సరిగమలే ॥ఒంటిగ॥
చ3డు : ఎటుల భరింతును యీ విరహం–ఒట్టిచూపులతో ఏమిఫలం
అమ్మవచ్చినా అరచి చచ్చినా
విడువలేను యీ అవకాశం–విడువలేను యీ అవకాశం ॥ఒంటిగ॥
చ4మె : గుట్టుగ సాగే సరసాన్నీ రట్టుసేయకోయ్ నాసామీ
తడిక దాటినా దుడుకు చేసినా
తప్పదుమనకు తదిగిణతోం–అమ్మచేతిలో తదిగిణతోం ॥ఒంటిగ॥

**అగ్గిపిడుగు (1964)** **గానం : ఎస్.జానకి,ఘంటసాల**
**సంగీతం : రాజన్ - నాగేంద్ర** **రచన : డా.సి.నారాయణరెడ్డి**

ప.మె : ఏమో ఏమో ఇది నాకేమో ఏమో అయినది
ఈ వేళలో నాగుండెలో ఏదో గుబులౌతున్నది
డు : ఏమో ఏమో ఇది నాకేమో ఏమో అయినది
ఈ వేళలో నాగుండెలో ఎందుకు గుబులౌతున్నది
మె : హాఁ ఏమో ఏమో ఇది...
చ1డు : కనులలో నీ కనులలో నా కలలే పొంగినవీ
కురులలో ముంగురులలో నా కోరిక లూగినవి
మె : అహహా...అహా...ఆ...వింతగా కవ్వింతగా
ఈ వెన్నెల పూచినది...చెంతగా నువు చేరగా
గిలిగింతగ తోచినది...గిలిగింతగా తోచినది.... ॥ఏమో॥
చ2డు : ఎందుకో సిగ్గెందుకో నా అందాల బొమ్మకు
అందుకో చేయందుకో మరి ఆ వైపు చూడకు
మె : అహహా..ఓహో...అహా....నవ్వుతో...
ముసినవ్వుతో హోయ్...ననుదోచివేయకు
మాటతో సయ్యాటతో నను మంత్రించివేయకు
మంత్రించి వేయకు... ॥ఏమో॥

**గులేబకావళి కథ (1962)** **గానం : ఎస్.జానకి,వసంత**
**సంగీతం : జోసెఫ్ కృష్ణమూర్తి** **రచన : డా.సి.నారాయణరెడ్డి**

పల్లవి : ఓ...ఓ...ఓ...ఉన్నది చెబుతా వింటరా.. నేనన్నది ఔనని అంటారా

www.mohanpublications.com

ఆధ్యాత్మిక జ్యోతిష,వాస్తు,వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములు
మోహన్ పబ్లికేషన్స్ - కోటగుమ్మం, రాజమండ్రి


తండ్రులకోసం త్యాగం చేసిన తనయులెందరో
ఉన్నారని...నే ఉన్నది చెబుతా వింటారా...నేనన్నది
ఔనని అంటారా నేనన్నది ఔనని అంటారా...

చ1) : తండ్రిబాస కాపాడి తనరాచగద్దెవిడనాడి
నార చీరలను దాల్చి కానలకు
తరలిపోయెనా దశరథరాముడు ॥ఉన్నది॥

చ2) : తండ్రి వలపు చెల్లించి పినతల్లి కోర్కెపాటించి
బ్రతుకు సాంతముగ బ్రహ్మ చర్యమును
వ్రతముగ బూనెను భీష్మాచార్యుడు.... ॥ఉన్నది॥

చ3) : తండ్రి ఆశ గమనించి-అతని తలంపు మన్నించి
మిసిమి యౌవనము ధారపోసి -తా
ముసలి తనమ్మును గైకొనె పూరుడు ॥ఉన్నది॥

**పూజాఫలము(1964)** **గానం : ఎస్.జానకి,**
**సంగీతం : ఎస్.రాజేశ్వరరావు** **రచన : డా.సి.నారాయణరెడ్డి**

పల్లవి : ఓ...మదనా ! మనసామెరా ! పరవము పొంగే తరుణము నేడే
మరి మరి నీకై రాబోదురా-మదనా మనసామెరా... ॥ఓ॥

చ1) : సుందరి మధువై-ముందు నిలిచెరా నీ ముందు నిలిచెరా
అందిన పెన్నిధి - అనుభవించరా
కలువను మీరే - చెలువను చేరి
వలపులు దూసే - వేళాయేరా ॥ఓమదనా॥

**గోపాలుడు-భూపాలుడు (1967)** **గానం : ఎస్.జానకి,ఘంటసాల**
**సంగీతం : ఎస్.పి. కోదండపాణి** **రచన : ఆరుద్ర**

సాకీ : ఒకసారి కలలోకి రావయ్యా......

ప.మె : ఒకసారి కలలోకి రావయ్యా-నా ఉవ్విళ్ళు కవ్వించి పోవయ్యా
ఓ గొల్ల గోపయ్యా....

డు : ఒకసారి రాగానె ఏమౌనులే నీ హృదయాన శయనించి
ఉంటానులే, ఏలుకుంటానులే-ఒకసారి రాగానె ఏమౌనులే

చ1మె: పగడాల నామోవి చిగురించెరా మోము చెమరించెరా
మేను పులకించెరా సొగసు వేణువుచేసి పలికించరా
సొగసు వేణువు చేసి పలికించరా

డు : కెమ్మోవిపై తేనె ఒలికించనా
కెమ్మోవిపై తేనె ఒలికించనా తనివి కలిగించనా
మనసు కరగించనా-కేరింత లాడించి శోలించనా
కేరింతలాడించి శోలించనా

మె : ఒకసారి కలలోకి రావయ్యా.....ఆ......

ఆధ్యాత్మిక జ్యోతిష,వాస్తు,వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములు
మోహన్ పబ్లికేషన్స్ - కోటగుమ్మం, రాజమండ్రి


చ2డు: ఒంపు సొంపుల మెరుపు మెరిపించవే వగలు కురిపించవే
మేను మరపించవే...మరపులో మధుకీల రగిలించవే
మరపులో మధుకీల రగిలించవే...
మె : చిలిపి చూపుల సిగ్గు కలిగిందిరా
చిలిపి చూపుల సిగ్గు కలిగిందిరా....మొగ్గ తొడిగిందిరా
మురిసి విరిసిందిరా...పదును తేరిన వలపు పండించరా
పదును తేరిన వలపు పండించరా ॥ఒకసారి॥
డు : ఒకసారి రాగానే ఏమౌనులే ఆ......
మె : ఆ....... డు : ఆ....
మె : ఆ..... డు : ఆ....
ఇ : ఆ...........ఓ.........ఓ...........

**కిల్లర్ (1992)** **గానం : ఎస్.జానకి,బాలు**
**సంగీతం : ఇళయరాజా** **రచన : వేటూరి**

ప.మె: ఓ రబ్బీ ఏమిదెబ్బా కందిపోయె అందమంతా
ఒయ్యారీ ఒళ్ళుకాస్త తుళ్లిపడ్డా కౌగిలింతా ॥ఓరబ్బీ॥
డు : పెదవిలో పెరిగిన పెరపెరలే నడుములో
కదిలిన తకథియలై వయసుతో వయసుకు
ముడిపడెలే బిగువులో బిడియము ముదిరెనులే ॥ఓరబ్బీ॥
చ1)మె: నువ్వే ఎగబడితే నేనే కలబడితే మోతగా మోజుగా
డు : చెయ్యే తడవగనే చెంగే తడబడినే లేతగా బే
మె : నిన్నే ఉసిగొలుపు కన్నె తొలివలపే కొత్తగా ఉందిగా
డు : నీలో ఒడిదుడుకు నాలో కసి ఒడుకు మొత్తమే నీదిగా
మె : ఎదా ఎదా ఏకం కాగా పెదాలతో పాకం రాగా
డు : లడాయిలే మనసులకే బడాయి బస్తీ పరువంలో ॥ఓరబ్బీ॥
చ2)డు: ఎన్నో గుసగుసలు విన్నా మిసమిసలు సోకులో షాకులో
మె : ఒళ్ళో కచటతపనల్లో గుసగుసలు దోచుకో దాచుకో
డు : అబ్బో తగనిపని తప్పో జరిగినది మత్తులో మాయలో
మె : నప్పో ఉడుకుడుకు గొప్పో అదుగుమరి అల్లుకో పిల్లగో
డు : జతజత జిందాబాదు కథే ఇక కంచే పోదు
మె : తుఫానులే వయసులలో దఫాలవారీ పరువంలో ॥ఓరబ్బీ॥

**పాండవ వనవాసం (1965)** **గానం : ఎస్.జానకి**
**సంగీతం : ఘంటసాల** **రచన : సముద్రాల**

పల్లవి: ఆ...ఆ...ఆ...ఆ...ఆ....ఆ ఓ వన్నెకాడ ఊ...
ఓ వన్నెకాడా నిన్ను చూచి నామేను పులకించెరా

www.mohanpublications.com

ఆధ్యాత్మిక జ్యోతిష,వాస్తు,వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములు
మోహన్ పబ్లికేషన్స్ - కోటగుమ్మం, రాజమండ్రి



ఓ వీరా నన్నేలి కులికించరా ॥ఓ వన్నెకాడ॥
మరులు పెంచే మంచి గంధం మల్లెపాన్పు వేచేనోయీ ॥2
నీ దయగోరి నిలచేనోయీ ॥ఓ వన్నెకాడ॥

చ1) : ఉరుకుల పరుగుల దొరా-మగసిరికిది తగదురా ॥2
ఆ....ఆ....ఆ....ఉరుకుల పరుగుల దొరా...
చూడరా యిటు చూడరా
సరియీడు జోడు వన్నెలాడినేరా ! ఓయ్
చూడరా యిటు చూడరా
సరియీడు వన్నెలాడినేరా
వలపుగొలిపే బింకాల కళలతనిపేపొంకాల
వదిలిపోబోకురా ఆ...ఆ....ఆ... ॥ఉరుకుల॥

చ2) : తాళలేరా మదనా ! మదనా మదనా మదనా
నేతాళలేరా మదనా మదనా మదనా మదనా
నేతాళలేరా మదనా
విరుల శరాల వేగితి చాల విరహమోర్వజాల ఆ...ఆ..
విరుల శరాల వేగితి చాల విరహమోర్వజాల...
ఇలలోలేని అమరసుఖాల తేలజేతు వేగ ఎదనుగదియర
తాళలేరా మదనా ! మదనో మదనా మదనా
నేతాళ నేతాళ ఇకతాళ లేరా మదనా....

**మంచికుటుంబం(1968)గానం : ఎస్.జానకి,సుశీల,జేసుదాసు, షావుకారుజానకిమొ॥**

**సంగీతం : కోదండపాణి** **రచన : ఆరుద్ర, విలియం షేక్స్పియర్**

సాకీ.డు: ఓ నవభారత యువతీ యువకుల్లారా
వారి పవిత్ర జననీ జనకుల్లారా
వినండి....వినండి....ప్రేమపురాణం
వివరించి చూడండి...పురాణసారం...

పల్లవి: అందరూ : ప్రేమించుట పిల్లలవంతు-దీవించుట పెద్దలవంతు
పెద్దలు ఔనంటే ఇది ప్రణయం వద్దని విడదీస్తే అదిప్రళయం

చ1డు: ఒక ఉదాహరణ (వచనం)
వాడనిపూవే నీవు వాడని పూవే నీవు
నిను వీడని తుమ్మెద నేను వాడని పూవే నీవు
మె : విరిసిన జాబిలి నీవు విరిసిన జాబిలి నీవు
నిను విడలేని వెన్నెల నేను విరిసిన జాబిలి నీవు
ఇ : ఓ....ఓ...లలలలా..లలలలా....
డు : ఓ పయనమయే పెళ్ళి కుమారికా-వినుమా నా కన్నీటి నివేదికా

ఆధ్యాత్మిక జ్యోతిష,వాస్తు,వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములు
మోహన్ పబ్లికేషన్స్ - కోటగుమ్మం, రాజమండ్రి


మనసు నాదైతే నీ మనువు వేరొకరితోనా ॥2
మె : నను గన్నవారిని ఎదురాడలేను–మనసైన నినుబాసి మనజాల లేను
దు : లైలా లైలా లైలా లైలా ఆనాడు పెద్దలే అంగీకరిస్తే ఈ గాథ
వేరుగా మారేది కాదా....కాబట్టి
అంద : ప్రేమించుట పిల్లలవంతు దీవించుట పెద్దల వంతు
పెద్దలు ఔనంటె ఇది ప్రళయం వద్దని విడదీస్తే అది ప్రళయం
ప్రేమించుట పిల్లలవంతు ఊ...ఊ...ఊ...
చ2దు : ఇంకో ఉదాహరణ (వచనం)
షాజా : ఓహ్ రోమియో ఇఫ్ దట్ దై బెంట్
ఆఫ్ లవ్ బి హానరబుల్ దై పరపస్
మ్యారేజ్ సెండ్ మి వర్డ్ టు మారో
ఏథౌ జండ్ టైమ్స్ గుడ్‌నైట్ రోమియో
దు : మైడియర్,....ఎట్ వాట్‌వో క్లాక్
టుమారో షల్ ఐ సెండ్ టుదీ ...;? మె :బైది అవర్ ఆఫ్ నైన్...
దు : ఐవిల్ నాట్ ఫెయిల్ గుడ్‌నైట్ గుడ్‌నైట్
పార్టింగ్ ఈజ్ స్వీట్‌సారో దట్ ఐషల్ సే
గుడ్ నైట్ టిల్ యిట్ బి మారో మె :హాఁ
దు : స్టాప్! దై! ఆన్ హాలోడ్ టాయిల్ వైల్ మాంటేగ్
కెన్ వెంజన్స్ బిపర్స్యూడ్ ఫర్‌దర్ దేన్ డెత్ ?
కండెమ్డ్ విలన్ ఐడూ అప్రెహెండ్ దీ
ఒబే అన్డ్‌గో విత్‌మి ఫార్‌దౌ మస్ట్‌డై........
(కత్తియుద్ధం జరుగుతుంది. రోమియో చనిపోతూ)
హియర్ యాజ్‌టు మోలౌదస్ విత్ ఏకిస్ ఐడై...
మె : ఉదాహరిస్తే ఎన్నో గాథలు హృదయ విదారక విషాద
చరితలు స్వయంవరంలో ఎంచుకున్నదీ
రాణీ సంయుక్త చాటెను జనకుడు కూడదన్ననూ
చెలుడే తనభర్త–దేవుని వంటి ప్రియుడే దొరికిన
జీవితమే ధన్యం...తెగించి చివరకు
దీవలనలందిన రుక్మిణి కథ పుణ్యం.
అంద : దేశం ఏదైనా కాలం ఏదైనా సందేశం మాత్రం ఒకటే
సందేశం మాత్రం ఒకటే....
దు : కాబట్టి.... అం : ప్రేమించుట

www.mohanpublications.com

ఆధ్యాత్మిక జ్యోతిష,వాస్తు,వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములు
మోహన్ పబ్లికేషన్స్ - కోటగుమ్మం, రాజమండ్రి



**ఋణానుబంధం (1961)** **గానం : ఎస్.జానకి,పి.బి.శ్రీనివాస్**

**సంగీతం : టి.వి.రాజు** **రచన : సముద్రాల**

ప.మె : ఓ...అందమైన బావా... డు : వహ్వా
మె : ఆవు పాలకోవా డు : వరేవా
మె : విందుగా పసందుగా ప్రేమనందుకోవా డు : కోను
మె : ఓ ... అందమైన బావా
చ1మె: ఓ హాటు హాటుగారి డు : వెరి వెరి సారీ
మె : స్వీటు స్వీటు బూరి..... డు : వ్వైవై హర్రీ...
మె : వలపు తలపు కలిపి వండినానోయ్ డు : అమ్మోయ్...
మె : రాగాల రవ్వట్టు భోగాల బొబ్బట్టు-నా ప్రేమ పెసరట్టు భుజింపవా
డు : ఓ మైగాడ్ మె : ఓ..అందమైన బావా
చ2మె : ఓ ...నిన్నె కోరివచ్చా డు : ఛ ఛ
మె : కన్నె మనసు ఇచ్చా డు : చచ్చా
మె : తళుకు బెళుకు కులుకులన్ని తెచ్చా డు : మెచ్చా
మె : మెచ్చావ బావయ్యా నచ్చావులేవయ్యా-చచ్చినాపోనయ్యా అంతేనయా
డు : అయ్యబాబోయ్
మె : ఓ అందమైన బావా డు : ఆయ్
మె : ఆవుపాల కోవా డు : హాయ్
మె : విందుగా పసందుగా నా ప్రేమనందుకోవా ఓ అందమైన బావా...
డు : ఊహూ హూ హూ హూ నోనో గోగో బైబైబై........

**అత్తను దిద్దిన కోడలు (1972)** **గానం : ఎస్.జానకి**

**సంగీతం : మాస్టర్ వేణు**

సాకీ : ఓ....ఓ...ఓ....రామయ్యా
మా..ఇలవేలుపు నీవయ్యా మము కాపాడ రావయ్యా
మాపై దయ చూపవయ్యా మాపై దయచూపవయ్యా
పల్లవి: అయ్యా రామయ్యా మా ఇలవేలుపు నీవయ్యా
మము కాపాడ రావయ్యా మాపై దయచూపవయ్యా
మాపై దయచూపవయ్యా అయ్యా రా ....మయ్యా
చ1) : నిను వేడు హృదయాలలోన నివసించు
ఇలవేల్పు నీవే నిను వేడు హృదయాలలోన
నివసించు ఇలవేల్పు నీవే ఏదారి కనరాని మాకు
నీ దివ్య పాదాలె తోడు...మాపై దయచూపవయ్యా...
చ2) : తమవారె పగవారు కాగా - తపియించి పోయేము మేము
కరువైన అనురాగమంతా కురిపించు మా తండ్రి నీవే
కురిపించు మా తండ్రి వీవే-మాపై దయచూపవయ్యా

www.mohanpublications.com

ఆధ్యాత్మిక జ్యోతిష,వాస్తు,వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములు
మోహన్ పబ్లికేషన్స్ - కోటగుమ్మం, రాజమండ్రి



చ 3): దేహాలు వేరైనగాని ఒక ప్రాణమై బ్రతికినాము ॥2
చిన్నారి నా చెల్లి బ్రతుకు చెదిరింది నావల్ల నేడు
మాపై దయ చూపవయ్యా.... ॥అయ్యా॥

**మంచి మనసులు (1962)** **గానం : ఎస్.జానకి**
**సంగీతం : కె.వి.మహదేవన్** **రచన : దాశరథి**

పల్లవి: ఓహో ఓహో ఓహో ఒహో పావురమా
వయ్యారి పావురమా మావారి అందాలు
నీవైన తెలుపుమా మావారి అందాలు నీవైనతెలుపుమా ॥ఓహో॥

చ1) : మనసు మధురమైనది-మమతలు నిండినది
సొగసు నేనెరుగనిది-చూడాలని వున్నది
అరువుగ నీ కనులు కరుణతో ఇవ్వగలవా
కరువుతీర ఒక్కసారి కాంతునమ్మవారినీ ఓహో.....ఒహో... ॥ఓహో॥

చ2) : వలపు కన్నతీయని-పలుకులు వారివి
తలచుకున్న చాలును-పులకరించు నా మేను
మగసిరి దొరయని-మరునికి సరియని
అందరు అందుకే-అంత అందమైనా వారా... ఓహో....ఒహో.... ॥ఓహో॥

చ3) : అందరి కన్నులు-అయ్యగారి మీదనే
దిష్టి తగలగలదనీ - తెలిపిరమ్మ కొందరు
అన్నది నిజమేనా-అల్లిన కధలేనా
కన్నులున్న నీవైనా-ఉన్నమాట చెప్పుమా ॥ఓహో॥

**ఆరాధన (1976)** **గానం : ఎస్.జానకి,మహమ్మద్‌రఫీ**
**సంగీతం : ఎస్. హనుమంతరావు** **రచన : డా.సి.నారాయణరెడ్డి**

ఆలాపన: ఓ ప్రియతమా...ప్రియతమా...ప్రియతమా...
ప.డు : నామది నిన్ను పిలిచింది గానమై-వేణుగానమై-నాప్రాణమై
మె : నామది నిన్ను పిలిచింది గానమై-వేణుగానమై-నాప్రాణమై
ఇ : నామది నిన్ను పిలిచింది గానమై-వేణుగానమై-నాప్రాణమై
చ1డు : జీవన యమునా తరంగాలపైనా
మోహన మురళీ రాగాలలోనా ॥జీవన॥
మె : మన అనురాగమె పలికేను కాదా ॥2 మధురిమలొలికే గానమై ॥నామది॥
చ2డు : సూర్యచంద్రులు వెలిగేదాకా తరులూ గిరులూ నిలిచేదాకా ॥సూర్య॥
మె : మన అనుబంధమె నిలిచేనుదాకా ॥2 మధుర గానాల నాదమై
చ3మె: ఆ రఘురాముని పోలికనీవై డు : అలనాటి జానకి కోరిక నీవై
మె : ఆ రఘురాముని పోలికనీవై డు : అలనాటి జానకి కోరికనీవై
ఇ : మన కలయికయే వెలసేను కాదా
ప్రణయ జగతికే తేజమై-దివ్యతేజమై

www.mohanpublications.com
www.mohanpublications.com

ఆధ్యాత్మిక జ్యోతిష,వాస్తు,వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములు
మోహన్ పబ్లికేషన్స్ - కోటగుమ్మం, రాజమండ్రి



ఆలాపన: మె : ఆహా..అహ అహ ఆహా... డు : ఓహో..ఒహో ఒహో

**సాగర సంగమం (1983)** **గానం : ఎస్.జానకి**
**సంగీతం : ఇళయరాజా** **రచన : వేటూరి**

ఆలాపన : ఓం ఓం ఓం ఓం నమశ్శివాయ
పల్లవి: ఓం నమశ్శివాయ చంద్రకళాదర
సహృదయా....చంద్రకళాధర సహృదయా
సాంద్రకళాపూర్ణోదయ లయనిలయా.... ||ఓం||
చ1) : పంచభూతములు ముఖపంచకమై-ఆరు ఋతువులు ఆహార్యములై
ప్రకృతి పార్వతి నీతో నడచిన-ఏడు అడుగులే స్వరసప్తకమై
సాగమా...దానీసాగ...గామాదా...నీ సాగామ
గగన...సనస.....నీగా...మగసనిదమగస-నీ దృక్కులే అటు అష్టదిక్కులై
నీ వాక్కులే నవరసమ్ములై-తాపస మందార-ఆ...ఆ..ఆ..ఆ...నీ మౌనమే
దశోపనిషత్తులై ఇలవెలయా... ||ఓం||
చ2) : త్రికాలములు నీ నేత్రత్రయమై-చతుర్వేదములు ప్రాకారములై
గజముఖ షణ్ముఖ ప్రమధాదులు-నీ సంకల్పానికి ఋత్విజవరులై
అద్వైతమే నీ ఆదియోగమై-నీలయలే ఈ కాలగమనమై
కైలాస గిరివాస నీ గానమే-జంత్రగాత్రముల శ్రుతికలయా ||ఓం||

**గీతాంజలి (1989)** **గానం : ఎస్.జానకి,బాలు**
**సంగీతం : ఇళయరాజా** **రచన : వేటూరి**

ప.డు : ఊ...ఊ...ఓం నమః నయన శ్రుతులకు
ఓం నమః హృదయ లయలకు ఓం
మె : ఓం నమః అధర జతులకు-ఓం నమఃమధుర స్మృతులు ఓం
డు : నీ హృదయం తపన తెలిసి నా హృదయం
కనులు తడిసే వేళలో ఓ...ఓ...
మె : ఈ మంచు కొమ్మలొకటే కౌగిలిలో కలిసి కరిగే వేళలో
చ1డు: రేగిన కోరికలతో గాలులు వీచగా
మె : జీవన వేణువులలో మోహన పడగా
డు : దూరములేనిదై లోకము తోచగా
మె : కాలము లేనిదై గగనము అందగా
డు : సూరీడే ఒదిగి ఒదిగి జాబిల్లి ఒడిసి అడిగేవేళ
మె : ముద్దుల సద్దుకే నిదురలేచే ప్రణయగీతికి ఓం...
చ2మె: ఒంటరి బాటసారి జంటను చేరగా
డు : కంటికి పాపవైతే-రెప్పగ మారనా
మె : తూరుపు నీవుగా-వేకువ నేనుగా
డు : అల్లిక పాటగా పల్లవి ప్రేమగా

www.mohanpublications.com

ఆధ్యాత్మిక జ్యోతిష,వాస్తు,వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములు
మోహన్ పబ్లికేషన్స్ - కోటగుమ్మం, రాజమండ్రి


మె : ప్రేమించే పెదవులొకటై–పొంగించే సుధలు మనవైతే
డు : జగతితే అతిథులై జననమొందిన ప్రేమజంటకు ఓం... ॥ఓంనమః॥

**మయూరి (1985)** **గానం : ఎస్.జానకి**
**సంగీతం : ఎస్.పి.బాలసుబ్రహ్మణ్యం** **రచన : వేటూరి**

పల్లవి: అందెలు పిలిచిన అలికిడిలో–అణువణువున అలజడులూ
ఎదపదమొకటౌ లాహిరిలో–ఎదపదమొకటౌ లాహిరిలో
ఎన్నడు ఎరుగని ఉరవడులు – ఇది నా ప్రియనర్తన వేళ
తుదిలేనిది జీవన హేలా....ఆ....ఆ.... ॥ఇదినా॥
చ1) : ఉత్తరాన ఒక ఉరుము ఉరిమినా
ఉలిపి చిలిపి మెరుపొకటి మెరిసినా ॥ఉత్తరాన॥
ఒక కదలిక చిరుమెదలిక గిలిగింతగ జనియించగా ॥2
నాలుగు దిక్కుల నడుమ పుడమి నావేదికగా నటన మాడనా॥నాలుగు॥
అనంత లయతో నిరంతగతితో–జతులు పాడనా ఆడనా ॥ఇదినా॥
చ2) : మేఘవీణ చలిచినుకు చిలికినా
మేనులోన చిరు అలలు కదిలినా ॥మేఘ॥
ఒక లహరిక మధు మదనిక తలవంచగా జనియించగా
ఒక లహరిక మధుమదనిక తలవంచగ జనియింగా
సుగమ నిగమ సుధ ఎదపొంగగా ॥సుగమ॥
వరాళి ఎదలో స్వరాల రొదతో పదము పాడనా..ఆడనా... ॥ఇదినా॥

**భక్తపోతన (1966)** **గానం : ఎస్.జానకి**
**సంగీతం : ఎస్.రాజేశ్వరరావు** **రచన : డా.సి.నారాయణరెడ్డి**

పల్లవి: అందెలు పలికెనులే ఔరా
ఇందరు రసికులు ముందర నిలువగ ॥అందెలు॥
చ1) : నందన వీథుల నటియించేసుర
చందన గంధులు పందెము వేయగ
మందిరమున శ్రీరామచంద్రుని
సందిట వెలసిన జానకి మురియగ ॥అందెలు॥
చ2) : మందహాసములు చిందెను కవిరాజు
మంజుహాసములు చిలికెను మహరాజు
మధుర భాగవత సుధలొలికించిన
మహనీయుడు దీవనలందించగ ॥అందెలు॥

**శంకరాభరణం (1980)** **గానం : ఎస్.జానకి,బాలు**
**సంగీతం : కె.వి.మహదేవన్** **రచన : వేటూరి**

ఆలాపన: ఓం............ఓం.........
పల్లవి: ఓంకార నాదాను సంధానమౌ గానమే శంకరాభరణము

www.mohanpublications.com

ఓంకార నాదాను సంధానమౌ గానమే శంకరాభరణము
శంకరాభరణము శంకరగళ నిగళము శ్రీహరి పదకమలము
శంకరగళనిగళము శ్రీహరి పదకమలము
రాగరత్న మాలికా తరళము శంకరాభరణము శంకరాభరణము

చ1) : శారదవీణా ఆ...ఆ...ఆ...ఆ...ఆ...
శారదవీణా రాగచంద్రికా పులకిత శారద రాత్రము ॥2
నారద నీరద మహతీ నినాద గమకిత శ్రావణగీతము ॥2
రసికులకనురాగమై రసగంగలో తానమై ఈ ...ఈ...॥2
పల్లవించు సామవేద మంత్రము శంకరాభరణము
శంకరాభరణము...

చ2) : అద్వైత సిద్ధికి అమరత్వలబ్ధికి గానమె సోపానము ॥2
సత్వ సాధనకు సత్యశోధనకు సంగీతమే ప్రాణము ॥2
త్యాగరాజ హృదయమై రాగరాజ నిలయమై ॥2
ముక్తినొసగు భక్తియోగ మార్గము మృతియేలేని
సుధాలాప స్వర్గము శంకరాభరణము ॥ఓంకార॥

స్వరాలు: శంకరాభరణము..ప...ద...ని...శంకరాభరణము
పమగరి...గమపదని శంకరాభరణము
సరిస...నిదప...నిసని...దపమ...దనిద...పమగ...
పమదపనిద సనిగరి...శంకరాభరణము
దప...దమా..మా పాదప (జానకి : మాపాదప)
దప...దమా...మదపమగ (జానకి : మదపమగ)
గమ మదదని నిరి మదదని నిరిరిగ నిరరిగగమ
మగగరి రిససని నిదదప....శంకరాభరణము (జానకి : ఆహా)
రిససాస రిరిసాస రీసాస సనిసరీస నిసరీస
నిరిసనీద....నీ....ని...ని...
దాదనీని దదనీని దానీని దనిస దనిస దనిదగరి
సానిదప....దా...దా....దా...
గరిగ మమగ...గరిగ మమగ...గరిగమ పగామపద
మదపమ గరిసని సరిగసరీ...
గరిమగ పమదప మగపమ దపనిద పమదప
నిదసని దపనిద సనిరిస గరిస...గరిసనిదరిస...రిసనిదపస
గరిసనిద రిసనిదప సనిదపమ రిసని...రిససనిదపనిద
సనిదపమప రిసనిదప సనిదపమ దపమగరి గమద
సనిదపమప రిసనిదప సనిదపమ దపమగరి గమద

www.mohanpublications.com

ఆధ్యాత్మిక జ్యోతిష,వాస్తు,వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములు
మోహన్ పబ్లికేషన్స్ - కోటగుమ్మం, రాజమండ్రి



నిదని పదమప రిసనిదపని దపమగరి రిసనిదప
మగరిసని.... శంకరాభరణము... శంకరా... భరణము...

**ఒకదీపం వెలిగింది(1976)** **గానం : ఎస్.జానకి,పి.సుశీల**
**సంగీతం : ఎస్.రాజేశ్వరరావు** **రచన : ఘంటా సాంబశివరావు, దాశరథి**

పల్లవి:సు : అందరి ఇలవేల్పువే తల్లీ – సుందర శుభమూర్తివే
మా ఆశలు పండించవమ్మా
నోములు నోచి పూజలుచేసి నిరతము సేవింతుమే
జా : అందరి ఇలవేల్పువే సుందర శుభమూర్తివే
మా ఆశలు పండించవమ్మా
చ1సు: మహిలో వెలసి మహిమలు చూపే మధురమీనాక్షి నీవే
జా : వంచకులను నిర్జించగ వచ్చిన కంచికామాక్షి నీవే
సు : ఇంద్రకీలమున చంద్రవంకతో ఇంపుగ వెలసిన కనకదుర్గవే
జా : శ్రీశైలముపై మల్లేశునితో బెలగే శ్రీభ్రమరాంబవు నీవే
సు : చాముండేశ్వరి నీవే జా : జ్ఞాన ప్రసూనవునీవే॥అం॥
చ2సు: గంగాతటి పై కాశీపురిలో ఓఓఓ అన్నపూర్ణమ్మ నీవే
జా : మూడు సంద్రములు ముడివడుచోట కన్యాకుమారి నీవే
సు : అభయహస్తమున అఖిలలోకము అలరించెడు జగదాంబనీవే
జా : శత్రుభయంకరి భక్తప్రియంకరి శంకరి కాళిమాతవు నీవే
సు : మంగళగౌరివి నీవే జా : మహిషాసురమర్దినినీవే
ఇ : అందరి ఇలవేల్పువే తల్లీ సుందర శుభమూర్తి రావే
మా ఆశలు పండించవమ్మా

**భైరవద్వీపం (1994)** **గానం : ఎస్.జానకి**
**సంగీతం : మాధవపెద్ది సురేష్** **రచన : వేటూరి**

పల్లవి: అంబా ....శాంభవి...భద్రరాజ గమనా...
కాళీ...హైమవతీశ్వరి త్రినయనా... ॥అంబా॥
అ.ప.: అమ్మలగన్న అమ్మవే ఈ అమ్మమనసు నీవెరుగవా ॥2
ఒక అమ్మగా కాపాడవా ఆశాపమే ఇక బాపవా ॥అంబా॥
(డు : అమ్మా...)
చ1) : ఏనాడైనా ఏవరమైనా కలలోనైనా అర్థించానా
విధి నెదరించే శక్తి లేక ఈ విధి నిన్నే వేడితినమ్మా
కష్టాలన్ని కడతేర్చవా....కన్నీళ్లను తొలగించవా...
కారుణ్యం చూపించవా–ఈ ఘోరం తప్పించవా
ఒక అమ్మగా నువు కరుగవా ॥2 ॥అంబా॥

ఆధ్యాత్మిక జ్యోతిష,వాస్తు,వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములు
మోహన్ పబ్లికేషన్స్ - కోటగుమ్మం, రాజమండ్రి


చ2) : తరతరాలుగ నిన్ను తల్లివిగ కొలిచాను
తల్లింక మన్నించవే-సుతుని శాపము మార్చి
నా రూపు గ్రహియించి ఆదుకొన అరుదెంచవే
(డు : అమ్మా...అమ్మా...అమ్మా...అమ్మా...)
సత్యంబుగా నీది మాతృ హృదయంబయితే
సత్వరంబే సాగిరా ఉరుములా మెరుపులా
ఉప్పొంగు కడలిలా శీఘ్రమ్ముగా కదలిరా
ఓంకార బీజాక్షరీ త్రైలోక్యరక్షాకరీ
శ్రీచక్ర సంచారినీ రుద్రాణి నారాయణీ
పాహిమాం పరమేశ్వరా రక్షమాం రాజేశ్వరీ
పాహిమాం పాహిమాం పాహిమాం పాహిమాం

**జగదేక వీరుడు-అతిలోకసుందరి (1990)** **గానం : ఎస్.జానకి,బాలు**
**సంగీతం : ఇళయరాజా** **రచన : వేటూరి**

ఆలా : బృం. ఊ....ఊ...ఊ....
మె : లలలల...లల....లలలల...... డు : లలలల..లల..లలలల
మె : లలలల...లలలల...లల.... డు : ఊహూం ఊం
ప.మె : అందాలలో అహో మహోదయం....భూలోకమే నవోదయం
పువ్వా నవ్వు పులకించే గాలిలో నింగీనేల చుంబించే
లాలిలో తారల్లారా రారే...విహారమే
డు : అందాలలో అహోమహోదయం నాచూపుకే శుభోదయం
చ1)మె: లతాలతా సరాగమాడే సుహాసినీ సుమాలతో
డు : వయస్సుతో వసంతమాడి వరించెనే స్వరాలతో
మె : ఇలానిలా హిమాలే...జలాజలా ముత్యాలుగా
డు : తళాతళా గళాన-తటిల్లతా హారాలుగా
మె : చేతులు తాకిన కొండలకే చలనము వచ్చెనులే
డు : ముందుకు సాగిన ముచ్చటలో మువ్వలు పలికెనులే
మె : ఒక స్వర్గం తలవంచి-ఇలచేరే క్షణాలలో ॥అందాలలో॥
చ2)మె: సరస్సులో ఉషస్సుకోసం-తపస్సులే ఫలించగా
డు : సువర్ణికా సుగంధమేదో-మనస్సునే హరించగా
మె : మరాళినై ఇలాగే-మరీ మరీ నటించనా
డు : విహారినై ఇవాళే - మరీ మరీ స్పృశించనా
మె : గ్రహములు పాడిన పల్లవికే-జాబిలి ఊగెనులే
డు : కొమ్మలు తాకిన ఆమనికే-కోయిల పుట్టెనులే
మె : ఒకసంఖ్య తనువంతా చెలరేగే క్షణాలలో ॥అందాలలో॥

www.mohanpublications.com

ఆధ్యాత్మిక జ్యోతిష,వాస్తు,వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములు
మోహన్ పబ్లికేషన్స్ - కోటగుమ్మం, రాజమండ్రి



**లేతమనసులు (1966)** గానం : ఎస్.జానకి
**సంగీతం : ఎమ్.ఎస్.విశ్వనాథన్** రచన : దాశరథి

పల్లవి: అందాల ఈరేయి నీదోయి నీదోయి
పోనిస్తే మళ్ళీ మళ్ళీ రాదోయి రాదోయి
మౌనాలు మానాలి సరసాలే ఆడాలి
నవ్వుల్లో తేలాలి ముద్దుల రేయి ఇద్దరమోయి వద్దనకోయి ॥అందాల॥
వచనం: లోకాలు నిదురించు ఏకాంత భావాలు మేలుకొను
బంగారువేళ వరహాల వీణపై వాయించవేల
కవ్వించి, నవ్వించి కరిగించువేళ
చ1) : వెలిగే జాబిలి మిగిలే లోపల చవిజూడవోయ్
విరబూసిన వెన్నెల - నీ చింతదీర నా చెంతజేర
జాగు చేసిన ఆగదు కాలము ॥అందాల॥
వచనం: వయసేమో తరిమేను - మనసేమో ఉరికెను
తడబాటుతో నీ ఒడిలోన ఒరిగేను లాలించవోయ్
నామాటలాలించవోయ్-రాగాల ఉయ్యాలలూగించవోయి
చ2) : విరిసే రోజా ఒరిగేలోగా చవిచూడవోయ్
తియతీయని తేనెలు పైపైకి నీవు అలవోలెరాగా
లోలోన నేను సోలి సోలిపోయేను ॥అందాల॥

**కానిస్టేబుల్ కూతురు(1963)** గానం : ఎస్.జానకి,ఘంటసాల
**సంగీతం : మాస్టర్ వేణు** రచన : ఆత్రేయ

ప.డు : కళ్ళల్లో నీరెందులకు ? మె : కలకాలం విలపించుటకు
డు : మంచితనం మనకెందులకు మె : వంచకులను మన్నించుటకు॥క॥
చ1)డు: తీయని వలపు ఎందులకు మె : తీరని వగకై చెందుటకు
డు : మాయని మమతలు ఎందులకు హోయ్
మె : మదిలో జ్వాలై రగులుటకు ॥కళ్ళల్లో॥
చ2)డు: కమ్మని మాటలు ఎందులకు మె :కల్లా కపటం దాచుటకు
డు : కన్నియకలలు ఎందులకు మె : కలవారికి బలిచేయుటకు ॥కళ్ళల్లో॥
చ3)డు: పువ్వుకు తేనియలెందుకు ఎతేటికి విందులు చేయుటకు
డు : తేటికి రెక్కలు ఎందులకు మె :పూవును మోసంచేయుటకు॥కళ్ళల్లో॥

**అంతులేని కథ (1976)** గానం : ఎస్.జానకి
**సంగీతం : ఎమ్.ఎస్.విశ్వనాథన్** రచన : ఆచార్య ఆత్రేయ

పల్లవి: కళ్ళలో ఉన్నదేదో కన్నులకే తెలుసు ॥2
రాళ్ళలో ఉన్నదేదో కళ్ళకెలా తెలుసు ॥2
నాలో ఉన్నమనసు నాకు కాక ఇంకెవరికి తెలుసు॥2 ॥కళ్ళ॥

www.mohanpublications.com

చ1) : తానేమంటై వెలిగిచ్చుదీపం-చెప్పదు తనలో కలిగెడుతాపం
నేవెళ్ళుదారి ఓ ముళ్ళదారి ॥2
రాలేరు ఎవరూ నాతోచేరి ॥నాలో॥

చ2) : వేసవిలోను వానలు రావా...కోవెల శిలకు జీవం రాదా
జరిగేనాడే జరుగును అన్నీ॥2
జరిగిననాడే తెలియును కొన్ని.... ॥నాలో॥

**తొలికోడి కూసింది (1981)** **గానం : ఎస్.జానకి**

**సంగీతం : ఎం.ఎస్.విశ్వనాథన్** **రచన : ఆచార్య ఆత్రేయ**

పల్లవి: అందమైన లోకమనీ రంగు రంగులుంటాయని
అందరూ అంటుంటారు రామ రామా
అంత అందమైంది కానేకాదు చెల్లెమ్మ ... చెల్లెమ్మా
అందమైంది కానేకాదు చెల్లెమ్మా.... ॥అంద॥

చ1) : ఆకలి ఆశలు ఈలోకానికి మూలమమ్మా
ఆకలికి అందముందా రామ రామా
ఆశలకు అంతముందా చెప్పమ్మా ... చెల్లెమ్మా
ఆశలకు అంతముందా చెప్పమ్మా... ॥అంద॥

చ2) : గడ్డిమేసి ఆవు పాలిస్తుంది...పాలు తాగి మనిషి
విషమౌతాడు...అది గడ్డి గొప్పతనమా
ఇది పాలదోషగుణమా...మనిషి చాలా
దొడ్డాడమ్మా చెల్లెమ్మా - చెల్లెమ్మా
తెలివి మీరి చెడ్డాడమ్మా - చిన్నమ్మా ॥అంద॥

చ3) : ముద్దుగులాబీకి ముళ్ళుంటాయి - మొగలి పువ్వులోన నాగుంటాది
ఒక మెరుపు వెంట పిడుగూ...ఒక
మంచిలోన చెడుగూ లోకమంత
ఇదే తీరు చెల్లెమ్మా చెల్లెమ్మా లోతుకెళ్తే కథే వేరు చిట్టెమ్మా... ॥అంద॥

చ4) : డబ్బు పుట్టి మనిషీ చచ్చాడమ్మా - పేదవాడు నాడే పుట్టాడమ్మా...
ఆ ఉన్నవాడు తినడూ...ఈ పేదను తిననివ్వడూ...
కళ్ళులేని భాగ్యశాలి నువ్వమ్మా ఈ లోకం
కుళ్ళు నీవు చూడలేవు చెల్లెమ్మా ॥అంద॥

**గులేబకావళి కథ(1962)** **గానం : ఎస్.జానకి,ఘంటసాల**

**సంగీతం : జోసఫ్ కృష్ణమూర్తి** **రచన : డా॥సి.నారాయణరెడ్డి**

ప.మె : కలల అలలపై తేలెను మనసు మల్లెపూవై
డు : ఎగసి పోదునో చెలియా నీవె ఇంక నేనై ॥కలల॥

చ1)మె: జలకమాడు జవరాలిని-చిలిపిగ చూసేవెందుకు ॥2
డు : తడిసీ తడియని కొంగున-ఒడలు దాచుకున్నందుకు ॥2

www.mohanpublications.com

ఆధ్యాత్మిక జ్యోతిష,వాస్తు,వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములు
మోహన్ పబ్లికేషన్స్ - కోటగుమ్మం, రాజమండ్రి



మె : చూపుతోనె హృదయమువీడ-ఝుమ్మనిపించేవెందుకు ॥2
డు : విరిసీ విరియని పరువము-మరులు గొలుపుతున్నందుకు ॥కలల॥
చ2)మె: సడి సవ్వడి వినిపించని-నడిరాతిరి ఏమన్నది ॥2
డు : జవరాలిని చెలికానిని-జంటగూడి రమ్మన్నది ॥2
మె : విరజాజులు పరమళించు-విరుల పానుపేమన్నది॥2
డు : అగుపించని ఆనందము-బిగికౌగిట కలదన్నది ॥2 ॥కలల॥

**శ్రీకృష్ణ సత్య (1971)** **గానం : ఎస్.జానకి**

**సంగీతం : పెండ్యాల నాగేశ్వరరావు** **రచన : డా॥ సి.నారాయణరెడ్డి**

పల్లవి: కలగంటి కలగంటినే-ఓ చెలియా ఓ మగువా ఓలలనా
కలగాని కలగంటినే ఏ ఏ ఏ-కలగంటి కలగంటినే
వచనం: ఏమయ్యిందమ్మా
అ.ప : కలలోని చోద్యములు ఏమని తెలుపుదునే ॥2
తెలుపా మరిసిగ్గాయెనే-వలపా మైపులకించెనే
ఏ...ఏ..కలగంటి-కలగంటినే...ఏ....
చ1) : అందాల శ్రీకృష్ణుడు-విందుగ ననుజేరి ఆ...ఆ...
అందాల శ్రీకృష్ణుడు విందుగ ననుజేరి
సుందరి లేలెమ్మని...ఆఁ...సందిట...ఆ...ఆ...
సందిట పొదవి నటుల....కలగంటి...కలగంటినే.... ॥కల॥
చ2) : మున్నెన్నడెరుగని సుఖలీలల-చెక్కిలి
నొక్కుచు మున్నెన్నడెరుగని సుఖలీలల
చెక్కిలి నొక్కుచు-చిన్నారీ ఈ....ఈ...ఈ....
చిన్నారీ...చేకొమ్మని...చిరుముద్రలు
వేసినటుల...కలగంటి...కలగంటినే.... ॥కల॥
చ3) : గోముగ ననుజూసి-మోము మోము ననుజేర్చి ॥2
భామరో ఆ...ఆ...ఆ....భామరో
రారమ్మని...ఏమేమో...అవ్వ...
ఏమేమో...అమ్మ..అమ్మ...ఏమేమో చేసినటుల... ॥కల॥

**బొబ్బిలి రాజా (1990)** **గానం : ఎస్.జానకి,బాలు,బృందం**

**సంగీతం : ఇళయరాజా** **రచన : సిరివెన్నెల**

బృందం: ఊ...ఊ...ఊ...చం...చక్...చం...చక్...చం..చం..
చం...చం..చం...చక్...చం....చం...
ప.డు : కన్యాకుమారి కనపడదాదారి కయ్యాలమారీ
పడతావేంజారి పాతాళం కనిపెట్టేలా ఆకాశం పనిబట్టేలా
ఊగకేమరి మతిలేని సుందరీ
బృం : జింగి...చక్..చా..జింగి..చక్..చా...చాక్..॥2

మె : గోపాలాబాలా ఆపర నీ గోల ఈ కైపు ఏలా
ఊపర ఉయ్యాల మైకంలో మయసభ చూడు
మహరాజా రాణాతోడు-సాగనీమరి-సరదాలగారడి
బృం : జింగి...చక్..చా..జింగి...చక్...చా...చాక్..॥2
చ1)మె: కొండలు గుట్టలు చిందులాడే తథిగిణతోం
డు : వాగులు వంకలు ఆగిచూసే కథ చెపుదాం
మె : తూనీగ రెక్కలెక్కుదాం సూరీడు పక్కనక్కుదాం...
డు : భూదేవి కొమ్ముమెతుకుదాం-బంగారు జింక నడుగుదాం
మె : చూడమ్మా ....హంగామా
డు : అడివంతా రంగేద్దాం-సాగించే వెరైటి ప్రోగ్రాం
కళ్ళవిందుగా పైత్యాల పండగ అహ...హ...
బృం : జింగి..చక్...చా...జింగి..చక్...చా...చాక్..॥2
చ2)డు: డేగతో ఈగలే ఫైటు చేసే చెడుగుడుతో
మె : చేపలే చెట్టుపై-పళ్ళుకోసే గడబిడలో
డు : నేలమ్మా తప్పతాగెనో ఏమూల తప్పిపోయెనో
మె : మేఘాల కొంగుపట్టుకో తూలేటి నడకనాపుకో
డు : ఓయమ్మో మాయమ్మో
మె : దిక్కుల్నే ఆటాడించే-చిక్కుల్లో గందరగోళం
ఒళ్ళు ఊగగా-ఎక్కిళ్ళు రేగగా
బృం : జింగి...చక్..చా...జింగి..చక్..చా..చాక్...॥2 ॥గోపాల॥

**ఆలాపన (1986)** **గానం : ఎస్.జానకి,బాలు**
**సంగీతం : ఇళయరాజా** **రచన : డా॥ సి.నారాయణరెడ్డి**

ప.డు : కలిసే...ప్రతిసంధ్యలో కలిగే పులకింతలతో
కలిసే...ప్రతిసంధ్యలో కలిగే పులకింతలో
నాట్యాలన్నీ కరగాలి - నీలో నేనే మిగలాలి
మె : కలిసే ప్రతిసంధ్యలో పలికే ప్రతి అందెలో
కలిసే ప్రతిసంధ్యలో పలికే ప్రతి అందెలో
చ1)డు: పొంగిపోదా సాగరాత్మ నింగికి మె : ఆ......॥2
చేరుకోదా చంద్రహృదయం నీటికి
సృష్టిలోన వుంది ఈ బంధమే అల్లుకుంది అంతటా అందమే
తొణికే బిడియం తొలగాలి-వణికే అధరం పిలవాలి ॥కలిసే॥
ఇ : ఆ.........
చ2)డు: మేనితోనే ఆగుతాయి ముద్రలు మె : ఆ.....॥2
గుండెదాక సాగుతాయి ముద్దులు
వింతతీపి కొంతగా పంచుకో వెన్నెలంత కళ్ళలో నింపుకో

www.mohanpublications.com

ఆధ్యాత్మిక జ్యోతిష,వాస్తు,వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములు
మోహన్ పబ్లికేషన్స్ - కోటగుమ్మం, రాజమండ్రి



బ్రతుకే జతగా పారాలి పరువం తీరం చేరాలి ఇ :ఆ.........
మె : కలిసే ప్రతిసందెలో పలికే ప్రతి అందెలో ॥2
నాట్యాలెన్నో ఎదగాలి నాలో నేనే మిగలాలి

**శ్రీసాయి మహిమ (2000)** **గానం : ఎస్.జానకి,బాలు,బృందం**
**సంగీతం : ఆదిత్య పౌడ్వాల్** **రచన : డా॥సి.నారాయణరెడ్డి**

ప.దు : కదిలింది..శ్రీసాయి పల్లకి...కరుణామయుని పూలపల్లకి
మె : కదిలింది...శ్రీసాయి పల్లకి...కరుణామయుని పూలపల్లకి
దు : అది శుభకారిణీ...ఆత్మవిహారిణి...ఆనంద పద సంచారిణి
మె : సాయిరామహరే...సాయికృష్ణహరే...జయసాయి సాయి హరేహరే...
బృం: సాయిరామహరే....సాయికృష్ణహరే...జయసాయి సాయి హరేహరే...
దు : సాయి రామహరే...సాయికృష్ణహరే...జయసాయి సాయి హరేహరే...
చ1)మె: సాయి పాదుకలు ఎదపై నిలిపి ॥2
సాగెను పల్లకి నేడు-పల్లకి వెంట చల్లగ కదిలే
బాబా పదములు చూడు ॥2 దు : ॥కదిలింది॥
దు : అటు తాళాలు ఇటు మేళాలు
ఆడే భక్త గణాలు-పల్లకి ఉత్సవం చూసినచాలు
పలుకును పాషాణాలు ఊc-పలుకును పాషాణాలు మె :కదిలింది
చ3)మె: ద్వారక దాటి తరలిన పల్లకి ॥2 చేరెను దాటి తరలిన పల్లకి
చేరెను చావడి ముందు-పరమశివునిలా
బాబా వేసెను చిందు-బాబా వేసెను చిందు
ఇ : కదిలింది శ్రీసాయి పల్లకి
బృం: సాయిరామహరే-సాయికృష్ణహరే
జయసాయి సాయి హరే హరే..
దు : (ఆలాపన) : సాయిరామా...సాయికృష్ణా...సాయిహరేహరే...

**జోడి (2000)** **గానం : ఎస్.జానకి,బాలు**
**సంగీతం : ఎ.ఆర్.రెహమాన్** **రచన : వేటూరి**

ప.మె : కదిలే కాలమే జీవితం మేఘం తెల్లకాగితం
రాశా నీకు ముందుగా మదిలో మాట తీయగా
చందురుడు సూరీడు వార్తాహరులంట
రేపవలు ఎప్పుడైనా లేఖలు నిన్నే చేరునోయి
దు : కదిలే కాలమే జీవితం మేఘం తెల్లకాగితం
రాశా నీకే ముందుగా మదిలోమాట తీయగా
చందురుడు సూరీడు వార్తాహరులంట
రేపవలు ఎపుడైనా....లేఖలు నిన్నే చేరునోయి... ॥కదిలే॥

www.mohanpublications.com

ఆధ్యాత్మిక జ్యోతిష,వాస్తు,వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములు
మోహన్ పబ్లికేషన్స్ - కోటగుమ్మం, రాజమండ్రి


చ1)మె: కవితలనే మాటలుగా కన్నులతో వ్రాసాను
మాటల్లో నింపుకున్నది నా ప్రాణాలయ్యా
దు : మగువా నీ లేఖలనే పూవులతో తెరిచానే
చేయిపడితే మెత్తని లేఖకు గాయం అయిపోదా ॥కదిలే॥
మె : ప్రేమనీ ఊహల్తో కరిగే పోతున్నా
వికసించే సిగ్గుల మొగ్గయి నిన్నే నేను ప్రేమిస్తున్నా ॥కదిలే॥
చ2)దు: చెలియా నీ అందియనై పాదాలను ముద్దాడనా
మరుమల్లియనై నువ్వు నిదురించేటప్పుడు సుగంధమైరానా
మె : నాకాలి అందియవు నాలోని ఊపిరివు
ప్రియుడా నువ్వు సుగంధమైతే...వసంతమైపోనా...
దు : జివ్వుమన్న ప్రాయం గమ్మునుంటుందా
ప్రాణాలు నీకర్పిస్తా పెదవులతేనె పంచేయవా ॥కదిలే॥

**పసివాడి ప్రాణం (1987)** **గానం : ఎస్.జానకి,బాలు,బృందం**
**సంగీతం : చక్రవర్తి** **రచన : వేటూరి**

ప.దు : కాశ్మీరులోయలో కన్యాకుమారిలో ఓ సందమామ
బృం: ఓ...సందమామ....
మె: కన్నె ఈడు మంచులో కరిగే సూరీడులో ఓ సందమామ
బృం: ఓ సందమామ
దు : పొగరాని కుంపటు రగిలించినావె
మె : పొగరెక్కి చలిగాడ్ని తగిలేసినాడే
దు : చమ్మా చక్కా చేతచిక్కా
మె : మంచమల్లె మారిపోయె మంచుకొండలు
దు : మంచిరోజు మార్చమంది మల్లె దండలు ॥కాశ్మీరు॥
చ1)దు: తేనేటి వాగుల్లో తెడ్డేసుకో పూలారాబోసేటి ఒడ్డందుకో
మె : శృంగార వీధుల్లో చిందేసుకో మందార బుగ్గల్ని చిదిమేసుకో
దు : సూరీడుతో ఈడు చలికాచుకో-ఒత్తారిపోయాకా పొదచేరుకో
మె : గుండెలోన పాగా గుట్టుగా వేసాకా
గుత్తమైనాసోకు నీదే కదా
దు : అరె తస్సా చెక్కా-ఆకువక్కా ఇచ్చుకోకముందె
ముట్టెతాంబూలము-పెళ్ళికాకముందె జరిగే పేరంటము ॥కాశ్మీరు॥
చ2)మె: సింధూర రాగాలు చిత్రించుకో-అందాలగంధాల హాయందుకో
దు : పన్నీటి తానాలు ఆడేసుకో పరువాలు నాకంటా ఆరేసుకో
మె : కాశ్మీర చిలకమ్మా కసి చూసుకో చిలకాపచ్చారైకా బిగిచూసుకో
దు : గూటి పడవల్లోనూ చాటుగా కలిసాకా నీటికైనా వేడిపుట్టాలిలే

ఆధ్యాత్మిక జ్యోతిష,వాస్తు,వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములు
మోహన్ పబ్లికేషన్స్ - కోటగుమ్మం, రాజమండ్రి



మె : పూతామొగ్గా లేతాబుగ్గా సొట్టబడ్డ చోట పెట్టు నీ ముద్దులు
హే సొంతమైన చోటులేవు ఏ హద్దులు... ॥కాశ్మీరు॥

**పదహారేళ్ళ వయసు (1978)** **గానం : ఎస్.జానకి,బాలు**
**సంగీతం : చక్రవర్తి** **రచన : వేటూరి**

ఆలా. డు : ఆ....ఆ...ఆ...ఆ...ఆ...ఆ...
ప.డు : కట్టుకథల సెప్పి నేను కవ్విస్తే నిన్ను నవ్విస్తే
బంగారు బాల పిచ్చుకా–మామల్లె నవ్వాల పకపక
మల్లీ మల్లీ నవ్వాల పకపక... ॥కట్టు॥
చ1) : వచనం : అనగనగనగా...ఒక అల్లరి పిల్లోడు
ఒకనాడా పిల్లాడ్ని సీమ కుట్టింది
పాట : సీమకుట్టి సిన్నోడు ఏడుస్తూంటే....
సీమా...సీమా...ఎందుకు నువు కుట్టావంటే ॥సీమ॥
పుట్టలో ఏలెడితే కుట్టనా...నేను కుట్టనా...
అంతాకుట్టనా...అన్నది..అది విన్న సిన్నోడు
కుయ్యోమని ఏడ్సాడు....అది విన్న సిన్నోడు
కుయ్యోమని ఏడ్సాడు...కుయ్యో...మొయ్యో...
కుయ్యో మొయ్యో...కుయ్యో మొయ్యో.... ॥కట్టు॥
చ2) : పల్నాటి పడుచుపిల్ల...ఆ...కోటిపల్లి రేవుదాటి
బంగారి మావ కోసం...గోంగూర సేనుకొస్తే...ఆc...
మె : ఆ....ఆ...ఆ....ఎన్నెలంటి నావోడు...సెందురుడా...
ఎంత దెబ్బతీశాడు సెందురూడా...బుగ్గమీద నావోడు
సెందురుడా...ముద్దరేసి పోయాడు...సెందురుడా...
పోయినోడు...పోకుండా...రాత్రి నా కల్లోకొచ్చాడు...
సిన్ననాటి ముచ్చటే సిలకపచ్చన...
ఒకనాటి మాటైనా నూరేళ్ల ముచ్చట...నూరేళ్ళముచ్చట...ఆ..
చ3)డు: నీలాటి రేవులో నీడల రాగం...సాకిరేవులో
ఉతుకుడుతాళం...నీలాటి రేవులో నీడల రాగం...
సాకిరేవులో ఉతుకుడుతాళం...దదరిన తా...
దదరినతా...ఆ...ఆ...తదరిన....తదరిన...
తదరిన...తదరిన...ఆ...ఆ....ఆ....

**రెండు రెళ్ళు ఆరు (1986)** **గానం : ఎస్.జానకి,బాలు**
**సంగీతం : రాజన్ - నాగేంద్ర** **రచన : వేటూరి**

ప.డు : కాస్తందుకో...దరఖాస్తందుకో ప్రేమదరఖాస్తుందుకో
ముద్దులతోనే ముద్దరవేసి–ప్రేయసి కౌగిలి అందుకో...

ఆధ్యాత్మిక జ్యోతిష,వాస్తు,వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములు
మోహన్ పబ్లికేషన్స్ - కోటగుమ్మం, రాజమండ్రి



మె : కాస్తందుకో..దరఖాస్తందుకో...భామ దరఖాస్తందుకో...
దగ్గరచేసి..దస్కతుచేసి..ప్రేయసి కౌగిలి అందుకో... ॥కాస్తం॥

చ1)దు: చిరుగాలి దరఖాస్తు-లేకుంటె కరిమబ్బు ॥2
మెరుపంత నవ్వులో...చినుకైన రాలునా..
మె : జడివాన దరఖాస్తు-పడకుంటే సెలయేరు ॥2
వరదల్లే పొంగునా కడలింక చేరునా
దు : శుభమస్తు అంటే దరఖాస్తు ॥కాస్తం॥

చ2)మె: చలిగాలి దరఖాస్తు తొలి ఈడు వినకుంటే ॥2
చెలిజంట చేరునా చెలిమల్లె మారునా
దు : నెలవంక దరఖాస్తు-లేకుంటే చెక్కెళ్ళు ॥2
ఎరుపెక్కి పోవునా-ఎన్నెళ్ళు పండునా
మె : దరిచేరి కూడా దరఖాస్తులేలా... ॥కాస్తం॥

**గులేబకావళి కథ (1962)** **గానం : ఎస్.జానకి,బృందం**
**సంగీతం : జోసఫ్-కృష్ణమూర్తి** **రచన : డా॥సి.నారాయణరెడ్డి**

ప.మె : కాలిగజ్జె కదలకముందె...కంగారై పోతారెందుకు
పాచికలను విసరకముందె...పరవశమై పోతారెందుకు
మా గజ్జెలు ఘల్లంటేనే...మీ గుండెలు ఝల్లంటాయి
మా అందం...మా చందం...మీ అందరి కాళ్ళకు బంధం
బృం : మీ ఆటలింక సాగవు మాముందు
దొరబాబులంతా బందీలిక ముందు

చ1) : కుచ్చుల తలపాగాచూసి-పచ్చలపిడి బాకునుచూసి
మెలి తిరిగిన మీసం చూసి-జడుసుకునేదానను కానోయి
మా చూపే గిలిగింత-మా రూపే పులకింత
మా చూపే మారూపే-మీ గుండెల చక్కిలిగింత
బృం : మీ ఆటలింక సాగవు మాముందు...
దొరబాబులంతా బందీలిక ముందు...

చ2) : నిరుపేదల నోళ్ళనుగొట్టి-నిలవుంచిన బంగరు మొహరీల్
పడతి పొందుకై ఘల్లనిపిస్తే-భ్రమసిపడే దానను కానోయి
పందానికి మేం పిలిచాము-పంతానికి మేం నిలిచాము
పందెంలో-పంతంలో-మిమ్మల్నందరినీ మేం గెలిచాం
బృం : మీ ఆటలింక సాగవు మాముందు
దొరబాబులంతా బందీలిక ముందు...

చ3) : వెకిలినవ్వులను ఒలికిస్తూ..వెర్రిమొర్రి చేష్టలు చేస్తూ
గుడ్లప్పకించి గుటకలువేస్తే...మీగోడు వినేదానను కానోయీ...

www.mohanpublications.com

ఆధ్యాత్మిక జ్యోతిష,వాస్తు,వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములు
మోహన్ పబ్లికేషన్స్ - కోటగుమ్మం, రాజమండ్రి



పందానికి మేం పిలిచాము...పంతానికి మేం నిలిచాము...
పందెంలో పంతంలో మిమ్మల్నందరినీ మేం గెలిచాం...

బృం : మీ ఆటలింక సాగవు మాముందు
దొరబాబులంతా బందీలిక ముందు..

**సితార (1984)** **గానం : ఎస్.జానకి,బాలు**

**సంగీతం : ఇళయరాజా** **రచన : వేటూరి**

ప.దు : కుకుకూ...కుకుకూ...
దు : కుకుకూ.... మె : కుకూ...
దు : కుకుకూ... మె : కుకూ....
దు : కోకిలరావె... మె : కుకుకుకు...
దు : రాణివాసము... మె : కుకు...
దు : నీకు ఎందుకో... మె : కుకు...
దు : రెక్కవిప్పుకో... మె : కుకు....
దు : చుక్కలందుకో... మె : కుకు....
దు : కుకుకూ...కుకుకూ...కోకిలరావే.....ఏ....ఏ...ఏ....

చ1మె: కూ... దు : రంగులలోకం పిలిచేవేళ
మె : కుకుకుకూ... దు : రాగం నీలో పలికేవేళ
దు : విరుల... మె : కుకూ...
దు : తెరలే... మె : కుకూ...
దు : తెరచిరావే... మె : కుకూకుకూ..
దు : బిడియం... మె : కుకూ...
దు : విడిచి... మె : కుకూ..
దు : నడచిరావే మె : కుకూకుకూ...
దు : నా పాటల తోటకిరావే...ఈ పల్లవి పల్లకిలో మె : కుకూకుకూ...
దు : స్వరమై రావె విరిపొదల ఎదలకు
మె : కుకూకుకూ.... ౹౹కుకుకూ౹౹

బృం : పిపిపిపి..పిపిపి....దుందుం....తతా.....దుందుం....తతా....

చ2)మె: కూ... దు : సూర్యుడు నిన్నే చూడాలంటా
మె : కుకుకుకుకూ... దు : రంగులు నీతో ఆడాలంటా
మె : కుకుకుకుకూ దు : బురుజు మె : కుకూ...
దు : బిరుదు మె : కుకూ దు : విడిచిరావె...
మె : కుకుకుకుకూ దు : గడప మె : కుకూ...
దు : తలుపు మె : కుకూ దు : దాటిరావె...
మె : కుకుకుకుకూ...

www.mohanpublications.com

ఆధ్యాత్మిక జ్యోతిష,వాస్తు,వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములు
మోహన్ పబ్లికేషన్స్ - కోటగుమ్మం, రాజమండ్రి



డు : నువు ఏలే రాజ్యం ఉంది ఆ నాలుగు దిక్కులలో
మె : కుకుకుకుకుకూ.....
డు : లయగా రావె...ప్రియ హృదయ జతులకు
మె : కుకుకుకుకుకుకూ... ॥కుకుకూ॥

**లక్ష్మీ కటాక్షం (1970)** **గానం : ఎస్.జానకి,ఘంటసాల**
**సంగీతం : కోదండపాణి** **రచన : కొసరాజు**

ప.డు : కిలకిల బుల్లెమ్మా ఒహో ...ఒహో...ఒహో...
కిల కిల బుల్లెమ్మా కిల్లాడి బుల్లెమ్మా....నీ
ఒంటిమీద చెయ్ ఎయ్యంగానే వులిక్కిపడతావే
మె : బడాయి మావయ్యో ఊహూ ఊహూ ఊహూ
బడాయి మావయ్యో అడావుడేందయ్యా
నువు పట్టపగలె నను పట్టుకొందవు...పరువు పోతదయ్యో
చ1)డు: నీబిత్తర సూపులు సూసీ–నీ నడకల వూపులు సూసీ
నా మనసు జిల్‌జిల్ మంటాదే.. సేతిలోన సిక్కినావు
బూకరించి పోలేవు–సిగ్గువదిలి రావే నాదానా ॥కిలకిల॥
చ2)మె: కన్నెపడుచు కంటబడితే–నమ్మికాస్త దగ్గరకొస్తే
మగవోళ్ళు సైగలు చేస్తారూ ఒళ్ళుపైన తెలుసుకోరు
ఎనకముందు సూసుకోరు ఎర్రెక్కి పైన బడతారూ ॥బడాయి॥
చ3)డు: మీసంగతి తెలుసునులేవే–ముందట్టా చెబుదురులేవే
నేనెరగని వాళ్ళాపోవే–ఎగిరి ఎగిరి పడతారూ
బిగువుకాస్త సూపుతారు–సల్లంగ దారికొస్తారూ...
మె : ఎవరూ.... డు : మీరూ
మె : అవ్వ! డు : అవ్వలేదు బువ్వలేదు రా
మె : నవ్వులాటకాదులే పోపో డు : రా....
మె : పో డు : రా....
మె : పో.....

**ఇద్దరు మొనగాళ్ళు (1967)** **గానం : ఎస్.జానకి,జేసుదాసు**
**సంగీతం : ఎస్.పి. కోదండపాణి** **రచన : దాశరథి, ఆరుద్ర, వీటూరి**

ప.మె : కొంగున కట్టేసుకోనా...ఓరాజా రాజా రాజా
గుండెల్లో దాచేసుకోనా–నినుగుండెల్లో దాచేసుకోనా
డు : జడలోన చుట్టేసుకోవే–ఓరాణీ రాణీ రాణీ
ఒడిలోన లాలించుకోవే–నను వడిలోన లాలించుకోవే
చ1)మె: పిలిచే కలమం నేనే–వలచే తుమ్మెద నీవే ॥2
డు : నే ఝుమ్మని వాలతాను మె : ఆహో...

www.mohanpublications.com

డు : కడుకమ్మగ నవ్వుతాను మె : ఒహో
డు : నే ఝుమ్మని వాలతాను కడుకమ్మగ నవ్వుతాను
ఇ : పరిమళమయ్యేది మనమే ...ఏ ఏ ఏ
పరిమళమయ్యేది మనమే... ॥జడ॥
చ2)మె: తీయని పండువు నీవే-వాలే చిలుకను నేనే
తీయని పండువు నీవే-వాలే చిలుకను నేనే...
డు : ననుకొసరుతు ఊరించేవు మె : అహో...
డు : నవరసముల తేలించేవు... మె : ఒహో...
ఇ : నడిరీతుల సోలేది మనమే...ఏఏ...ఏ...
పలు రీతుల సోలేది మనమే.... ॥కొంగున॥

**వసంతసేన (1967)** **గానం : ఎస్.జానకి,ఘంటసాల**
**సంగీతం : ఎస్.రాజేశ్వరరావు** **రచన : దాశరథి**

ప.డు : కొండలన్నీ వెతికేవు-కోనలన్నీ తిరిగేను
చెలియా సఖియా-నీకోసమే రావే వయ్యారీ
నావలపుమయూరి-నవ్వులు చిందించి
నడియించవే-నవ్వులు చిందించి నటియించవే...
మె : చెంతచేర రావోయి చింతతీర్చి పోవోయి
వయసూ సొగసూ నీకోసమే నేడే వసంతం
నామనసున విరిసే-కోయిల కొమ్మల్లో
కోయన్నది కోయిల కొమ్మల్లో కోయన్నది
చ1)డు: ఝుమ్మని రాగాలు పాడేను భ్రమరం
కమ్మని తేనెల నందించు కుసుమం
జలజల నాట్యాల ప్రవహించు నదులు
సాగరు కౌగిట చేరేను తుదకు... ॥చెంత॥
చ2)మె: నెలరాజు నేవేల పిలిచెనుకలువ-కలువకై జాబిలి కదిలి వచ్చేను
వలచిన చెలికాని తలచేను చెలియా
చెలియను మురిపించ చేరేను ప్రియుడు....
డు : నిజమైన అనురాగమదియే కదా
మె : ఆ...నిజమైన అనురాగ మిదియేకదా ॥చెంత॥
డు : ఓ సుందరీ...ఓ సుందరీ...ఓ ...సుందరీ

**స్వర్ణకమలం (1988)** **గానం : ఎస్.జానకి,బాలు**
**సంగీతం : ఇళయరాజా** **రచన : సిరివెన్నెల**

ప.డు : కొత్తగా రెక్కలొచ్చెనా...గూటిలోని గువ్వపిల్లకి
మెత్తగా రేకువిచ్చెనా..కొమ్మచాటునున్న కన్నెపిల్లకి
కొమ్మ చాటునున్న కన్నెగువ్వకి... ॥కొత్తగా॥

www.mohanpublications.com

చ1)డు : కొండదారి మార్చింది–కొండవాగుజోరు...
కులుకులెన్నొ నేర్చింది – కలికి ఏటినీరు
మె : అహహహ..అహహహహహ....అహహహహహ..ఆ...
డు : కొండదారి మార్చింది మె : కొండవాగు జోరు
డు : కులుకులెన్నో నేర్చింది మె : కలికి ఏటి నీరు....
డు : బండరాళ్ళ హోరుమారి...పంటచేల పాటలూరి
మె : అహ...బండరాళ్ళ హోరుమారి...పంటచేల పాటలూరి
డు : మేఘాల రాగాల మాగాణివూగేల
అందించి వేచింది కనువిందు చేసింది ॥కొత్తగా॥
చ2)మె: వెదురులోకి ఒదిగింది కుదురులేని గాలి
ఎగరలేక ఎగిరింది మధురగానకేళి
డు : అహహహహహ....అహహహహ...అహహహ..ఆ...
మె : వెదురులోకి ఒదిగింది కుదురులేనిగాలి
డు : ఎగరలేక ఎగిరింది మధురగానకేళి
భాషలోనె రాయలేని రాసలీల రేయితోనె
డు : యమునా తరంగాల కమనీయ శృంగార
కళలెన్నో చూపింది...కలలెన్నో రేపింది ॥కొత్తగా॥

**జెంటిల్‌మేన్ (1993)** **గానం : ఎస్.జానకి,బాలు,బృందం**
**సంగీతం : ఏ.ఆర్.రెహమాన్** **రచన : రాజశ్రీ**

బృందం: కొంటెగాడ్ని కట్టుకో – కొంగుకేసి చుట్టుకో
కోటివలెన్నెలున్నదాన–అందమంతా ఇచ్చుకో
అందినంత పుచ్చుకో–వాలుకళ్ళ పిల్లదాన
ఆలాపన: తీరాలి అచ్చట్లు సాగాలి ముచ్చట్లు
సిగ్గుల్లో జారిపోవాలి చీకట్లూ తీరాలి అచ్చట్లు
సాగాలి ముచ్చట్లు సిగ్గుల్లో జారిపోవాలి చీకట్లు ॥కొంటె॥
చ1)డు: అందర్నీ దోచే దొంగ నేనేలే–నాగుండె దోచుకున్న దొరసాని నీవేలే॥2
చిన్నారిమైనా చిన్నదానా నేగాలం వేశానంటే
పడితీరాలెవరైనా బంగారమంటి సింగారం నీవే
అందం సొంతమైతే లేనిదేదీ లేదే... ॥డు:కొంటె॥
చ2)మె: కొనచూపుతోనే వేశావు బాణం–రేపావు నాలోనిలువెల్లా దాహం ॥2
కోరగాని వాడితో మనువు మహాదూరం
ఈ మొనగాడే నా వాడైతే బతుకు బంగారం
చిగురాకు పరువం...సెగరేగే అందం
నీకు కానుకంట ప్రతిరోజూ పండగంట
ఇ : కొంటెగాడ్ని కట్టుకో కొంగుకేసి చుట్టుకో కోటి వన్నెలున్నదాన....

www.mohanpublications.com

ఆధ్యాత్మిక జ్యోతిష,వాస్తు,వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములు
మోహన్ పబ్లికేషన్స్ - కోటగుమ్మం, రాజమండ్రి



**ముందడుగు (1958)** గానం : ఎస్.జానకి,మాధవపెద్ది సత్యం
**సంగీతం : మాస్టర్ వేణు** రచన : కొసరాజు

ప.మె : కోడెకారూ చిన్నవాడా–వాడిపోని వన్నెకాడా
కోటలోన పాగావేశావా–చల్ పూవులరంగా
మాటతోనే మనసు దోచావా
డు : చింతపూల రైకదానా చిలిపి చూపుల చిన్నదానా
కోరికలతో కోటేకట్టావా–చల్ నవ్వులరాణి
దోరవలపుల దోచుకున్నావా
చ1)మె: చెట్టుమీద పిట్టవుంది...పిట్టనోట పిలుపువుంది
పిలుపు ఎవరికో తెలుసుకున్నావా
చల్పూవలరంగా తెలుసుకుంటే కలిసివుంటావా
డు : పిలుపువిన్నా తెలుసుకున్నా పిల్లదానా
నమ్ముకున్నా తెప్పలాగా తేలుతున్నానే
చల్ నవ్వులరాణీ నాకు జోడుగా నావ నడిపేవ ॥2 ॥కోడె॥
చ2)మె: నేల వదిలి నీరువదిలి నేను నువ్వును తలపుమాని
ఇద్దరొకటై ఎగిరిపోదామా చల్పూవల రంగా
గాలిదారుల తేలిపోదామా
డు : ఆడదాని మాటవింటే తేలిపోవడం తేలికంటే
తేల్చి తేల్చి ముంచుతారంట
చల్ నవ్వులరాణీ మునుగుతూంటే నవ్వుతారంట॥2

**బంగారు తిమ్మరాజు (1964)** గానం : ఎస్.జానకి,పి.బి.శ్రీనివాస్
**సంగీతం : ఎస్.పి.కోదండపాణి** రచన : వీటూరి

ప.మె : కోడెకారు చినవాడా–కొంటెచూపుల మొనగాడా
కోనలోనా వేటలాడే నేర్పు నీకుందా ఆహా...ఆహాహా....
డు : హేయ్ హేయ్ హే సోగకన్నుల దొరసాని
సోయగాల వనరాణి కోనలోన వేటలాడే
నేర్పు నాకుందే ఏ....ఏ....ఒహో ఓహోహో... ॥కోడె॥
చ1)మె: కొదమసింహం ఎదురుపడితే కూలవేసే బలముందా
కూతకూసే మాటువేసే సులువు నీకుందా
డు : చేయివేస్తే సింగమైనా చిలకలా చేజిక్కేను
కూతవేస్తే మాటవేస్తే కదిలివచ్చేను
జంటగా నావెంటరావే ఆహా...
మె : ఓహో..... డు : అహాహా ॥సోగ॥
చ2మె: మంచిగంం మల్లెపూలు–మనసుతీరగ తెస్తావా
కంటిలోన పాపలాగ కాచుకుంటావా

www.mohanpublications.com

ఆధ్యాత్మిక జ్యోతిష,వాస్తు,వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములు
మోహన్ పబ్లికేషన్స్ - కోటగుమ్మం, రాజమండ్రి



డు : వాడిపోని వలపుగంధం-పూలబంధం వేస్తానే
గుండెలోనా గూడుకట్టి కొలుచుకుంటానే
నమ్మవే ఓ చిన్నదానా ఆహా మె : ఓహో
ఇద్దరు: ఆహా ఆహోహో...కలసి మెలసి వుందామా
కథలు చెప్పుకుపోదామా ఊహలల్లే నవ్వుకుంటూ
ఎగిరిపోదామా...ఓహో ఓహోహో... ॥కలసి॥

**బంగారు పంజరం (1969)** **గానం : ఎస్.జానకి**

**సంగీతం : ఎస్.రాజేశ్వరరావు** **రచన : దేవులపల్లి**

పల్లవి: గట్టుకాడ ఎవరో! సెట్టుకాడ ఎవరో
నల్లకనుల నాగసొరము వూదేరు ఎవరో! ॥గట్టుకాడ॥
చ1) : పాటుపోటు సూసుకోని-ఏరుదాటి రావాలా
ముళ్ళు రాళ్ళు ఏరుకోని ముళ్ళతోవ నడవాలా
ఆగలేక రాసకొడక - సైగసేసే వెందుకు? సైగెందుకు
ఏటి గట్టుకాడ-మావి సెట్టునీడ ఎవరో...
హోయ్! నల్లకనుల నాగసొరము వూదేరు ఎవరో...ఎవరో ॥నల్ల॥
చ2) : పైరుగాలీ పడుసుపైట పడగలేసీ ఆడేను!
గుండెపైని గుళ్ళపేరు ఉండలేక వూగేను !
తోపుయెనక రాసకొడక - తొంగిసూసేవెందుకు
నీవెందుకు ? సైగెందుకు ?
ఏటి గట్టుకాడ - మావిసెట్టునీడ ఎవరో ...ఎవరో...
హోయ్ ! నల్లకనుల నాగసొరము వూదేరు ఎవరో ॥గట్టుకాడ॥

**రెండురెళ్ళ సీత (1983)** **గానం : ఎస్.జానకి,బాలు**

**సంగీతం : రమేష్‌నాయుడు** **రచన : వేటూరి సుందరరామ్మూర్తి**

ప.డు : కొబ్బరి నీళ్ళా జలకాలాడి మె :ఊఁ కోనసీమా కోకగట్టి
డు : ఊఁ పొద్దుటెండా తిలకాలెట్టిముద్దపసుపు
సందెలకొస్తావా..ముద్దుతీర్చే..సందటికొస్తావా
మె : కొబ్బరినీళ్ళా జలకాలాడి డు : ఊఁ
మె : కోనసీమా కోకగట్టి డు : ఊఁ
మె : పొద్దుటెండా తిలకాలెట్టి ముద్దుపసుపు
సందెల కొస్తావా ముద్దుతీర్చే సందిలి ఇస్తాలే....
చ1)మె: ఆకాశవీణల్లో నేను అనురాగమే పాడుకుంటా
డు : గోంగూర పచ్చట్లో నేను ఉల్లిపాయే నంచుకుంటా
నేనుల్లిపాయే నంచుకుంటా...
మె : ఆకాశ వీణల్లో నేను అనురాగమే పాడుకుంటా

www.mohanpublications.com

ఆధ్యాత్మిక జ్యోతిష,వాస్తు,వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములు
మోహన్ పబ్లికేషన్స్ - కోటగుమ్మం, రాజమండ్రి


డు : శృంగార వీధుల్లో నేను రసనాట్యమే ఆడుకుంటా
ప్రేమ రసనాట్యమే ఆడుకుంటా
మె : మాటివ్వు నాకు మనసిచ్చుకుంటా
డు : వదిలేస్తే వంకాయ వండించుకుంటా ఐయామ్‌సారీ
వంకాయ వంటి కూరయు
పంకజముఖి సీతవంటి భార్యమణియు అన్నారు కదండి
అందుకే అలా పాడానన్నమాట....
మె : ఓహో....... ॥కొబ్బరి॥
చ2)మె: అమ్మవారి ఎదుట నేను నీ కుంకమేదిద్దుకుంటా
నీకోసమే కాచుకుంటా..
డు : అమ్మతో చెప్పి నేను అప్పచ్చులే తెచ్చుకుంటా
మె : అమ్మవారి ఎదుట నేను నీకుంకమే దిద్దుకుంటా
నీ కోసమే కాచుకుంటా..
డు : అసుర సంధ్యవేళ నేను ఆలయంలో వేచివుంటా
నీ హారతే అందుకుంటా మాగాయలోన పెరుగేసుకుంటా
మె : వదిలేస్తే నాదారి నేచూసుకుంటా...
డు : మాగాయి మహాపచ్చడి... పెరుగేస్తే మహత్తరి
అదివేస్తే అడ్డవిస్తరి మా నిన్యామహాసుందరి...
అన్నారు కదండీ...అందుకే అలా పాడానన్నమాట... ॥కొబ్బరి॥

**కలిమిలేములు (1962)** **గానం : ఎస్.జానకి,ఘంటసాల**
**సంగీతం : అశ్వత్థామ** **రచన : మల్లాది రామకృష్ణశాస్త్రి**

ప.డు : గాలిలో తేలే పూలడోలలో పన్నీరు జల్లే వెన్నెల ఈవ
కన్నుల కలకల ఏమో
మె : చినినాటి ఆనందసీమలో అలనాటి ఆనందసీమలో
అదే చెలిమిగ విహరించేమని అనుకున్న కన్నెకలలే ॥చిననాటి॥
చ1డు : గాలిలో అలలు అలలుగా అల్లారుగ గానమేలే కనకవీణ
నగుమోమున తళతళ ఏమో ॥చిననాటి॥
చ2మె : అలనాటి కలలవేడుకలే – మనసైనవాని చేరువచేయ మోదములో
ఆదమరచే పరవశమే ॥చిననాటి॥
చ3డు : గగనాన వెలిగే రేరాజు – చెంగల్వకు కలకాలము చేరువె
మె : ఆ పలుకే నిజమై ఆ మనసే తనదై
కన్నెవలపు మాయని పున్నమి వెలుగాయే ॥చిననాటి॥

www.mohanpublications.com

ఆధ్యాత్మిక జ్యోతిష,వాస్తు,వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములు
మోహన్ పబ్లికేషన్స్ - కోటగుమ్మం, రాజమండ్రి


**ఇది కథకాదు (1979)** **గానం : ఎస్.జానకి,బృందం**
**సంగీతం : ఎమ్.ఎస్.విశ్వనాథ్** **రచన : ఆచార్య ఆత్రేయ**

బృందం: ఆ.....ఆ.......ఆ......
ప.మె : గాలి కదుపులేదు కడలి కంతలేదు 2
గంగవెల్లువ కమండలంలో ఇమిడేదేనా
ఉరికే మనసుకు గిరిగీస్తే అది ఆడేదేనా... ॥గాలి॥
బృం: ఆ....ఆ....ఆ....పనిస....సనిసనిసనిస నిసని.....
మె : ఆ......ఆ....ఆ.....ఆ.......
చ1) : ఆ నింగిలో మబ్బునై...పాడనా పాటలు ఎన్నో
ఈ నేలప నెమలినై ఆడనా ఆటలు ఎన్నో
తుళ్ళి తుళ్ళి గంతులువేసే లేడికెన్ని కట్టుబాట్లు
మళ్ళి మళ్ళి వసంతమొస్తే మల్లెకేల ఆకుచాటు ॥గాలి॥
చ2) : ఓ...తెమ్మెరా ఊపవే...ఊహల ఊయల నన్ను...
ఓ...మల్లికా ఇవ్వవే నవ్వుల మాలిక నాకు...
తల్లి మళ్ళి తరుణయ్యింది-పువ్వుపూసి మొగ్గయ్యింది
గుడిని విడిచి వేరొక గుడిలో ప్రమిదనైతె తప్పేముంది ॥గాలి॥
బృం: ఆ......ఆ.......ఆ......ఆ........

**బాలమిత్రుల కథ (విషాదగీతం)** **గానం : ఎస్.జానకి,**
**సంగీతం : సత్యం** **రచన : డా॥సి.నారాయణరెడ్డి**

పల్లవి: గున్నమామిడీ కొమ్మమీద గూళ్ళు రెండుండేవి ॥2
ఒక గూటిలోన చిలకుండేది-ఒకగూటిలోన కోయిలుండేది ॥గున్న॥
చ1) : తీగలాగ అల్లిన చెలిమి-తెగుతుందని దిగులుపడి
కొమ్మవిడిన ఆ జంట-కొత్తగూడు చేరింది
ఒక్కనాడు రామచిలక-ఉక్కుదేగ నీడకు జడిసి
కోయిలతో చెప్పలేక-గూడు విడిచి పోయింది
జోడు చెదిరిపోయింది ॥గున్న॥
చ2) : చిన్ని చిలక ఏదనీ - కన్నతల్లి అడిగితే
కోయిలేమి బదులిస్తుంది - కుమిలి కుమిలి ఏడుస్తుంది
కోనకోనలో తిరిగి-కొమ్మ కొమ్మను అడిగీ
కొదమ చిలక కానరాకుంటే
కోయిలగతి ఏమవుతుంది - గుండెపగిలి చస్తుంది ॥గున్న॥

**బాలమిత్రుల కథ (1973)** **గానం : ఎస్.జానకి,**
**సంగీతం : సత్యం** **రచన : డా॥సి.నారాయణరెడ్డి**

పల్లవి: గున్నమామిడీ కొమ్మమీద గూళ్ళురెండున్నాయి
ఒక గూటిలోన రామచిలకుంది

www.mohanpublications.com

ఒక గూటిలోన కోయిలుంది ॥గున్న॥
చ1) : చిలకేమో పచ్చనిది – కోయిలేమో నల్లనిది
ఐనా ఒక మనసేదో ఆ రెంటిని కలిపింది
పొద్దున చిలకను చూడందే – ముద్దు
ముద్దుగ ముచ్చట లాడందే
చిగురులు ముట్టదు చిన్నారి కోయిల
చిలక ఊగదు కొమ్మ ఊయల ॥గున్న॥
చ2) : ఒక పలుకే పలుకుతాయి–ఒక జట్టుగ తిరుగుతాయి
ఎండైనా వానైనా ఏకంగా ఎగురుతాయి
రంగూరూపు వేరైనా–జాతీ రీతీఏదైనా ॥2
చిలకా కోయిల చేసిన చెలిమి
ముందు తరాలకు తరగని కలిమి ॥గున్న॥

**మనుషుల్లో దేవుడు (1974)** **గానం : ఎస్.జానకి,**
**సంగీతం : ఎస్. హనుమంతరావు** **రచన : దాశరథి**

పల్లవి: గోపాల నను పాలింపరావా బృందావనిలో వేచితిరారా ॥గోపాల॥
చ1) : పొన్నలనీడ వెన్నెలవాడ–నిన్నే వెదికె నీ రాధనురా
మురళీలోలా మోహనబాలా–జాలము నీకేల కేళీవిలోలా ॥గోపాల॥
చ2) : పిల్లనగ్రోవి మెల్లగ వూది – అల్లరిచేసే నల్లని స్వామీ
వినపడుటేనా కనపడరావా–నీ రాగసుధలందు తేలించరారా॥గోపాల॥
చ3) : గలగలలాడే యమునానదిలో–ఊయలలూగే పూలనావలో
కాలముమరచీ లోకమువిడిచీ–నీ దివ్యచరణాలనివశించనీరా॥గోపాల॥

**ప్రేమించు పెళ్ళాడు (1985)** **గానం : ఎస్.జానకి,బాలు,బృందం**
**సంగీతం : ఇళయరాజా** **రచన : వేటూరి**

బృందం: లలల...లలల....లలల.....లలల......
ప.మె : గోపెమ్మ చేతిలో గోరుముద్ద డు : ఊహూ
రాధమ్మ చేతిలో వెన్నముద్ద డు : ఊహూ
ముద్దు కావాలా... డు : ఊహూ
ముద్ద కావాలా... డు : ఆహోహో
ఆవిందా ఈవిందా నాముద్దు గోవింద
గోపెమ్మ చేతిలో గోరుముద్ద రాధమ్మచేతిలో వెన్నముద్ద
చ1)డు: రాగాల రాసలీలలు... మె : అలు..అరు..ఇణి..
రాగాలయిన రాధగోలలు.. మె : అలు..అరు..ఇణి..
రాధా...ఆ...ఆ...ఆ...ఆ...ఆ – రాధా బాధితుడ్నిలే...ప్రేమారాధాతుడ్నిలే..
మె : ఆ...ఆ...ఆ...జారుపైట లాగ నేలరా.... డు : ఆ...ఆ...
ఆరుబైటలల్లరేలరా డు : ఆ...ఆ..

www.mohanpublications.com

ఆధ్యాత్మిక జ్యోతిష,వాస్తు,వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములు
మోహన్ పబ్లికేషన్స్ - కోటగుమ్మం, రాజమండ్రి


ముద్దు బేరమాడకుండా ముద్దులింకా మింగనా ॥గోపెమ్మ॥
చ2)మె: ఆ...ఆ...ఊ...ఊ...ఊ.... వెలిగించాలి నవ్వు గువ్వలు
డు : అలా అలా అహహహహ వినిపించాలి మల్లె పువ్వులు
డు : ఇలా...ఇలా...ఇలా.. రాధా...ఆ...ఆ...చూపేలేక శోభనం
మాటే తీపి లాంఛనం
డు : ఆ...వాలు కళ్ళ ఉచ్చులేసినా మె : ఆ...ఆ...
కౌగిలింత ఖైతు చేసినా మె : ఆ...ఆ...
ముద్దుమాత్ర మిచ్చుకుంటే ముద్దాయల్లే వుండనా ॥గోపెమ్మ॥

**దేవాంతకుడు (1960)** **గానం : ఎస్.జానకి,పి.బి.శ్రీనివాస్**
**సంగీతం : అశ్వత్థామ** **రచన : ఆరుద్ర**

పల్లవి: గో–గో–గో–గో–గోంగూర – జై– జై–జై–జై–ఆంధ్రా
గోంగూర జై ఆంధ్రా – కోరుకో కోరుకో మనసారా ఓ మనసారా
చ1)మె: ఘాటు ఘాటు ఎర్రమిరపకాయలు
కమ్మనైన వెల్లుల్లి పాయలు పిసరంత ఇంగువ – పేరిన నెయ్యి
డు : కలిపి కొట్టు – కలిపికొట్టు – కావేటి రంగా
చ2)మె: తనివితీర అన్నంతో కలుపు – దానిముందు అమృతం దిగదిడుపు
తినరా గోంగూర యిది తెలిసి
డు : తిన్నవాడు సాటిలేని ఉక్కు మనిషి ॥గోంగూర॥

**సప్తపది (1981)** **గానం : ఎస్.జానకి,బాలు**
**సంగీతం : కె.వి.మహదేవన్** **రచన : వేటూరి సుందరరామ్మూర్తి**

ప.మె : గోవుల్లు తెల్లన–గోపయ్య నల్లన
గోధూళి ఎర్రన–ఎందువలన హెయ్
గోధూళి ఎర్రన ఎందువలన.... ॥గోవుల్లు॥
చ1)డు: తెల్లావు కడుపుల్లో కర్రావులుండవా–కర్రావు కడుపున ఎర్రావు పుట్టదా
మె : తెల్లావు కడుపుల్లో కర్రావులుండవా
కర్రావు కడుపున ఎర్రావు పుట్టదా...
డు : గోపయ్య ఆడున్న–గోపెమ్మ ఈడున్న
గోధూళి కుంకుమై–గోపెమ్మ కంటదా
ఈ పొద్దుపొడిచేనా – ఈపొద్దు గడిచేనా
మె : ఎందువలనా అంటే–అందువలనా
డు : ఎందువలనా అంటే – దైవఘటన ॥గోవుల్లు॥
చ2)డు: పిల్లనగ్రోవికి నిలువెల్ల గాయాలు
అల్లన మోవికి తాకితే గేయాలు...
మె : పిల్లన గ్రోవికినిలువెల్ల గాయాలు–అల్లన మోవికి తాకితే గేయాలు

డు : ఈ మురళి మూగైనా–ఆ పెదవి మోడైనా
ఆ గుండె గొంతులో – ఈ పాట నిండదా
మె : ఈ కడిమి పూసేనా – ఆ కలిమి చూసేనా
ఎందువలన అంటే అందువలన
డు : ఎందువలన అంటే – దైవఘటన ॥గోవుల్లు॥

**శ్రీకృష్ణ సత్య (1971)** **గానం : ఎస్.జానకి,**
**సంగీతం : పెండ్యాల నాగేశ్వరరావు** **రచన : డా॥సి.నారాయణరెడ్డి**

ఆలాపన : ఓ.........
పల్లవి: గోపీ మునిజన హృదయ విహారీ ॥2
గోవర్ధనగిరి ధారీ హరే...గోవర్ధన గిరిధారీ...
హరే....గోవర్ధన గిరిధారీ...
అ.ప.: సర్వవేదముల సారము నీవే...ఏ...ఏ...
సర్వవేదముల సారము నీవే...
జప తపంబులరూపము నీవే..
పరమపదమునకు మార్గము నీవే...
భవబంధ విమోచన మూలము నీవే... ॥గోవర్ధన॥
చరణం: ఏనాడు ధర్మముగతి తప్పునో...
ఆనాడే నీవవతరింతువూ...ఏనాడు
ధర్మము గతి తప్పుకో....ఆనాడే...నీ ....వవతరింతువు...
దుష్టశిక్షణ....శిష్టరక్షణ....దుష్టశిక్షణా
శిష్టరక్షణా....పరమావధియైన ....పరమాత్మా... ॥గోవర్ధన॥
అ.సాకీ: గోవర్ధనగిరి ధారీ...గోవర్ధనగిరి ధారీ ॥2

**మయూరి (1985)** **గానం : ఎస్.జానకి,**
**సంగీతం : ఎస్.పి.బాలసుబ్రహ్మణ్యం** **రచన : వేటూరి**

పల్లవి: గౌరీ శంకర శృంగం – నరనారీ సంగమ రంగం
ఇది నటనకు సోపానం – కళలకు కళ్యాణం ॥గౌరీ॥
చ1) : పాదపూజకై మందరామైనా నాద మధువుతో మంజీరమాయె
దేవతార్చనకు ఏ కీర్తనైనా – జీవితాంతమీ రసనర్తనాయె
వాఙ్మయమే వచనం ఆంగికమే భువనం ॥2
ఆకాశాలలో తారలన్ని ఆహార్యాలుగ అందుకుంటూ
కైలాసాల శిఖరాగ్రాలందు కైవల్యాలు చవిచూసే వేళలో ॥గౌరీ॥
చ2) : పడమటెండల పారాణితూలె – సంధ్యారాగాలతో ఊసులాడె
కొలనులు నిదరోవు కార్తీకవేళ – కలువలలో తేనె గిలిగింతలాయె
సకల కళాశిఖరం నర్తనమే మధురం ॥2

www.mohanpublications.com

ఆధ్యాత్మిక జ్యోతిష,వాస్తు,వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములు
మోహన్ పబ్లికేషన్స్ - కోటగుమ్మం, రాజమండ్రి



కాశ్మీరాలలో పూలగంధం కేధారాలో సస్యగీతం
శివలాస్యాల శృంగారాలెన్నో అంగాంగాల విరబూసేవేళలో ॥గౌరీ॥

**ఖైదీ నెం. 786 (1988)** **గానం : ఎస్.జానకి,బాలు**
**సంగీతం : కోటి** **రచన : వేటూరి**

ప.డు : గువ్వా గోరింకతో ఆడిందిలే బొమ్మలాట
మె : నిండు నా గుండెలో మోగిందిలే వీణపాట
డు : ఆడుకోవాల గువ్వలాగ పాడుకుంటాను నీ జంట గోరింకనై ॥గువ్వా॥
చ1)డు: జోడుకోసం గోడదూకే వయసిది తెలుసుకో అమ్మాయిగారూ
మె : అయ్యోపాపం అంతతాపం తగదులే తమరికి అబ్బాయిగారూ
డు : ఆత్రమూ...ఆరాటమూ...చిందే వ్యామోహం
మె: ఊర్పులో..నిట్టూర్పులో...అంతా నీధ్యానం
డు : కోరుకున్నానని ఆట పట్టించకూ
మె : చేరుకున్నానని నన్ను దోచెయ్యకూ
డు : చుట్టుకుంటాను సుడిగాలికి గువ్వా... మె : హా
డు : గోరింకతో మె : హా
డు : ఆడిందిలే బొమ్మలాట మె : నిండు
డు : హా మె : నాగుండెలో
డు : హా మె : మోగిందిలే వీణపాట
చ2)మె: కొండనాగు తోడుచేరే నాగిని బుసలలో వచ్చే సంగీతం
డు : సందెకాడ అందగత్తె పొందులో ఉందిలే ఎంతో సంతోషం
మె : పూవులో మకరందము ఉందీ నీకోసం
డు : తీర్చుకో ఆ దాహము వలపే జలపాతం
మె : కొంచెమాగాలిలే కోర్కెతీరేందుకు
డు : దూరముంటానులే దగ్గరయ్యేందుకు
మె : దాచి పెడతాను నా సర్వము ॥గువ్వా॥

**నీరాజనం (1989)** **గానం : ఎస్.జానకి,**
**సంగీతం : ఒ.పి.నయ్యర్** **రచన : డా॥సి.నారాయణరెడ్డి**

పల్లవి: ఘల్లు ఘల్లున గుండెఝల్లున-పిల్ల ఈడు తుళ్ళిపడ్డది
మనసుతీరగ మాటలాడుగ-మౌనం ఎందుకన్నది ॥ఘల్లు॥
చ1) : క్షణమాగక తనువూగెను – ఈసంధ్యాసమీరాలలో
అనురాగమే తలవూపెను-నీలాకాశతీరాలలో॥క్షణ॥ ॥ఘల్లు॥
చ2) : కలగీతమై పులకించెను –నవకళ్యాణ నాదస్వరం
కధకానిది తుదిలేనిది – మనహృదయాలనీరాజనం॥కల॥ ॥ఘల్లు॥

www.mohanpublications.com

ఆధ్యాత్మిక జ్యోతిష,వాస్తు,వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములు
మోహన్ పబ్లికేషన్స్ - కోటగుమ్మం, రాజమండ్రి



**మంచి-చెడు (1963)** **గానం : ఎస్.జానకి,బాలు**
**సంగీతం : విశ్వనాథం-రామ్మూర్తి** **రచన : ఆచార్య ఆత్రేయ**

పల్లవి: ఘల్ ఘల్ ఘల్లని మోగాలీ గలగల లాడుచు సాగాలీ
చక చక కోడెలు వురకాలీ సందెకు ముందే చేరాలి ॥ఘల్॥

చ1) : దారిన నన్ను ఆపాడు-దాచినదిమ్మని అడిగాడు
కన్నియదాచిన సొమ్మనుచు-కన్నులనున్నది యిచ్చాను ॥ఘల్॥

చ2) : అతడే దొంగని తలిచాను-అతనిని నేనే దోచాను
అనుభవంలేని కన్నియను-అంతాదోచుట మరిచాను ॥ఘల్॥

చ3) : అతనిని నేడే బంధిస్తా-ఆ జన్మాంతరం చెరవేస్తా
వివరాలడుగను వీల్లేదు-విడుదల చేసేపని లేదు ॥ఘల్॥

**జననీ జన్మభూమి (1981)** **గానం : ఎస్.జానకి,**
**సంగీతం : కె.వి.మహదేవన్** **రచన : వేటూరి**

ప.డు : ఘల్లుఘల్లున కాళ్ళగజ్జెలందెలు మ్రోగ
కలహంస నడకల కలికి-ఎక్కడికే

మె : జటలోన గంగను ధరించి యున్నట్టి
జగమునేలే సాంబశివుని-సన్నిధికే ॥ఘల్లు॥

చ1)డు: కంటిసూపు చెలుములంట – కాలుపెడితే కలుములంట
చీరకడితేనేమో సిరులంట – చిగురాకు పాదాల కలికి...ఎక్కడికే...

మె : ఆవింట నూరేళ్ళ పేరంట మాడంగ
శ్రీశైలవాసా నీ శరణం – సన్నిధికే ॥ఘల్లు॥

చ2)డు: వీనులా విందులంట – నేను నీ శ్రీపదములంట
బ్రతుకు నిండానీ పసుపు కుంకుమనంట
దేవికాటుక కన్నులంట తేలిపోయే కనులజంట
శ్రీశైలవాసా నీ శరణం...సన్నిధికే...

మె : శృంగార మందార మకరంద మానంద
భ్రమరాంబికాదేవి పాదసన్నిధికే... ॥ఘల్లు॥

**పవిత్ర హృదయాలు (1971)** **గానం : ఎస్.జానకి,ఘంటసాల,బృందం**
**సంగీతం : టి.చలపతిరావు** **రచన : డా॥సి.నారాయణరెడ్డి**

ప.మె : చిరునవ్వుల చినవాడే-పరువంలో వున్నాడే
నా మనసే దోచాడే-ఏమేమో చేశాడే బృం:ఏం చేశాడే

మె : అదే చెప్పలేనే అదే చెప్పలేనే అదే చెప్పలేనే
అదే చెప్ప లేనే...అందగాడే అందనివాడే..
అందగాడే...అందనివాడే...

www.mohanpublications.com

ఆధ్యాత్మిక జ్యోతిష,వాస్తు,వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములు
మోహన్ పబ్లికేషన్స్ - కోటగుమ్మం, రాజమండ్రి


చ1)మె: నను చూసి నవ్వేసి నాచెంతకు చేరాడే
ప్రియమైన చినదానా–నీ పేరేమన్నాడే
డు : నీలవేణివన్నాడే బృం : ఓహో
డు : పూలబాణమన్నాడే బృం :ఆహో
డు : నీలవేణి వన్నాడే–పూలబాణమన్నాడే
వెన్నముద్దవన్నాడే–చిన్నముద్దు ఇమ్మన్నాడే ॥అదే॥

చ2)డు: ఓ బేలా...సిగ్గేలా...అని చెంపలు నిమిరాడే
నా గానం...నా ప్రాణం...నీవేనన్నాడే
మె : ప్రాణసఖీ అన్నాడే.. బృం : ఆహో
మె : చంద్రముఖీ అన్నాడే... బృం : ఓహో
మె : ప్రాణసఖీ అన్నాడే–చంద్రముఖీ అన్నాడే
నా దేవతవన్నాడే–నన్ను అల్లుకున్నాడే బృం:ఇంకేం చేశాడే
మె : అదే చెప్పలేనే .... అదే చెప్పలేనే
అందగాడే .... అందనివాడే....

**మనుషుల్లో దేవుడు (1974)** **గానం : ఎస్.జానకి,**
**సంగీతం : ఎస్. హనుమంతరావు** **రచన : డా॥సి.నారాయణరెడ్డి**

పల్లవి: చల్లని స్వామివి...చల్లని స్వామివి చీకటి బ్రతుకున
నీవూ...నావెలుగైనావూ నీలోనె చూశాను ఆ దేవుని
నీలోనె చూశాను ఆ దేవుని ॥చల్లని॥
వాణిశ్రీకి (విషాదం): నా బ్రతుకే ...బలియై..కలలే మిగిలే....
మనసే కుమిలే...నా బ్రతుకే..బలియై మనసే కుమిలే కలలే మిగిలే...
చ1) : మనువుకు నోచని – మమతలు తెలియని
మగవను వలచావు– మనిషిని చేశావు మనువుకు
నోచని–మమతలు తెలియని మగువను వలచావు
మనిషిని చేశావు – ఏనాడు నోచిన
నోముల ఫలమో–ఈనాడు నీదాననైనానులే...
స్వామీ ఈనాడు నీదాననైనానులే... ॥చల్లని॥
చ2) : వాణిశ్రీకి (విషాదం) : నా ఆశలన్నీ అడియాసలేనా
నా ఆశలన్నీ అడియాసలేనా–నేటితో బ్రతుకంత
పెను చీకటేనా–నా ఆశలన్నీ అడియాసలేనా
నేటితో బ్రతుకంత పెనుచీకటేనా అందిన స్వర్గాలు
చేజారిపోయె...నాబ్రతుకే...బలియై...కలలే మిగిలే...
మనసే కుమిలే ..మనసే కుమిలే....మనసే కుమిలే...

www.mohanpublications.com

ఆధ్యాత్మిక జ్యోతిష,వాస్తు,వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములు
మోహన్ పబ్లికేషన్స్ - కోటగుమ్మం, రాజమండ్రి


**భక్త అంబరీష (1959)** **గానం : ఎస్.జానకి,ఘంటసాల**
**సంగీతం : ఎల్. మల్లేశ్వరరావు** **రచన : ఆరుద్ర**

సాకీ : ప్రభో శ్రీహరీ.......
పల్లవి: చూపుమా నీదయా కురిపించుమా వానలే
ఇదే భూదేవి రోదించె అదె జీవాలు ఘోషించె
సిరిపండు సీమ మారె బీడుగా
కురిపించు మా వానలే చూపుమా నీ దయా
మొరలే వినవా దేవా - శ్రీహరీ ॥2
నారాయణా హరినారాయణా ఇటుకోపమేల లోకకారణా॥నారాయణా॥
చ1) : ఆలించి పాలించగా నిఖిలాధార మీవేగా ॥2
కురిపించుమా వానలే చూపుమా నీదయా
శోధించకు-ఇక బాధించకు పలుకాటకాల తాళజాలమే ॥2
చ2) : క్షామాలు వారించుమా-మము క్షమియించి వర్షించుమా ॥2
కురిపించుమా వానలే చూపుమా నీ దయా
మొరలే వినవా దేవా శ్రీహరీ దేవా ...దేవా..దేవా.. ॥2

**స్వయంకృషి (1987)** **గానం : ఎస్.జానకి,**
**సంగీతం : ఇళయరాజా** **రచన : వేటూరి**

పల్లవి: చిన్నిచిన్ని కోరికలడగ-శ్రీనివాసుడు నన్నడగా ఆ...ఆ...
అన్నులమిన్న అలమేల్మంగై-ఆతని సన్నిధి కొలువుంటా..
చ1) : ఎరిగిన మనసుకుఎరలేలే-ఏలిక సెలవిక శరణలే ॥2
ఎవరికి తెలియని కథలివిలే-ఎవరికితెలియని
కథలివిలే - ఎవరోచెప్పగా - ఇక ఏలే ॥చిన్ని॥
చ2) : నెలత తలపులే నలుగులుగా కలికి కనులతో జలకాలూ ॥2
సందిట నేసిన చెలువములే సుందరమూర్తికి
చేలములే ఆ...ఆ...ఆ... ॥చిన్ని॥
చ3) : కలల ఒరుపులే కస్తూరిగా వలపు వందనపు తిలకాలు
వలపు వందన తిలకాలు కలల ఒరుపులే కస్తూరిగా
వలపు వందనపు తిలకాలు-అంకము చేరినా పొంకాలే
అంకము చేరినా పొంకాలే-శ్రీ వేంకటపతికిక దీవికలై ॥చిన్ని॥

**అభినందన (1988)** **గానం : ఎస్.జానకి,బృందం**
**సంగీతం : ఇళయరాజా** **రచన : వేటూరి**

ప.మె : ఊ...ఊ...ఊ..చుక్కలాంటి అమ్మాయి
చక్కనైన అబ్బాయి...ఇద్దరొద్దికయ్యారు...
ముద్దుముద్దుగున్నారు.... ॥చుక్క॥

ఆధ్యాత్మిక జ్యోతిష,వాస్తు,వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములు
మోహన్ పబ్లికేషన్స్ - కోటగుమ్మం, రాజమండ్రి



చ1)మె: ఈ పిల్లకు మనసైంది – ఆ కళ్ళకు తెలిసింది
ఆ పిల్లాడు వలచింది – ఈ బుగ్గకు సిగ్గైంది
కళ్యాణం వైభోగం నేడో రేపో – ఖాయం అన్నాడూ మేళాలు తాళాలూ
బాణాసంచా కలలే కన్నాడూ పిల్లలు : పెళ్ళికి మాకేం ఇస్తారూ
మె : కొత్తబట్టలు కుట్టిస్తారు...గుఱ్ఱంసాటు ఎక్కిస్తారు
ఊరంతా ఊరేగిస్తారు... ॥చుక్క॥

**సర్కార్ ఎక్స్‌ప్రెస్ (1968)** **గానం : ఎస్.జానకి,పి.బి.శ్రీనివాస్**
**సంగీతం : సత్యం** **రచన : దాశరథి**

ప.డు : చెలికనులే కలువలనీ...వెన్నెలకే అవి నెలవులనీ
కవులన్నది నిజమే – కల్పనలు కావు సుమా
మె : వలచినవే మనసులనీ – వయసునకే అవి సొగసులనీ
కవులన్నది నిజమే – కల్పనలు కావు సుమా
చ1)డు : నల్లని కురులే మబ్బులనీ – అవి మల్లెల జల్లులు
కురియుననీ ఆ జల్లులలో – ఆ ఘుమఘుమలో
అనురాగాలే విరబూయుననీ–కవులన్నది నిజమే
కల్పనలు కావు సుమా–కల్పనలు కావు సుమా ॥వలచి॥
చ2)మె: నింగిన వెలిగే నెలరేడు–కోనేటి కలువకు చెలుకాడు
నిరుపేదైనా–మహారాజైనా–అనురాగంతో
ఒకటౌదురనీ–కవులన్నది నిజమే
కల్పనలు కావుసుమా కల్పనలు కావుసుమా ॥చెలి॥

**రాక్షసుడు (1986)** **గానం : ఎస్.జానకి,**
**సంగీతం : ఇళయరాజా** **రచన : దేవులపల్లి**

పల్లవి: జయజయజయ ప్రియభారత–జనయిత్రి దివ్యధాత్రి
జయజయజయ శతసహస్ర–నరనారీ హృదయనేత్రి ॥జయ॥
చ1) : జయ జయ సశ్యామల సుశ్యామకళా చేలాంచల
జయ వసంత కుసుమలతా చలిత లలిత చూర్ణకుంతల
జయ మదీయ హృదయాశయ లాక్షారుణ పదయుగళా ॥జయ॥
చ2) : జయ దిశాంత గత శమంత–దివ్యగాన పరితోషణ
జయగాయక వైతాళిక–గళ విశాల పద విహరణ
ఆఆ...ఆఆ...జయ మదీయ మధురగేయ
చుంబిత సుందర చరణా... ॥జయ॥

**భక్త ప్రహ్లాద (1967)** **గానం : ఎస్.జానకి,**
**సంగీతం : ఎస్.రాజేశ్వరరావు** **రచన : పాలగుమ్మి పద్మరాజు**

సాకీ : జననీ.....జననీ
పల్లవి: జననీ వరదాయనీ త్రిలోచని నీ పదదాసిని కావగదే ॥జననీ॥

www.mohanpublications.com

ఆధ్యాత్మిక జ్యోతిష,వాస్తు,వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములు
మోహన్ పబ్లికేషన్స్ - కోటగుమ్మం, రాజమండ్రి



చ1) : పతి ఎడబాటే సైపగలేక పశుపతిలోన సగమైనావే
కాంతుని చూపే కరవైపోయె – దీనను దయగనరాదా... ॥జననీ॥

చ2) : నాపతి ఏగతి తాపసియై ఘోరాటవిలో కృశియించేనో
తపమును వేగమె సఫలము జేయవే విజయము ఈయవె దేవీ... ॥జననీ॥

**సర్పయాగం (1991)** **గానం : ఎస్.జానకి,బాలు**

**సంగీతం : విద్యాసాగర్** **రచన : డా॥సి.నారాయణరెడ్డి**

పల్లవి: చుక్కాచుక్కా కన్నీటి చుక్కా చెక్కిట జారొద్దు
చిన్నారి పాపా...నీ కన్నుల్లో చీకటి వాలొద్దు
అమ్మను తేలేదని అలిగి వెళ్ళి పోయావా
ఆ అమ్మతో నువ్వు కలిసి నన్ను ఒంటరిని చేశావా
నాకు కన్నీరే ఇచ్చి పోయావా....

చ1)మె: చుక్కా చుక్కా కన్నీటి చుక్కా చెక్కిట జారొద్దు
నీ చిన్నారి పాపకు ఇచ్చిన మాట ఎన్నడు మరవద్దు
చెడుకై ఎత్తిన కత్తి కడదాకా దింపొద్దు
రక్తంలో గుండెను ముంచి రాసే రాతలు ఆపొద్దు
ఆ నెత్తుటి గీతలు ఆపొద్దు

చ2)డు: చుక్కా చుక్కా..కన్నీటి చుక్కా చెక్కిట జారొద్దు
ఇన్నాళ్ళున్న ఆ చేదుగాథ ఏనాడు తలవద్దు
మృత్యువే బంధువై మన ముగ్గురినేకం చేసింది
ఎవరు విడదీయలేని చివరి గట్టు చేర్చింది
ఈ జన్మకు అర్థం చెప్పింది
అసతోమా జ్యోతిర్గమయ – మృత్యోర్మా అమృతంగమయ

బృం: శాంతి...శాంతి...శాంతిః

**నర్తనశాల (1963)** **గానం : ఎస్.జానకి,ఘంటసాల**

**సంగీతం : సుసర్ల దక్షిణామూర్తి** **రచన : సముద్రాల**

డు : జయగణనాయక విఘ్నవినాయక
భయహర శుభకర గజముఖ గణపతి

మె : భయహర శుభకర గజముఖ గణపతి

డు : మూషికవాహన త్రిభువన పూజిత

మె : మూషికవాహన త్రిభువన పూజిత
గణపతి వినుతీ చేసెద వినుమా
సానిపామ గమదా సగమపని
సానిపామ గమదా సాపపనీనినిసాసససాసస...

ఇద్దరు: సాపప నీనిని సాసస సాసస

డు : సగరి మగరి సస... మె : సగరి మగరి సస...

www.mohanpublications.com

ఆధ్యాత్మిక జ్యోతిష,వాస్తు,వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములు
మోహన్ పబ్లికేషన్స్ - కోటగుమ్మం, రాజమండ్రి


డు : ససరి సానిమపని పామపని
మె : ససరిసాని మపని పామపని
ఇద్దరు: సానిపామగమదా సగమపని...సానిపామగమదా...
డు : ఆడినదీ గిరిరాజ సుతా నటరాజు మదీ రంజిలగా
మె : ఆడినదీ గిరిరాజ సుతా నటరాజు మదీ రంజిలగా...
డు : స్వరగతులా జతులా సరిజోడుగ
మె : పాసా పాదపమ గరిసని
ఇద్దరు: తాధీం తాతకుం దరితకిట
డు : స్వరగతులా జతులా సరిజోడుగ
చరణ కింకిణులు ఘల్లనగా...ఆడినదీ
గిరిరాజ సుతా నటరాజు మదీ రంజిలగా...
డు : నారదుడూ కలగానము సేయా..
మె : శారద హాయిగ వీణను మీటా...
డు : భృంగీశుడూ...భృంగీశుడూ...లయరీతులు గొలుప
మె : భృంగీశుడూ...లయరీతులు గొలుప
ఇద్దరు: భరతుడు తాతైయని కొనగోలు పలుకగా
డు : ఆడినదీ గిరిరాజు సుతా నటరాజు మదీ రంజిలగా

**స్వర్ణగౌరి (1962)** **గానం : ఎస్.జానకి,ఎం.చిత్తరంజన్**
**సంగీతం : ఎం.వి.రాజు** **రచన : మల్లాది**

ప.డు : జయమీవే జగదీశ్వరి-జయమీదే జగదీశ్వరి
కావ్యగాన కళాసాగరి-జయమీవే జగదీశ్వరి
చ1)మె: పదముల వెలసే...లయతాళాలు-నీ కథలే మధుర గీతాలు
దరహాసాలే వరాల స్వరాలు-రాగము వేదమునీవేలే ||జయ||
చ2)మె: నీచరణములే నమ్మినదాన నీదాన
దయార్థిని గాన - చిలుకగరాదే నీ
జాలివాన మాతామంగళ దేవివే ||జయ||
డు : గమ గమ...దనిదని...రిగరిగ..మపమప....
దనిదని...సమగప...మాగప....మాగప...
మాగప...జయమీవే జగదీశ్వరి
మె : ఆ.....ఆ....ఆ.... డు : జయ మీవే జగదీశ్వ....
మె : దనిపమ గమదని పమగమ రిగరిస
నిసనిస దనిదని గమగమ రిగరిస
నిసనిరి సరినిస రిరిరిగ గగమమ
మదపద మపగమ సాదప మాగమ

ఆధ్యాత్మిక జ్యోతిష,వాస్తు,వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములు
మోహన్ పబ్లికేషన్స్ - కోటగుమ్మం, రాజమండ్రి


రీసా దపమా గమరీ నాదప మాగమ రీ జగదీవ్వరీ...
డు : ఆ...ఆ...ఆ...ఆ....జయమీవే జగదీశ్వరీ..
జగదీవ్వరీ ...జగదీశ్వరీ....

**లంకేశ్వరుడు (1989)** **గానం : ఎస్.జానకి,మనో**
**సంగీతం : ఇళయరాజా** **రచన : వేటూరి**

ప.డు : జివ్వుమని కొండగాలి–కత్తిలా గుచ్చుతోంది
వెచ్చని కోరిక రగిలిందిలే–నీవేనా
ప్రేయసివే నీకేలే అందుకో ప్రేమగీతం
మె : కస్సుమని పిల్లగాలి నిప్పులా అంటుతోంది
తీయని కానుక–దొరికిందిలే–నీవేనా
ప్రేమవులే – నీకేలే – అందుకో ప్రేమగీతం ॥జివ్వు॥
చ1)డు: ఒంపుల్లో–సొంపుల్లో అందముందీ
మె : కసిచూపుల్లో ఊపుల్లో పందెముంది
డు : కాశ్మీర కొండల్లో అందాలకే–కొత్త అందాలు ఇచ్చావో
మె : కాశ్మీర వాగుల్లో పరుగులకే క్రొత్త అడుగుల్ని నేర్పావో
డు : నేనే...నిను కోరి చేరి వాలిపోవాలి ॥కస్సు॥
చ2)మె: మంచల్లే కరగాలి మురిపాలు
డు : సెలయేరల్లే ఉరకాలి యవ్వనాలు
మె : కొమ్మల్లోపూలన్ని పానుపుగా–మనముందుంచే పూలగాలి
డు : పూవుల్లో దాగున్న అందాలనే మనముందుంచే గంధాలనేగా
మె : నేనే..నిను కోరి చేరి..వాలిపోవాలి... ॥జివ్వు॥

**దేవాంతకుడు (1960)** **గానం : ఎస్.జానకి,పి.బి.శ్రీనివాస్**
**సంగీతం : అశ్వత్థామ** **రచన : ఆరుద్ర**

ప.డు : జగమంత మారినది–జవరాలా నీవలన
జగమంత మారినది–జవరాలా నీవలన
మె : జన్మమే తరించినది–జతగాడా నీవలన
జన్మమే తరించినది–జతగాడా నీవలనౌ
చ1డు: అణువు అణువుగా అందమే తొణికిసలాడినదీ
తొణికిసలాడినది
అణువు అణువుగా అందమే తొణికిసలాడినదీ
కనులముందు స్వర్గమే....కనులముందు స్వర్గమే
గజ్జెకట్టి ఆడినది – గజ్జెకట్టి ఆడినది
మె : దివి నుండి దేవతలే దిగివచ్చి దీవించిరి
దివి నుండి దేవతలే దిగివిచ్చి దీవించిరి

www.mohanpublications.com

ఆధ్యాత్మిక జ్యోతిష,వాస్తు,వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములు
మోహన్ పబ్లికేషన్స్ - కోటగుమ్మం, రాజమండ్రి


తీయని హాయిలో మనసు తీయని హాయిలో మనసు
తేలితేలి సోలినది...తేలితేలి సోలినది... ॥జన్మమే॥

చ2)మె: రెక్కవిప్పి హృదయాలే ఎక్కడికో ఎగిరినవి
రెక్కవిప్పి హృదయాలే ఎక్కడికో ఎగిరినవి

దు: చక్కని లోకాలు జయించి-చక్కని లోకాలు జయించి
సామ్రాజ్యలేలినవి...సామ్రాజ్యాలేలినవి

ఇద్దరు: జగమంత మారినది నిజమైన ప్రేమవలన ॥జగ॥

**మంచి మనసులు (1986)** **గానం : ఎస్.జానకి,**
**సంగీతం : ఇళయరాజా** **రచన : ఆచార్య ఆత్రేయ**

పల్లవి: జాబిల్లి కోసం ఆకాశమల్లే వేచాను నీరాకకై
జాబిల్లి కోసం ఆకాశమల్లే వేచాను నీరాకకై
రామయ్య ఎదలో రాగాలమాలై పాడాలి నేను పాటనై ॥జాబిల్లి॥

చ1) : నువ్వక్కడ నేనిక్కడ పాటిక్కడ పలుకక్కడ
మనిషిక్కడ మనసక్కడ ఇన్నాళ్ళైనా
నీ ఊసులనే నా ఆశలుగా- నా వూమలనే నా బాసలుగా
అనుకొంటిని కలగంటిని నే వెర్రిగా
నే కన్న కలలు నీకళ్ళతోనే నాకున్న తావు
నీ గుండెలోనే కాదన్ననాడు నేనే లేను... ॥జాబిల్లి॥

చ2) : నా వయసొక వాగైనది నా వలపొక వరదైనది
నా మనసొక నావైనది ఆ వెల్లువల్లో
ఈ వెల్లువలో ఏమౌతానో ఈ వేగంలో ఎటుపోతానో
నా నావకు నీ చేరువ తావున్నదో తెరచాప నువ్వై
నడిపించుతావో దరిజేర్చి నన్ను ఒడి చేర్చుతావో
నట్టేటముంచి ముంచేస్తావో... ॥జాబిల్లి॥

అ.ప.: జాబిల్లికోసం ఆకాశమల్లే వేచాను
నీరాకకై వేచాను నీ రాకకై వేచాను నీరాకకై

**వయసు పిలిచింది (1978)** **గానం : ఎస్.జానకి,రామకృష్ణ**
**సంగీతం : ఇళయరాజా** **రచన : ఆరుద్ర / వీటూరి**

పల్లవి: ఆ...ఆ...ఆ...జీవితం మధుశాల
యవ్వనం రాసలీల...ఆ ...జీవితం మధుశాల
యవ్వనం రాసలీల...రేపటి మాటేల
నవ్వుకో ఈవేళ...జీవితం మధుశాల...యవ్వనం రాసలీల..

చ1)మె: ఓ...ఆ...ఆ..ఆ... పెదవే మధుకలశం
అందుకో ప్రేమరసం అందమే నీకు వశం
చిందుకో ఉల్లాసం వచ్చింది మధుమాసం

www.mohanpublications.com

ఆధ్యాత్మిక జ్యోతిష,వాస్తు,వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములు
మోహన్ పబ్లికేషన్స్ - కోటగుమ్మం, రాజమండ్రి



నేనే నీకోసం జీవితం నీకు వరం
చేరుకో సుఖతీరం నా బిగి కౌగిలిలో రాసుకో శృంగారం....॥జీవితం॥

చ2)దు: ఆ...ఆ...ఆ...చక్కని పక్కవుంది
పక్కపై చుక్కేవుంది...చుక్క కూడ
పక్కన వుంది...పక్క కూడ పక్కుమంది
మక్కువైతే దక్కేనంది... దక్కితే చిక్కేనంది... ॥జీవితం॥

చ3)మె: ఆ...ఆ...ఆ.. దు : ఆ...ఆ....ఆ...
మె : కనులే కలుసుకుంటే వెన్నెలే వేడికదా
దు : కన్నెతో కలిసివుంటే స్వర్గమే చేదుకదా
మె : ఇద్దరం ఒక్కటైతే మంచమే పానుపుగా
దు : జీవితం మధుశాల యవ్వనం రాసలీల
మె : ఆ.... దు : యవ్వనం రాసలీల
మె : ఆ.... దు : యవ్వనం రాసలీల

**సితార (1984)** **గానం : ఎస్.జానకి,బాలు**
**సంగీతం : ఇళయరాజా** **రచన : వేటూరి**

మె : అహహ...(నవ్వు)
ప.దు : జిలిబిలి పలుకుల చిలిపిగ పలికిన ఓమైనా..మైనా..
కిలకిల నగవుల వలపులు చిలికిన ఓమైనా...మైనా...
మిలమిల మెరిసినతార..మిన్నులు విడిన సితార...॥2
మధువుల పెదవుల మమతలు విరిసిన ఓమైనా..ఓ..మైనా
కలలను తెంచకు కలతను దాచకు ఏమైనా ఓమైనా.. ॥జిలిబిలి॥

చ1)దు: అడగనులే చిరునామా–ఓమైనా ఓమైనా
చిరునవ్వే పుట్టిల్లు–నీకైనా నాకైనా
తారలకే సిగపువ్వా...తారాడే...సిరిమువ్వా ॥2
హరివిల్లు రంగుల్లో వర్ణాలే చిలికిన చిలకవు
ఉలకవు పలకవు ఓమైనా..ఏమైనా... ॥జిలిబిలి॥

చ2)మె: ఉరుములలో అలికిడిలా వినిపించే ఈమైనా
మెరుపులలో నిలకడగా కనిపించే ఈమైనా
ఎండలకే అల్లాడే వెన్నెలలో క్రీనీడ ॥2
వినువీధి వీణల్లో రాగంలా...
ఆశల ముంగిట ఊహల ముగ్గులు నిలిపేనా...ఏమైనా
దు : జిలిబిలి పలుకుల చిలిపిగ పలికిన ఓమైనా ...మైనా
మె : తొలకరి వయసుల మిణుగుల సొగసులదేమైనా మైనా
దు : మిలమిల మెరిసిన తార...మిన్నులు విడిన సితార..
మె : గుడినే చేరని దీపం..పడమటి సంధ్యారాగం

www.mohanpublications.com

ఆధ్యాత్మిక జ్యోతిష,వాస్తు,వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములు
మోహన్ పబ్లికేషన్స్ - కోటగుమ్మం, రాజమండ్రి



డు : మధువుల పెదవుల మమతలు విరిసిన ఓ మైనా...ఓమైనా
మె : చుక్కలు అందక దిక్కుల దాగిన నేనేలే ఆ మైనా ॥జిలిబిలి॥

**దానవీర శూరకర్ణ (1977)** **గానం : ఎస్.జానకి,సుశీల**
**సంగీతం : పెండ్యాల నాగేశ్వరరావు** **రచన : దాశరథి**

పల్లవి: జాబిలికంటే చల్లనిది – అమృతముకంటే
తియ్యనిది ..యేమిటది..అది యేమిటది ?
విధి సృష్టించగ మరచినది...మనసులలోనే
పెరుగునది...స్నేహమది...అది స్నేహమది!

చ1) : కులమత భేదం లేనిది – తరతమభావం రానిది
ఆత్మార్పణమే కోరునది ప్రతిఫలమన్నది యెరుగనిది
స్నేహమది అది స్నేహమది

చ2) : మానధనుడు రారాజే ఆశించినది
మహనీయుడు రాధేయుడు అర్పించినది
కలిమిలేములకు అతీతమయినది
కాలం మారినా మాయనిది స్నేహమది అది స్నేహమది

చ3) : స్నేహానికి వీరే రూపం దేహాలు రెండు ఒకటే ప్రాణం
జగతికి వీరే ఆదర్శం చరిత్ర మరువదు ఈ సత్యం

**దానవీర శూరకర్ణ (1977)** **గానం : ఎస్.జానకి,సుశీల బృందం**
**సంగీతం : పెండ్యాల నాగేశ్వరరావు** **రచన : డా॥సి.నారాయణరెడ్డి**

పల్లవి: తెలిసెనులే...ప్రియరసికా...నీ నులివేడి కౌగిలి
అలరింతలు – అనువాడి తూపుల చెమరింతలు ॥తెలిసె॥

చ1) : ముసుగెంతుకే చంద్రముఖీ అన్నావు
జాగెందుకే ప్రాణసఖీ అన్నావు
చెంపలు వలదన్నా అధరము ఆ అన్నా
చెంగుమాటున చేరి చిలిపిగ నవ్వేవు ॥తెలిసె॥

చ2) : వెన్నముద్దల రుచి యెరిగీ–వ్రేపల్లెలో పెరిగితివంట
కన్నెముద్దుల రుచి మరిగీ–బృందావనిలో తిరిగితివంట
చేరని గోపిక లేదంట – చెలువలపైనే కాదమ్మా
వలువలపైనా మోజంట – ఈ పరమాత్ముని లీలారూపం
యెరిగిన వారూ యెవరంట

**నీడలేని ఆడది (1974)** **గానం : ఎస్.జానకి,బాలు**
**సంగీతం : సత్యం** **రచన : డా.సి.నారాయణరెడ్డి**

సాకీ.డు: తెరసాప నీడలోన – మునిమాపుయేళలోన
యెలుగు నీడల్లాగ – యేకమయిపోదామా

www.mohanpublications.com

ఆధ్యాత్మిక జ్యోతిష,వాస్తు,వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములు
మోహన్ పబ్లికేషన్స్ - కోటగుమ్మం, రాజమండ్రి


ప.మె : హేయ్...సక్కనయిన సిన్నోడాపక్కనున్న నావోడా
కోరినవన్నీ కాదనకుండా యిస్తావా మరి
చేరుకుంటే నీరుగారి పోతావా ॥సక్క॥
డు : సేవకళ్ళ సిన్నదానా సింతపువ్వు వన్నెదానా
కోరినవన్నీ కాదనకుండా యిస్తానే అవి
మళ్ళీ మళ్ళీ కోరకుండా చూస్తానే... ॥సేప॥
చ1)మె: కదిలే గాలిలోన నేకరిగే మబ్బునౌతా
ఆ కరిగే మబ్బుపైనా ఎగిరెగిరే గువ్వనౌతా
డు : ఎరిగే గువ్వవు నీవైతే తరిమే డేగ నేనౌతా
నా రెక్కలలోన నిన్ను వెచ్చగ దాచేస్తా
హోయ్...రేతిరిపగలు నీ మనసంతా కాజేస్తా... ॥సేప॥
చ2)మె: పారే యేటిలోన పొంగారే పాయనౌతా
ఆ యేటి పాయలోన ఎదురీదే చేపనౌతా
డు : ఈదేచేపవు నువ్వయితే ఐతే గాలాన్ని నేనౌతా
నీగుండెలోకి గురి చూసి లాగేస్తా
నీ అందాలన్నీ వడబోసి తాగేస్తా...హోయ్... ॥సక్క॥

**ఆరాధన (1987)** **గానం : ఎస్.జానకి,బాలు**
**సంగీతం : ఇళయరాజా** **రచన : వేటూరి**

ప.డు : తీగనై...మల్లెలు పూచిన వేళ...ఆగనా...అల్లనా
పూజకోమాల మనసు తెరతీసినా మోమాటలేలా
మమత కలబోసినా మాట కరువేలా
మె : తీగనై..మల్లెలు పూచినవేళ...ఆగనా
అల్లనా...పూజకోమాల

చ1)డు: తెలిసీ తెలియంగా ఇది తెలియక జరిగిందా
మె : ఎప్పుడో జరిగిందా అది ఇపుడే తెలిసిందా
డు : ఆశపడ్డా...అందుతుందా..అర్హతైనా ఉందా
అందుకున్నా పొందికుందా పొత్తుకుదిరేనా
మె : ప్రేమకన్నా పాశముందా పెంచుకుంటే దోషముందా
పెంచుకుంటే తీరుతుందా పంచుకుంటే మరిచేదా

చ2)డు: కలలో మెదిలిందా ఇది కథలో జరిగిందా
మె : మెరుపై మెరిసిందా అది వలపై కురిసిందా
డు : రాసి ఉంటే తప్పుతుందా తప్పు నీదౌనా
మారమంటే మారుతుందా మాసిపోతుందా

www.mohanpublications.com

ఆధ్యాత్మిక జ్యోతిష,వాస్తు,వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములు
మోహన్ పబ్లికేషన్స్ - కోటగుమ్మం, రాజమండ్రి


మె : చేసుకున్నా పుణ్యముందా చేరుకునే దారివుందా
చేరుకునే చేయివుందా చేయిచేయి కలిసేనా ॥మె : తీగనై॥

**ఆడవాళ్ళూ అపనిందలు (1976)** **గానం : ఎస్.జానకి,**
**సంగీతం : జి.కె.వెంకటేష్** **రచన : భవానిశంకర్**

సాకీ : త్యాగమనే కావ్యములో...నీవు కధానాయిక
పల్లవి: త్యాగమనే కావ్యములో నీవు కథానాయిక
వెన్నలాటి నీ మనసు వేదనకే వేదిక వేదనకే వేదిక
చ1) : నినుచూసే కళ్ళకు - నీది కన్నెవయసు
నీ కన్నుల వెలిగేది - కన్నతల్లి మనసు
ఇల్లాలివి కాకున్నా ఆ ....ఆ...ఇల్లాలివి నీవు...
ఇలవేలుపు సేవలతో ఇల్లు నిలిపినావు... ॥త్యాగ॥
చ2) : ఆడవాళ్ళు అపనిందలు కవలపిల్లలు
అపనిందలు జాలిలేని అగ్నికీలలు
దహించినా సహించడం ఊ... ఊ...
దహించినా...సహించడం శీలవతుల రీతి
ఆ నీతికి తలవంచడమే స్త్రీ జాతికి ఖ్యాతి...
స్త్రీ జాతికి ఖ్యాతి... ॥త్యాగ॥

**పల్నాటి యుద్ధము (1966)** **గానం : ఎస్.జానకి,పి.బి.శ్రీనివాస్**
**సంగీతం : ఎస్.రాజేశ్వరరావు** **రచన : ఆరుద్ర**

పల్లవి: తీయని తొలిరేయి - ఇది తిరిగిరాని రేయి
వేయి వేయి జన్మలకు - వెలిగే వెన్నెల రేయి
చ1)దు: లేత లేత మురిపాలే-పూలపాన్పు పరిచేను
మె : కానరాని బిడియాలే-కొంగులాగి నిలిపేను
దు : రాగమాలిక పూలడోలిక-ఊహలన్ని ఊగేనే ॥తీయని॥
చ)మె : తెలియరాని కురులందు-తేనె మనసు కులికెను
దు : కలలు కన్న సరసాలు-కనుల ముందు నిలిచెను
మె : ప్రియుని కౌగిలి విరుల పందిరి కన్నెవలపు పూచేను ॥తీయని॥
చ3)దు: నింగి నుంచి నెలరాజు తొంగితొంగి చూసేను
మె : నీటుగాడు రతిరాజు పూలకోల వేసెను
దు : చిలిపి జాబిలి చిలుక సాహిణి మనలకలిపినవ్వేను ॥తీయని॥

**కొత్తజీవితాలు (1981)** **గానం : ఎస్.జానకి,పి.సుశీల**
**సంగీతం : ఇళయరాజా** **రచన : డా॥ సి.నారాయణరెడ్డి**

పల్లవి: తంతననంతన తాళంలో - రసరాగంలో మృదునాదంలో
నవజీవన భావన పలికెనులే-నవభావనయే సుమ

www.mohanpublications.com

ఆధ్యాత్మిక జ్యోతిష,వాస్తు,వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములు
మోహన్ పబ్లికేషన్స్ - కోటగుమ్మం, రాజమండ్రి



మోహనమై ఆపై వలపై పిలుపై కళలొలుకగ ॥తంతననం॥

చ1) : ఉల్లము ఝల్లన అల్లరి తెమ్మర వీచెనులే–మదిదోచెనులే
మరుమల్లెలు సైగలు చేసెనులే–కన్నియ ఊహలు వెన్నెలలై
కదలె కదలే విరి ఊయలలై–పున్నమి వేసిన ముగ్గులలో
కన్నులు దాచిన సిగ్గులలో–తేనెల కందని తీయని కోరికలే
చిరుమరులను చిలుకగ ॥తంతననం॥

చ2) : పొందిన మదనుడు పువ్వుల బాణం నాటెనులే
పులకింతలు హద్దులు దాటెనులే–మ్రోగెను పరువం రాగిణియై
మురిసె మురిసె చెలిమోహినియై–వన్నెల చుక్కల పందిరిలో
వెన్నెల రాయని కౌగిలిలో–ఇద్దరి ముద్దుల అల్లికలే
మధుమధురిమలొలుకగ ॥తంతననం॥

**శ్రీనివాస కళ్యాణం (1987)** **గానం : ఎస్.జానకి,బాలు**

**సంగీతం : కె.వి.మహదేవన్** **రచన : వేటూరి**

ఆలాపన : మె : ఆహా...ఆ...ఆ... డు : ఆహా...ఆ...

ప.మె : తొలిపొద్దులో హిందోళం – మలిపొద్దులో భూపాళం

డు : నేనుగ మారిన నీకోసం–నీదై పోయిన నా ప్రాణం
నీకే అంకితం నీదే జీవితం – 2

మె : తొలిపొద్దులో హిందోళం డు : మలిపొద్దులో భూపాళం

చ1)మె: పచ్చని దేవత పలికేచోట – కుంకుమ పువ్వులు విరిసేచోట
తెల్లని మబ్బులు కురిసే చోట – లోకపు హద్దులు ముగిసే చోట

డు : రెండవ చెవిని పడకుండా మాట ఇచ్చుకుంటా
మూడో కంటను పడకుండా ముద్దు ఇచ్చుకుంటా..

మె : నేనుగ మారిన నీకోసం – నీదై పోయిన నా ప్రాణం
నీకే అంకితం నీదే జీవితం – 2 ॥డు : తొలి॥

చ2)డు: కాలం కదలక నిలిచే చోట–కదలే అలలను మరిచేచోట
రాతిరి ఎండలు కాసేచోట – ప్రేమలు కన్నులు తెరిచేచోట

మె : ఆమని కోయిల వినకుండా పాటలల్లుకుంటా
వెన్నెల పూవుల పొదరింట నిన్ను అల్లుకుంటా

డు : నేనుగ మారిన నీకోసం నీదై పోయిన నా ప్రాణం
నీకే అంకితం నీదే జీవితం.... ॥తొలి॥

**యుగంధర్ (1979)** **గానం : ఎస్.జానకి,బాలు**

**సంగీతం : ఇళయరాజా** **రచన : వేటూరి**

ప.మె : దదదదాదా...దాస్తే దాగేదా...నీపై నాకున్న మోహం...నాలో
రేపింది తాపం...తాపం...మీరా మీరా రారా... ॥దద॥

www.mohanpublications.com

చ1)మె: ఉరితాడంటే బిగికౌగిలిలో ఉక్కిరిబిక్కిరి
చేసేస్తా మిన్నాగునురా విషకన్యనురా
సొగసులతోనే కాటేస్తా ఇది నీ అంతు...
మరి నావంతు..ఏదో ఒకటి తేలాలి... ॥దద॥

చ2)దు: పుట్టాము కనక తప్పదు చావక-ముందూ వెనక తేడారా
ఏ తాడైనా మూడే ముళ్ళు-సంబరమంతా మూన్నాళ్ళు
కథ జరగాలి...తుదితేలాలి....నీకూ నాకూ...
దదదదాదా...దాస్తే దాగేదా...

మె : నీపై నాకున్న మోహం నాలో
రేపింది తాపం...తాపం...మీరా రారా...
దదదదాదా...దాస్తే దాగేదా....

**దేశమంటే మనుషులోయ్ (1970)** **గానం : ఎస్.జానకి,పి.బి.శ్రీనివాస్**

**సంగీతం : ఎస్.రాజేశ్వరరావు** **రచన : దాశరథి**

పల్లవి: దేవా! కరుణామయా - కమలాప్రియా శేషగిరి నిలయా
మా ఇలవేల్పు నీవయా - మా ఇలవేల్పు నీవయా ॥దేవా॥

చ1) : సూర్య చంద్రులే నీనయనాలు-నాల్గువేదములే నీ హస్తాలు
భూగోళమె నీ పాదపీఠము - విశ్వమే నీవయ్యా ॥దేవా॥

చ2) : అనుమానమనే అంధకారమున-సుజ్ఞానమనే జ్యోతివినీవే
పావనమైన నీదు పదములే-భక్తుల ముక్తికి పథములయా ॥దేవా॥

**మేలుకొలుపు (1978)** **గానం : ఎస్.జానకి,**

**సంగీతం : ఎస్.హనుమంతరావు** **రచన : డా॥సి.నారాయణరెడ్డి**

సాకీ : దారితప్పిన బాలల్లారా ! దగా పడిన యువకుల్లారా !

పల్లవి: చెడు అనవద్దు - చెడు వినవద్దు
చెడు కనవద్దు - ఇది బాపూజీ పిలుపు
ఇదే మేలుకొలుపు - ఇదే మేలుకొలుపు ॥చెడు॥

చ1) : ఇంటిని కాల్చే మంటల్లాగా-ఎందుకు బ్రతకాలి
ఆ ఇంటిని చల్లని జ్యోతుల్లాగా చల్లగ వెలగాలి
మానవతయే మనదైవం-మంచితనమే మనధర్మం ॥చెడు॥

చ2) : చక్కని చెలిమి విషమించిందా-రక్కసులౌతారు
అది మంచిదారిలో మలుచుకొంటిరా-మహాత్ములౌతారు
పరోపకారం పరమగుణం-పసిడి పలుకు మన ఆభరణం ॥చెడు॥

**ఆకలిరాజ్యం (1981)** **గానం : ఎస్.జానకి,బాలు**

**సంగీతం : ఎమ్.ఎస్.విశ్వనాథన్** **రచన : ఆచార్య ఆత్రేయ**

ప.మె : తనతనన...తనతన నన..తననన...తనతన..తనన...
దు : ఓహో...కన్నె పిల్లవని...కన్నులువని

www.mohanpublications.com

ఎన్నెన్ని వగలు పోతున్నావే చిన్నారీ
మె : లలలలలల.....లలలలలలల....లలలలల.....లలలల....లలల
డు : చిన్న నవ్వునవ్వి వన్నెలన్ని రువ్వి ఎన్నెన్ని కలలు రప్పించావే పొన్నారీ...
కన్నెపిల్లవని...కన్నులున్నవని..ఎన్నెన్ని వగలు పోతున్నావే...చిన్నారీ..
చిన్న నవ్వునవ్వి...వన్నెలన్ని రువ్వి....ఎన్నెన్ని కలలు రప్పించావే పొన్నారీ ....ఏమంటావ్...
మె : హూ హూ — డు : సంగీతం
మె : ననన.... — డు : ఊఁ నువ్వైతే
మె : రిసరి... — డు : అహహ...సాహిత్యం
మె : ఊహూ హూఁ
డు : నేనౌతా సంగీతం నువ్వైతే ..సాహిత్య నేనౌతా కన్నెపిల్లవని కన్నులున్నవని ఎన్నెన్ని వగలు పోతున్నావే చిన్నారీ. మె : ఆ...ఆ...ఆ...
డు : చిన్న నవ్వునవ్వి...వన్నెలన్ని రువ్వి...ఎన్నెన్ని కలలు రప్పించావే పొన్నారీ...
చ1)మె: నననానా — డు : సే ఇట్ వన్స్ అగైన్
మె : నననానా.. — డు : ఊహూ...స్వరమునీవై
మె : తరనన తరరనన.. — డు : స్వరముల పదమునేనై ఒకే
మె : తనన తన తనననతాన... — డు : ఓహో అలాగా గానం గీతంకాగా
మె : తరన తన — డు : కవిని నేనై
మె : తనతనననన — డు : నాలో కవిత నీవై
మె : ననన ననన తనన తనన తరన
డు : కావ్యమైనదీ తలపో అనుకో మనసో... ॥కన్నె॥
చ2)మె: ఇప్పుడు చూద్దాం తననతనన తన్న — డు :తనన తనన అన్నా
మె : తనతన తానతారన తన — డు :తన అన్న తాళం ఒకటే కదా
మె : తననతానతాననన...తాన...
డు : ఊహూఁ అయ్యబాబోయ్...తననతన...తాననన..తాన...
ఊఁ పదమచేర్చి పాట కూర్చలేదా... — మె :సెభాష్....
డు : దనిని దసస అన్న...నిద అన్న స్వరమే రాగం కదా
నీవు నేనని అన్నా...మనమే కాదా..నీవు నేనని అన్నా... మనమే కాదా...
మె : కన్నెపిల్లవని కన్నులున్నవని కవిత చెప్పి మెప్పించావే గడసరీ
చిన్ననవ్వు నవ్వి నిన్ను దువ్వి దువ్వి కలిసి నేను మెప్పించేది ఎపుడనీ... ॥కన్నె॥
డు : అహహ....లలలలా...ఊహూ హూ ఆహోహో....
ఇద్దరు: లలలలా....లలలలా....లలలా...లలలా...

www.mohanpublications.com

**రంగులరాట్నం (1967)** **గానం : ఎస్.జానకి,ఘంటసాల**

**సంగీతం : ఎస్.రాజేశ్వరరావు** **రచన : దాశరధి**

ప. డు: నడిరేయి ఏ ఝామునో – స్వామి నినుచేర దిగివచ్చునో
మె : తిరుమల శిఖరాలు దిగివచ్చునో
డు : మముగన్న మాయమ్మ అలివేలు మంగమ్మ
పతిదేవు ఒడిలోన మురిసేటి వేళ
మె : స్వామి చిరునవ్వు వెన్నెలలు కురిసేటి వేళ
డు : విభునికి మామాట వినిపించవమ్మా
మె : ప్రభువుకు మామనవి వినిపించవమ్మా
చ1)డు: ఏడేడు శిఖరాలు నేనడువలేను – ఏపాటి కానుకలందించలేను
వెంకన్న పాదాలు దర్శించలేను
నేను వివరించి నాబాధ వినిపించలేను
మె : అమ్మా! మముగన్న మాయమ్మ అలివేలు మంగా...ఆ...
డు : మముగన్న మాయమ్మ అలివేలుమంగా
మె : విభునికి మామాట వినిపించవమ్మా
డు : ప్రభువుకు మామనవి వినిపించవమ్మా ॥నడి॥
చ2)డు: కలవారినే గాని కరుణించలేడా
మె : నిరుపేద మొరలేవి వినిపించుకోడా
ఇద్దరు: కన్నీటి బ్రతుకుల కనలేనినాడు
స్వామి కరుణామయుండన్న బిరుదేలనమ్మా
మె : అడగవె మా తల్లి అనురాగతల్లి
డు : అడగవె మాయమ్మ అలివేలు మంగా... ॥నడి॥

**నర్తనశాల (1963)** **గానం : ఎస్.జానకి,**

**సంగీతం : సుసర్ల దక్షిణామూర్తి** **రచన : సముద్రాల**

ఆలాపన : లలలాల...ఆ....ఆ.....ఆ....ఆ....ఆ....
పల్లవి: నరవరా ! ఓ కురువరా ! వీరుల నీకు సరీలేరనీ!
సరసులలో జాణవనీ! విన్నారా! కన్నారా! కనులారా! ॥నరవరా॥
చ1) : సురపతీ నెదిరించి రణానా ! పశుపతీ మురిపించి బలానా !
సాటిలేని వీరుండన్న యశమునుగన్నా !
అర్జున ఫల్గుణ పార్థకిరీటీ బిరుదుగొన్న విజయా..ఓ... ॥నరవరా॥
చ2) : నినుగనీ తలవూచే ఉలూచీ కొనుమనీ చెయిసాచే సుభద్రా
నీదు వన్నే చిన్నే గన్నా చెలువలమిన్నా
అలరుల విలుతుని ములుకుల గురియై
వలపులమ్ముకొనురా....ఓ... ॥నరవరా॥

www.mohanpublications.com

ఆధ్యాత్మిక జ్యోతిష,వాస్తు,వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములు
మోహన్ పబ్లికేషన్స్ - కోటగుమ్మం, రాజమండ్రి



**దసరాబుల్లోడు(1971)** గానం : ఎస్.జానకి,పి.సుశీల, ఘంటసాల

**సంగీతం : కె.వి.మహదేవన్** రచన : ఆచార్య ఆత్రేయ

ప.సు : నల్లవాడే-అమ్మమ్మో అల్లరి పిల్లవాడే
జా : చిన్నవాడే-అయ్యయ్యో మనచేత చిక్కినాడే
సు : నల్లవాడే...అమ్మమ్మో అల్లరి పిల్లవాడే
జా : చిన్నవాడే...అయ్యయ్యో మనచేత చిక్కినాడే
డు : ఓలమ్మి చిన్నవాడనుకుని చేరదీస్తే...
చిన్నవాడనుకొని చేరదీస్తే ముంచుతాడే కొంపముంచుతాడే

చ1)సు: సున్నమైన వెన్నలా మింగుతాడే
జా : చద్ది నీళ్ళైనా చల్లలా తాగుతాడే
సు : అహ సున్నమైన వెన్నలా మింగుతాడే
జా : చద్దినీళ్ళైనా చల్లలా తాగుతాడే
డు : వెన్నముద్దకని వెనకెనక వస్తాడే ॥2
మె : బృం. వచ్చాడే...వచ్చాడే...వచ్చాడే
డు : బృం. ఇచ్చాడే...ఇచ్చాడే...ఇచ్చాడే
డు : వెచ్చంగ ఒక్కటిచ్చి వెక్కిరించిపోతాడే
సు : నల్లవాడే అమ్మమ్మో అల్లరిపిల్లవాడే
జా : చిన్నవాడే..అయ్యయ్యో మనచేత చిక్కినాడే

చ2)జా: నెమలి ఈక పెట్టవే-మురళిచేతికివ్వవే
డు : బృం : దుడుం...దుడుం..దుం..
డు : అబ్బో వాయిస్తాడిప్పుడు ఉండవే
అబ్బో వాయిస్తాడిప్పుడు ఉండవే
వదలకొడతాడు తుప్పులు చూడుచూడు చూడవే
జా : ఆ ముద్దుకృష్ణుడే ఈ ముద్దుగుమ్మడే
సు : ఆలమంద ఎక్కడే కోతిమూక ఉన్నదే
జా : ఆ ముద్దుకృష్ణుడే ఈ ముద్దుగుమ్మడే
సు : ఆలమంద ఎక్కడే కోతిమూక ఉన్నదే
డు : ఆనాడు నాకున్న ఆరువేల భామల్లో మీరిద్దరెవ్వరూ
మీలోన ముద్దుగుమ్మ ఎవ్వరూ
ఆనాడు నాకున్న ఆరువేల భామల్లో మీరిద్దరెవ్వరూ
మీలోన ముద్దుగుమ్మ ఎవ్వరూ
నువ్వా నా ముద్దుగుమ్మా జా : ఆ....
అయితే ఓ ముద్దు ఇమ్మా సు : అహో...
నువ్వా నా ముద్దుగుమ్మా అయితే ఓ ముద్దు ఇమ్మా
జా : ఇవ్వనా...ఇవ్వనా...

www.mohanpublications.com

ఆధ్యాత్మిక జ్యోతిష,వాస్తు,వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములు
మోహన్ పబ్లికేషన్స్ - కోటగుమ్మం, రాజమండ్రి



సు : ఇచ్చింది చాలునా
బృం: ఓహోహో కృష్ణుడు ఓ ముద్దుగుమ్మడూ ॥నల్లవాడే॥
డు : ఓలమ్మి చిన్న"

**భైరవద్వీపం (1994)** **గానం : ఎస్.జానకి,**
**సంగీతం : మాధవపెద్ది సురేష్** **రచన : వేటూరి**

బృం : ఆ...ఆ...ఆ...
మె : ఆ..ఆ...ఆ...నరుడా..ఓ ...నరుడా..ఏమి కోరిక..కోరుకో...
కోరిచేరుకో....చేరి ఏలుకో బాలకా.. ॥నరుడా॥
చ1) : రా...దొరా..ఒడి వలపుల చెఱసాలరా
లే...వరా...ఇది దొరకని సరసాలురా
దోరదోర షోకులేవా దోచుకో సఖా
బిగువే వసంతమై పూవులు విసరగా
ఎదలే పెదవులై సుధలే కొసరగా ఇంత పంతమేల బాలకా...॥నరుడా॥
చ2) : లలలల...లలలలా...లలలలలా..లలలలా....
నాగిలి నిను అడిగెను కౌగిలి ఈ చెలి స్వరమెరుగని ఒక జావళి
లేతలేత వన్నెలన్ని వెన్నెలేనయా రగిలే వయసులో రసికత నాదిరా
పగలే మనసులో మసకలు కమ్మెరా
ఇంక బింకమేల బాలకా... ॥నరుడా॥
బృం : ఆమె : లలలలా...లలలలా...లలలలా... ॥నరుడా॥

**దసరాబుల్లోడు (1971)** **గానం : ఎస్.జానకి,పి.సుశీల**
**సంగీతం : కె.వి.మహదేవన్** **రచన : ఆచార్య ఆత్రేయ**

ప.సు : నల్లవాడే అమ్మమ్మ అల్లరి పిల్లవాడే
జా : చిన్నవాడే ఓయమ్మ రాధకే చిక్కినాడే
సు : లేదమ్మ లేదు...రుక్మిణికే దక్కినాడే ॥నల్లవాడే॥
చ1)జా: వెన్నవంటి మనసున్న చిన్నవాడే
సు : చిన్ననాటి నుండి నువ్వు కోరుకున్నవాడే
జా : ప్రేమకే బానిసై పోతాడే
సు : కాదమ్మా భక్తికే దాసుడై వుంటాడే ॥నల్లవాడే॥
చ2)సు: నువ్వు వావివరుస వున్నదానివి
జా : నువ్వు వలపుదోచుకున్న దానివీ
మనసిచ్చి మాట పుచ్చుకొంటివి
నీ మనసిచ్చి మాట పుచ్చుకొంటివి
సు : మంచితనముతో నువ్వు గెలుచుకొంటివీ ॥నల్లవాడే॥
చ3)సు: రాధాకృష్ణులు కథలేనమ్మా వారు ఎన్నడూ ఆలుమగలు కాలేదమ్మా

ఆధ్యాత్మిక జ్యోతిష,వాస్తు,వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములు
మోహన్ పబ్లికేషన్స్ - కోటగుమ్మం, రాజమండ్రి



జా : రాధాకృష్ణులు ప్రేమే పవిత్రము లోకానికే అది ఆదర్శము
సు : గోపాల బాలుడూ
జా : నీ ప్రేమలోలుడూ గోపాలకృష్ణుడూ
సు : నీ పాలి దేవుడు జా :వాడు నీవాడే
సు : కాదు నీవాడే జా :కాదు నీవాడే
సు : కాదు కాదు - కానేకాదే
జా : నల్లవాడే...అమ్మమ్మ అల్లరి పిల్లవాడే

**ఉమాచండీగౌరీ శంకరుల కథ (1968)** **గానం : ఎస్.జానకి,**
**సంగీతం : పెండ్యాల నాగేశ్వరరావు** **రచన : పింగళి నాగేంద్రరావు**

పల్లవి: నన్నేల మరచినావో ఓ దేవదేవా
నన్నేల మరిచినావో ఓ దేవదేవా
చ1) : మనప్రాణ మొకటి కాగా నిను కొలిచియుంటినే
మన మేను లొకటికాగా నిను వలచి యుంటినే ॥నన్నేల॥
చ2) : ఈ పాపి జగతిలోన నా జనన మేలనో
ఈ మూఢ జనుల హింసనే నోర్వజాలనే ॥నన్నేల॥
చ3) : మొర నాలకింపవేలా మన జాలనో ప్రభూ
నన్నేలు కొనగరావా నేకొలుచు దేవదేవా ॥నన్నేల॥

**నాయకులకు సవాల్ (1984)** **గానం : ఎస్.జానకి**
**సంగీతం : సత్యం** **రచన : ఆచార్య ఆత్రేయ**

పల్లవి: నవనవయవ్వన సౌందర్యము ॥2
నవమార సుకుమారా నీ సొంతము ॥నవ॥
చ1) : నడకకు తెలిపెను వయ్యారం - నడుముకు కలిగెను శృంగారం
మనసున మెదిలెను మమకారం - చెలిమికి మనకిది శ్రీకారం
నీ జతలోనే నా స్వర్గం - నా ఒడిలోనే నీ సర్వం
నీ జతలోనే నా స్వర్గం - నా ఒడిలోనే నీ సర్వం
నీ కోసం నాకోసం ఈ లోకం ॥నవ॥
చ2) : పెదవులు పలుకును తేనియలు - కన్నులు కురియును కానుకలు
పరువమే నేర్పును వేడుకలు - పగలు రేయి జాతరలు
నేనొక తీయని బంధాన్ని - నీకొక తెలియని అందాన్ని
తాపాన్ని మోహాన్ని నీదాన్ని ॥నవ॥

**టైగర్ రాముడు (1962)** **గానం : ఎస్.జానకి,బృందం**
**సంగీతం : ఘంటసాల** **రచన : సముద్రాల జూనియర్**

ప.మె : నవభావనలో చిగురించిన మాయువజీవనమేహాయి
అహహహ జీవనమేహాయి నవభావనలో చిగురించిన

ఆధ్యాత్మిక జ్యోతిష,వాస్తు,వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములు
మోహన్ పబ్లికేషన్స్ - కోటగుమ్మం, రాజమండ్రి



మా యువ జీవనమే హాయి
అహహహ జీవనమే హాయి...హాయ్ హాయ్...

చ1) : ఎటకేగినా మధురగీతమే బృం : యుగళగీతమే
ఎటుచూసినా వయసు జంటలే బృం : వలపు పంటలే
సొగసైన ఈ ప్రకృతి మనసైన ఈ ప్రగతి మనదే సకల జగతి...

బృం: అహహహ...నవభావనలో చిగురించిన మాయువ జీవనమే హాయి
అహహహ....జీవనమే హాయి..హాయ్ హాయ్...

చ2)మె: ఆహాహాహహ... బృం : ఓహొహో
మె : ఆవహహహ.... బృం : ఓహొహో
మె : చిరుగాలి వీచి కురులు బృం : ఆడగా
చెవిచెంత చేరి ఎవరో బృం : ఆడగా
మె : బ్రతిమాలి చెలిమి కోరి బృం : ఆడగా
నేపులకరించి మదిపరవశించి స్వప్నాల తేలిపోయి

బృం : హాయ్హాయ్ ॥నవ॥

చ3)మె: ఆ..ఆ...ఆ...ఆ..జవరాలి లేతమనసే బృం : ఊయల
మదిలోని తేనెతలపే బృం : ఊయల
భువినుండి దివికిసాగే... బృం : ఊయల
ఉలికించు ఊహలూరించు సుఖము ఊగించు మదినుయ్యాల...

బృం : నవభావనలో చిగురించిన మా యువ జీవనమే హాయి
యువ జీవనమే హాయి...యువ జీవనమే హాయి...
అహహహహహహ.....అహహహహహహ.....

**భక్త అంబరీష (1959)** **గానం : ఎస్.జానకి,జిక్కి**

**సంగీతం : ఎల్.మల్లేశ్వరరావు** **రచన : ఆరుద్ర**

పల్లవి: నిను చూశాము మనసేసింది
నెరజాణా అందగాడా మురిపాల ఏలుకోవా
నీ మీదే ఆశలుంచి నిన్నుకోరుకున్నానోయ్
ప్రేమించిరాగా బిగువేలనోయి ॥నిను॥

చ1) : నీ పొందులేని నాడు మిసమిసలా అందమేలరా
సుందరా మనజాలరా నీతోడురా
సుందరా మనజాలరా నీ ఘనత ఆలకించి
ఇంత దూరమొచ్చామోయి–ఆశించిరాగా అలుసేలనోయి ॥నిను॥

చ2) : సౌఖ్యాల తేలవోయి చలమేల తనివితీరగా
సమయము అనువైనది ఏకాంతము
నీకిదుగో చేతికందె అందరాని ఆనందం
సరసాల హాయి చవిచూడవోయి

**గురు (1980)** **గానం : ఎస్.జానకి,బృందం**
**సంగీతం : ఇళయరాజా** **రచన : రాజశ్రీ**

పల్లవి: నా వందనము సరసుల రసికుల సదసుకు
నా పాటే మీరు మెచ్చేందుకు మీ దీవెనలు ఇచ్చేందుకు
శుభము అందరకు
బృందం: తననన....తనననతన..తనననన....తనననతన...
చ1) : ఆ...ఆ...ఆ...తేటతేనియ తెలుగుంది
తీయతీయని తలపుంది తేటతేనియ తెలుగుంది
తీయ తీయని తలపుంది...రాగం వుంది..
నాలో వేగం వుంది...రాగం వుంది...
నాలో వేగం వుంది...లలలలలా... మాటేపాటై...పాటై మాటై.. ॥నా॥
చ2) : పాడమన్నది అనురాగం..ఆడమన్నది ఆనందం...
పాడమన్నది అనురాగం..ఆడమన్నది ఆనందం...
అందాలన్నీ నీకే ఇవ్వాలని...
వేళచూసి నన్నువచ్చి చేరుకోరా ప్రియా... ॥నా॥

**యుగంధర్ (1979)** **గానం : ఎస్.జానకి,**
**సంగీతం : ఇళయరాజా** **రచన : వేటూరి**

పల్లవి: నా పరువం నీకోసం–నా పరువం నీకోసం
పానుపువేచి ఉన్నది – వాకిలి తీసి ఉన్నది
కోరిక పండగా నిండుగా – నా పరువం నీకోసం
నా పరువం నీకోసం
చ1) : రాక రాక వచ్చానోయి నీ యింటికి ఈ పొదిరింటికి
లేక లేక నచ్చావయ్యా నా కంటికి నా చిగురింటికి
ఈ ప్రాయం నా హృదయం ఈ ప్రాయం నా హృదయం
నిన్నుచూసి నాకులోన ఊగుతున్నది చెలరేగుతున్నది ॥నాపరువం॥
చ2) : ఒక్కరాత్రి ఇక్కడే నువు ఉండిపోరా రుచులందుకోరా
తీయగా నేనిప్పించేది తీసుకోరా ఆపై చూసుకోరా
ఈ రోజు ఇకరాదు ఈ రోజు ఇకరాదు
ఈ కన్నెవయసు అందుకేలే కాగుతున్నది
తెగ కాచుకున్నది.... ॥నా పరువం॥

**కోడలుదిద్దినకాపురం(1970)** **గానం : ఎస్.జానకి,బాలు**
**సంగీతం : టి.వి.రాజు** **రచన : డా॥సి.నారాయణరెడ్డి**

ప.మె : నిద్దురపోరా సామీ నా మద్దుమురిపాల సామీ
చలిరాతిరి తీరేదాకా తెలతెల వారేదాకా నిద్దురపోరా సామీ...

www.mohanpublications.com

ఆధ్యాత్మిక జ్యోతిష,వాస్తు,వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములు
మోహన్ పబ్లికేషన్స్ - కోటగుమ్మం, రాజమండ్రి



చ1)మె: మాయదారి మల్లెమొగ్గలు మత్తుజల్లుతాయేమో
జిత్తులమారి సుక్కలు నిన్ను ఎత్తుకపోతాయేమో
చెందురూని సూపు తగిలి కందిపోతావేమో
ఈ చిన్నదాని చెంగుమాటున
మోముదాచీ...ఆదమరచి ॥నిద్దుర॥

చ2)డు: గుండెనిండా నువ్వేనిండి గుసగుసలే పెడుతుంటే
కన్నె సిగ్గులే మల్లెమొగ్గలై కన్నుగీటి కవ్విస్తూంటే
పండువెన్నెల పాలనురుగుల పానుపేసి పిలుస్తుంటే
పడుచుదనమే పిల్లగాలికి పడగెత్తీ ఆడుతూంటే
నిద్దురపోనా పిల్లా-నాముద్దూ మురిపాల పిల్లా
చలిరాతిరి తీరేదాకా తెలతెలవారే దాక
నిద్దురపోనా పిల్లా అహ...నిద్దురపోనా పిల్లా...!

**దేవత (1965)** **గానం : ఎస్.జానకి,మాధవపెద్ది సత్యం**

**సంగీతం : ఎస్.పి.కోదండపాణి** **రచన : డా॥ సి.నారాయణరెడ్డి**

ఆలాపన : ఒహో హో...హో...ఓఓఓ...ఓఓఓ....

ప.మె : నాకు నీవే కావాలెరా ఓ...ఓ...ఓ...
నీకు నేనేకావాలెరా ఆ...ఆ....ఆ...
ప్రక్కన నువు లేకుంటే ఒక్కదాన్నేవుంటె వూరంతా పడుకుంటే
ఏమో ఏమో ఏమేమో ఆయోరా ॥నాకు నీవే॥

డు : ఒహో...హోహో...ఓఓఓ....ఓఓఓ...

చ1)మె: అద్దాన నీరూపే ముద్దుగా కనిపించె
నిద్దరలో నీ పిలుపే కొద్దిగా వినిపించె
కలలో వస్తివి గమ్మత్తు చేస్తివి అమ్మతోడు ఉలికులికి పడ్డానురా
నన్ను నమ్మరా ఇంక నమ్మరా నిన్నిడిచివుండలేనురా
ఓరయ్యో బలే ఓరయ్యో ॥నాకు నీవే॥

చ2)డు : ఒడ్డున పోతుంటే ఒళ్ళుజల్లుమన్నాదే
పడవను నడుపుతుంటే పట్టుదప్పి పోనాదే
చేపలు పడుతున్నా ఏపని చేస్తున్నా అమ్మతోడు
చూపంతా నీమీదనే నన్ను నమ్మవే ఇంక నమ్మవే
నిన్నిడిచి పోలేనులే ఓలమ్మీ భలే ఓలమ్మీ ॥నాకు నీవే॥

చ2)డు: ఓయ్

మె : మెత్తని యిసుకుంది మత్తైన గాలుంది
కోరుకున్నపుడెల్ల కొబ్బరి నీరుంది

డు : మెత్తని యిసుకేమి మత్తైన గాలికేమి

ఆధ్యాత్మిక జ్యోతిష,వాస్తు,వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములు
మోహన్ పబ్లికేషన్స్ - కోటగుమ్మం, రాజమండ్రి



అన్నిటికి మించి నాకు నువ్వుంటివి
నీ అందమే ఆ అందమే పదివేల సొమ్మంటివి
ఓలమ్మీ బలే ఓలమ్మీ
మె : ఓరయ్యో బలే ఓరయ్యో ॥నాకు నీవే॥

**బావామరదళ్ళు(1960)** **గానం : ఎస్.జానకి**
**సంగీతం : పెండ్యాల నాగేశ్వరరావు** **రచన : ఆరుద్ర**

పల్లవి: నీలిమేఘాలలో గాలికెరటాలలో
నీవు పాడేపాట వినిపించునే వేళ ॥నీలి॥
చ1) : ఏ పూర్వపుణ్యమో నీ పొందుగామారి ॥2
అపురూపమై నిలిచే నా అంతరంగాన ॥నీలి॥
చ2) : నీ చెలిమిలోనున్న నెత్తావి మాధురులు ॥2
నా హృదయభారమునే మరిపింపజేయు ॥నీలి॥
చ3) : అందుకోజాలని ఆనందమే నీవూ ॥2
ఎందుకో చేరువై దూరమవుతావు ॥నీలి॥

**కాంచనగంగ** **గానం : ఎస్.జానకి,బాలు**
**సంగీతం : చక్రవర్తి** **రచన : డా.సి.నారాయణరెడ్డి**

ప.డు : నీ తీయని పెదవులు అందకపోతే నిదురేరాదమ్మా
మె : లలలలా...ల....ఆ...
డు : నీ కాటుక కళ్ళే నవ్వకపోతే కలలే రావమ్మా మె :లలలల....ఆ....
డు : నీ తీయని పెదవులు అందకపోతే నిదురే రాదమ్మా
నీ కాటుక కళ్ళే నవ్వకపోతే కలలే రావమ్మా
నీవే నీవే నా ఆలాపన...నీలో నేనే వున్నా... ॥నీ॥
చ1)డు: నీ అందమే అరుదైనది నా కోసమే నీవున్నది
హద్దులు చెరిపేసి చిరు ముద్దులు కలబోసి
పగలూ రేయి ఊగాలమ్మా పరవళ్ళలో ॥నీ॥
చ2)డు: ఏ గాలులు నినుతాకినా నా గుండెలో ఆవేదన
వలపే మనసొంతం ప్రతి మలుపూ రసవంతం
కాగే విరహం కరగాలమ్మా కౌగిళ్ళలో ॥నీ॥

**నీరాజనం(1989)** **గానం : ఎస్.జానకి,బాలు**
**సంగీతం : ఒ.పి.నయ్యర్** **రచన : డా.సి.నారాయణరెడ్డి**

పల్లవి: నినుచూడక నేనుండలేను – నినుచూడక నేనుండలేను
ఈ జన్మలో మరి ఆ జన్మలో ఈ జన్మలో మరి
ఆ జన్మలో ఇక ఏ జన్మకైనా ఇలాగే... ॥నిను॥

www.mohanpublications.com

ఆధ్యాత్మిక జ్యోతిష,వాస్తు,వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములు
మోహన్ పబ్లికేషన్స్ - కోటగుమ్మం, రాజమండ్రి



ఆలాపన: ఓహోహో.... ఆహాహా....
చ1) : ఏ హరివిల్లు విరబూసినా-నీదరహాసమనుకుంటిని
ఏ చిరుగాలి కదలాడినా - నీ చరణాల శ్రుతివింటిని ॥ఏ హరి॥
నీ ప్రతిరాకలో ఎన్ని శశిరేఖలో నీ ప్రతిరాకలో
ఎన్ని శశిరేఖలో... ॥నిను॥
ఆలాపన: ఆహాహా...ఓహో....హో..
చ2) : నీ జతగూడి నడయాడగా-జగమూగింది సెలయేరుగా
ఒక క్షణమైన నినువీడినా - మది తొణికింది కన్నీరుగా ॥నీ॥
మన ప్రతి సంగమం - ఎంత హృదయంగమం ॥2॥
మె : నిను చూడక నేనుండలేను

**నీరాజనం (1989)** **గానం : ఎస్.జానకి,బాలు**
**సంగీతం : ఒ.పి.నయ్యర్** **రచన : డా.సి.నారాయణరెడ్డి**
ప.డు : నీ వదనం విరిసే కమలం-నా హృదయం ఎగిసే కావ్యం
మె : నీ వదనం విరిసే కమలం- నా హృదయం ఎగిసే కావ్యం॥నీవదనం॥
చ1)మె: ఆ..... డు : ఆ...
మె : పాదం నీవై పయనం నేనై ప్రసరించె రసలోకతీరం
డు : ప్రాణం మెరిసి ప్రణయం కురిసి భ్రమించే గంధర్వగానం ॥2 ॥నీవద॥
చ2మె: ఆ..... డు : ఆ....
మె : నాదాలెన్నో రూపాలెన్నో ననుచేరె లావణ్యనదులై
డు : భువనాలన్నీ గగనాలన్నీ రవళించె నవరాగ నిధులై
భువనాలన్నీ గగనాలన్నీ రవళించె నవరాగ నిధులై ॥నీవదనం॥

**చిన్నారి పాపలు (1968)** **గానం : ఎస్.జానకి,రేణుక**
**సంగీతం : పి.లీల** **రచన : .....**
పల్లవి: నీలో నాలో ఒకటే రక్తం నీదీ నాదీ ఒకటే ప్రాణం
నువ్వూ నేనూ అన్నా చెల్లీ
ఒక్కదేవుడే మనకు తల్లీ తండ్రీ... ॥నీలో॥
చ1) : రామచిలుకతో కలసి ఆడుదామా-కోయిలమ్మతో కలసి పాడుదామా
పావురాలతో కలసి ఎగురుదామా
పకాపకా నవ్వుతూ బ్రతుకుదామా ॥నీలో॥
చ2) : పెద్దవాళ్ళ కోపాలు మనకు వద్దేలే-పేచీలు కయ్యాలు మనకు వద్దులే
అల్లిబిల్లి అల్లరులు అసలే వద్దు
పిల్లవాళ్ళ స్నేహాలే ఎంతో ముద్దు.... ॥నీలో॥

www.mohanpublications.com

ఆధ్యాత్మిక జ్యోతిష,వాస్తు,వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములు
మోహన్ పబ్లికేషన్స్ - కోటగుమ్మం, రాజమండ్రి



**కార్తీక దీపం (1979)** **గానం : ఎస్.జానకి,బాలు**
**సంగీతం : సత్యం** **రచన : గోపి**

ప.మె : నీ కౌగిలిలో తలదాచి – నీ చేతులలో కనుమూసి
జన్మజన్మకు జతగా మసలే–వరమే నన్ను పొందనీ
నీ కౌగిలిలో తల దాచి నీ చేతులలో కనుమూసి
జన్మజన్మకు జతగామసలే–వరమే నన్ను పొందనీ
నీ కౌగిలిలో తలదాచి...

చ1)మె : చల్లగ కాసే పాలవెన్నెల–నా మనసేదో వివరించు
అల్లరి చేసే ఓ చిరుగాలి–నా కోరికలే వినిపించు
నా కోవెలలో స్వామివి నీవై – వలపే దివ్వెగ వెలిగించు ॥నీ॥

డు : ఆ...ఆ....ఆ...ఆ..

చ2)డు : నింగిసాక్షి నేలసాక్షి నినువలచిన నా
మనసేసాక్షి మనసులోన మనుగడలోన
నాలోనీవే సగపాలు వేడుకలోను
వేదనలోను పాలు తేనెగ వుందాము నీ కౌగిలిలో తలదాచి

మె : నీ చేతులలో కనుమూసి

అ : జన్మజన్మకు జతగా మసలే–వరమే నన్ను పొందనీ

ఇద్దరు: నీ కౌగిలిలో తలదాచి

**యం.ఎల్.ఎ.(1957)** **గానం : ఎస్.జానకి,ఘంటసాల**
**సంగీతం : పెండ్యాల** **రచన : ఆరుద్ర**

ప.ఇ : నీ ఆశా అడియాశా చేయిజారే మణిపూస
బ్రతుకంతా అమవాసా లంబాడోళ్ళ రాందాసా ॥నీ ఆశా॥

చ1)మె: ఓ....ఓ.... డు :తలచినదీ ఒకటైతే జరిగినదీ వేరొకటీ

ఇద్దరు: తలచినదీ నీ మనసూ అతుకుటకూ వేరెవరు ॥నీ ఆశా॥

చ2)డు: గుండెలలో గునపాలు – గుచ్చారే నీవాళ్ళూ

ఇద్దరు: గుండెలలో గునపాలు– గుచ్చారే నీవాళ్ళూ

మె : కన్నులలో గోదారీ కాలువలే కట్టింది ॥నీ ఆశా॥

**ఆరాధన (1976)** **గానం : ఎస్.జానకి,**
**సంగీతం : ఎస్.హనుమంతరావు** **రచన : దాశరథి**

పల్లవి: నీకేలా..ఇంత నిరాశా...నీకేలా..ఇంత నిరాశా
నీ కన్నులలో కన్నీరేల అంతా దేవుడిలీలా అంతా దేవుడిలీల...॥నీకేల॥

చ1) : ఆశనిరాశల దాగుడుమూతల
ఆటేలే ఈలోకం–కష్టసుఖాల కలయికలోనే
ఉన్నదిలే మాధుర్యం ఉన్నది జీవిత మాధుర్యం

www.mohanpublications.com

చీకటి కొంతా వెలుతురు కొంతా ఇంతే జీవితమంతా
ఇంతే జీవితమంతా... ॥నీకేల॥

చ2) : నీమదిలోన వేదనలన్నీ నిలువవులే కలకాలం
నిలువవులే కలకాలం వాడిన మోడు పూయకమానదు
వచ్చును వసంతకాలం వచ్చును వసంతకాలం
నీతో కలసి నీడగ నడిచే తోడుగ నేనున్నాను
తోడుగ నేనున్నాను... ॥నీకేల॥

**రాక్షసుడు (1986)** **గానం : ఎస్.జానకి,బాలు**

**సంగీతం : ఇళయరాజా** **రచన : వేటూరి**

ప.మె : నీ మీద నాకు ఇదయ్యో అందం నే దాచలేను పదయ్యో
గిజిగాడి గిచ్చుళ్ళాయె చలిగాలి చిచ్చాయె
చేయించు తొలి మర్యాద యా....యా...యా..యా....

డు : నీ మీద నాకు ఇదమ్మో పందెం నీ అంతుచూస్తా పదమ్మో
నీకళ్ళు కవ్విస్తూంటే ఆకళ్ళు మోపాయే
చేస్తాను తొలి మరియాద...య్యాయ్యాయ్యా....

మె : నీ మీద నాకు ఇదయ్యో

డు : పందెం నీ అంతుచూస్తా పదమ్మో
హే లబాశబా కజాకినా రుసదాజికలీ...
హేరజై సగాలసాకి రయిజా... కురియా కురియా
కుకురియా...చురియ చురియా..చురియా...
హోచొరియ చొరియా చుకురియా కొరియ..
కురియాకు చురియా...

చ1)మె: నీ వంటి మగమహారాజే మగడే అయితే
నావంటి కాంతామణికి బ్రతుకే హాయీ...

డు : నీ వంటి భామామణులు దొరికే వరకే
ఈ బ్రహ్మచారి పొగరు కలుపుచేయి...

మె : నీ వీర శృంగారాలే నీ వీరశృంగారాలే...
చూపించవా...ఒకసారీ..ఒడిచేరి... ॥నీ మీద॥

చ2)డు: నీ చాటు సరసం చూసి గుబులే కలిగే
నీ నాటు వరసే చూసి వలపే పెరిగే

మె : నీచేతి వాటం చూసి ఎదలే అదిరే
నీ లేత మీసం చూసి వయసే వలచే

డు : నీ ముద్దమందారాలే నీ ముద్ద మందారాలే
ముద్దాడనా ప్రతిరేయి జతచేరి ॥నీ మీద॥

www.mohanpublications.com

ఆధ్యాత్మిక జ్యోతిష,వాస్తు,వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములు
మోహన్ పబ్లికేషన్స్ - కోటగుమ్మం, రాజమండ్రి



**మురిపించే మువ్వలు (1962)** **గానం : ఎస్.జానకి,**

**సంగీతం : ఎం.ఎస్.సుబ్బయ్యనాయుడు** **రచన : ఆరుద్ర**

పల్లవి: నీ లీల పాడెద దేవ-మనవి ఆలించవేడెద దేవ
నను లాలించు-మా ముద్దు దేవ ॥నీలీల॥

చ1) : సింధూర రాగంపు దేవ...ఆ...ఆ...
సింధూర రాగంపు దేవ...దివ్య శృంగార భావంపు దేవ
వల్ళి చెలువాలు నినుకోరు నీవు రావ...ఎలమి.. ॥నీలీల॥

చ2) : అనుపమ వరదాన శీల వేగ కనుపించు
కరుణాల వాల నీ లీల పాడెద దేవ
సగమపని నీలీల పాడెద దేవ
నిస్సనిదపమ గామగరిసని పానిసగమప
మగరిస నిదమపగరిని నీ లీల పాడెద దేవ
సారిస్స...నిసరిస్స నినిస పపనినిస...
మమపపనినిస గగసగగస నినిస
పపని మమప గగమమపపనినిసస గరినిస
పానిదపమ గరిసని సగగ్గ సగగ్గ
సగమప గరిసని సగస నినిప మమప
నినిప నినిపస పనినిపస నిదగరిసని సగస
గమపానిపా నిసగరిసరిని సరిసని రిగరినిసరిసని
గరినిగరిగ నిరిగరి నిగరిని నిరిరి నిసస
నిరిరి నిస నిదపా నినిసా ఆ..ఆ...ఆ...
రినిసపాని మాప గామపనిసరి ఆ..ఆ...ఆ...
సాని పాని సారిసనీ సారిసనీ పానిపస పానిపని
మాపమ పానిప నిపనిస పనిపనిపస మగాపమా
సారిసని నిసనిస సారిసనీ సారిస సారిస సారిస
గరిగరిసని గరిసనిస రిస్సనిదపమ పనిమమ సానిదపమ
పనిపమ గరిరిస సగమపా గమపనిపా సనిగరిసనిపరి
సరిసానిస సనిగరిరి సనిదదమపని ॥నీ లీల॥

**గజదొంగ (1981)** **గానం : ఎస్.జానకి,బాలు**

**సంగీతం : చక్రవర్తి** **రచన : వేటూరి సుందరరామ్మూర్తి**

ప.మె : నీ యిల్లు బంగారంగాను - నా ఒళ్ళుసింగారంగాను
జోరుమీద వున్నావు జోడు కడతావా
మోజు మీద సన్నజాజి పూలుపెడతావా ఆ ఆహో...

డు : నీ యిల్లు బంగారంగాను నా ఒళ్ళు సింగారంగాను
పొంగుమీద వున్నావు తోడు పెడతావా

ఆధ్యాత్మిక జ్యోతిష,వాస్తు,వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములు
మోహన్ పబ్లికేషన్స్ - కోటగుమ్మం, రాజమండ్రి



మురిపాల మీగడంత తోడి పెడతావా ॥నీ యిల్లు॥

చ1)దు : బంగారు కొండమీద శృంగార కోటలోన
చిలకుంది తెమ్మంటావా పలికింది రమ్మంటావా
మె : ఏడేడు వారాల నగలిస్తే రమ్మంటా
హారాలకే అగ్రహారాలు రాసిస్తా
అందాల గనివుంది నువ్వు చూసుకో
నీకందాకా పనివుంటే నన్ను చూసుకో.. ॥నీ యిల్లు॥

చ2)మె: వజ్రాల వాడలోన వైఢూర్యమంటి నన్ను
వాటెయ్య వద్దంటావా ముద్దాడ వస్తూంటావా
దు : వరహాల పందిట్లో విరహాలు నీకేలా
రతనాల ముంగిట్లో రాగాలు తియ్యాలా
మేలైన సరుకుంది బేరమాడుకో
ఓ గీటురాయి మీద దాన్నిగీసి చూసుకో ॥నీ యిల్లు॥

**ఆరాధన (1976)** **గానం : ఎస్.జానకి,మమ్మద్ రఫీ**
**సంగీతం : ఎస్.హనుమంతరావు** **రచన : డా॥ సి.నారాయణరెడ్డి**

ప.దు : నేడే తెలిసింది ఈనాడే తెలిసింది
నేడే తెలిసింది ఈనాడే తెలిసింది
కమ్మని కలకే రూపం వస్తే కమ్మని కలకే
రూపం వస్తే అది నీలాగే ఉంటుందని
నేడే తెలిసింది ఈనాడే తెలిసింది
మె : ఆ...ఆ.....నేడే తెలిసింది ఈనాడే తెలిసింది
నేడే తెలిసింది ఈనాడే తెలిసింది
తీయనిపాటకు ప్రాణంవస్తే తీయని పాటకు
ప్రాణంవస్తే అది నీలాగే ఉంటుందని
నేడే తెలిసింది ఈనాడే తెలిసింది...

చ1)దు : ఇంత మంచి రూపానికి–అంత మంచి మనసుంటుందని
ఇంత మంచి రూపానికి అంత మంచి మనసుంటుందని
ఆ మనసున అంతరాలకు తావన్నది లేనేలేదని
ఆ మనసున అంతరాలకు తావన్నది లేనేలేదని
అది వలచే దొకసారేననీ ఆ వలపే విడిపోలేనిదనీ ॥నేడే॥

చ2)దు: ఆ...ఆ..ఆ...ఆ...ఆ...ఆ...ఆ..
మె : మారుమూల పల్లెలోన మధురగాన ముదయించేననీ
మారుమూల పల్లెలోన మధురగాన ముదయించేననీ
శిలలకైన ఆ గానం...పులకింతలు కలిగించేననీ

www.mohanpublications.com

ఆధ్యాత్మిక జ్యోతిష,వాస్తు,వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములు
మోహన్ పబ్లికేషన్స్ - కోటగుమ్మం, రాజమండ్రి



శిలలకైన ఆ గానం...పులకింతలు కలిగించేననీ
అది జతగా నను చేరాలనీ నా బ్రతుకే శ్రుతి చేయాలనీ... ॥నేడే॥
ఇద్దరు: నేడే తెలిసింది ... ఈనాడే తెలిసింది

**సప్తపది (1981)** **గానం : ఎస్.జానకి**
**సంగీతం : కె.వి.మహదేవన్** **రచన : వేటూరి సుందరరామ్మూర్తి**

పల్లవి: నెమలికి నేర్పిన నడకలివి – మురళికి అందని పలుకులివి
శృంగార సంగీత నృత్యాభినయవేళ చూడాలి నా నాట్యలీల ॥నెమలికి॥
చ1) : కలహంసలకిచ్చిన పదగతులు ॥2
ఎలకోయిల మెచ్చిన స్వరజతులు ॥2
ఎన్నెన్నో వన్నెల వెన్నెలలు ఏవేవో కన్నుల కిన్నెరలు ॥2
కలసి మెలిసి కళలు విరిసి మెరిసిన
కాళిదాసు కమనీయ కల్పనానల్ప
శిల్పమణి మేఖలనుశకుంతలను ఆ....ఆ.... ॥నెమలికి॥
చ2) : చిరునవ్వులు అభినవ మల్లికలు
సిరిమువ్వలు అభినయ దీపికలు
నీలాల కన్నుల్లో తారకలు తారాడే చూపుల్లో చంద్రికలు
నీలాల కన్నుల్లో తారకలు తారాడే చూపుల్లో చంద్రికలు
పురులు విరిసి మరులు కురిసి మురిసిన
రవివర్మ చిత్రలేఖనాలేఖ్య
సరస సౌందర్య రేఖను శశిరేఖను ఆ...ఆ... ॥నెమలికి॥

**పూజాఫలం (1964)** **గానం : ఎస్.జానకి,**
**సంగీతం : ఎస్.రాజేశ్వరరావు** **రచన : డా॥ సి.నారాయణరెడ్డి**

పల్లవి: పగలే వెన్నెల జగమే ఊయెల కదలే ఊహలకే కన్నులుంటే
పగలే వెన్నెల జగమే ఊయెల
చ1) : నింగిలోన చందమామ తొంగిచూచె
నీటిలోన కలువభామ పొంగిపూచె
ఈ అనురాగమే జీవనరాగమై ॥2
ఎదలో తేనెజల్లు కురిసిపోదా ॥పగలే॥
చ2) : కడలి పిలువ కన్నెవాగు పరుగుదీసె మురళిపాట విన్న నాగుశిరసునూపె
ఈ అనుబంధమే మధురానందమై ॥2
ఇలపై నందనాలు నిలిపిపోదా ॥పగలే॥
చ3) : నీలిమబ్బు నీడలేచి – నెమలి ఆడె
పూల ఋతువు సైగచూచి–పికముపాడె
మనసే వీణగా – ఝుణ ఝుణమ్రోయగా ॥2
బ్రతుకే పున్నమిగా – విరిసిపోదా ॥పగలే॥

www.mohanpublications.com

ఆధ్యాత్మిక జ్యోతిష,వాస్తు,వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములు
మోహన్ పబ్లికేషన్స్ - కోటగుమ్మం, రాజమండ్రి



**పాలమనసులు (1968)** **గానం : ఎస్.జానకి,**
**సంగీతం : సత్యం** **రచన : డా॥సి.నారాయణరెడ్డి**

పల్లవి: పగిలిన అద్దంలో అగుపించినదేమిటి ?
ముక్కలైన నీ వదనం-వేయిచెక్కలైన నీ హృదయం
చ1) : మనిషికి మనసెందుకుండాలి ఆ మనసున వలపెందుకు నిండాలి
పాలవంటి వలపెందుకు తొణకాలి
పరమాత్ముని నిలదీసి అడగాలి ॥పగిలిన॥
చ2) : అరికాలికి నాటుకున్న ముల్లు అవలీలగ తీసివేయగలవు
ఎదలోపల నాటుకున్న ముల్లు ఏనాడూ తీసివేయలేవు ॥పగిలిన॥

**నేనంటే నేనే (1968)** **గానం : ఎస్.జానకి,**
**సంగీతం : ఎస్.పి.కోదండపాణి** **రచన : డా.సి.నారాయణరెడ్డి**

పల్లవి: నేనే ఉన్నాను నీకోసం యెదురు చూస్తున్నాను
నేనే ఉన్నాను నీకోసం యెదురు చూస్తున్నాను
నువ్వే నువ్వే నన్ను చేరుకోవా ॥2
నాకళ్ళలోన నీ కళ్ళుదాచి అందాలు దోచుకోవా
నువ్వే నువ్వే నన్ను చేరుకోవా
చ1) : నీ జాడలే కన్నాను నీ నీడగా వున్నాను
నామేడ నీదన్నాను నీతోడు రాజా
చెక్కిలి కెంపులు కావాలా చక్కని సొంపులు
కావాలా కావాల కావాలా కావాలా ఈ వేళ
నువ్వే నువ్వే నన్ను చేరుకోవా
చ2) : సెలయేరులాగ వస్తా అలలాగ నినుపొంగిస్తా
చెలరేగి కవ్విస్తా చిన్నారి రాజా
మబ్బుల పానుపు కావాలా మల్లెల దిండులు
కావాలా కావాలా కావాలా కావాలా ఈవేళ
నువ్వే నువ్వే నన్ను చేరుకోవా

www.mohanpublications.com

**పవిత్ర హృదయాలు(1971)** **గానం : ఎస్.జానకి,ఘంటసాల**
**సంగీతం : టి.చలపతిరావు** **రచన : డా॥ సి.నారాయణరెడ్డి**

ప.డు : పలికేది నేనైనా – పలికించేది నీవేలే భావము నీవై రాగము నేనై
బ్రతుకే పులకించేలే ఆ...ఆ....ఆ.... ॥పలి॥
చ1)మె: చల్లగ సాగే జాబిలిలోని అల్లరి నవ్వులు నీవే ॥2
డు : చిలిపిగ సోకిన పూలగాలిలో చిలిపిగ సోకిన
పూలగాలిలో చిలికిన గంధాలు నీవేలే

ఆధ్యాత్మిక జ్యోతిష,వాస్తు,వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములు
మోహన్ పబ్లికేషన్స్ - కోటగుమ్మం, రాజమండ్రి



ఆ...ఆ....ఆ...పలికేది నేనైనా పలికించేది
నీవేలే...పలికించేది నీవేలే...

చ2)మె: వలచిన ప్రియుని కౌగిలిలోని మధురిమ
క్షణమే చాలు వలచిన ప్రియుని కౌగిలిలోని
మధురిమ క్షణమే చాలు...
డు : రాగమయీ నీ సోగకన్నులలో రాగమయీ
నీ సోగకన్నులలో రవళించు రసమయ రాగాలు
ఆ..ఆ...ఆ.... ॥పలి॥

చ3)డు: బృందావనిలో యమునాతటిపై వేచిన రాధవు నీవే
మె : మంజులగాన తరంగాల పొంగించు
పొంగించు మాధవమర్తివి నీవే... ఆ....ఆ....ఆ......ఆ....
డు : పలికేది నేనైనా మె :ఆ...ఆ...ఆ...
డు : పలికించేది నీవేలే మె :ఆ...ఆ....ఆ.... పలికించేది నీవేలే...

**శ్రీవాసవీ కన్యకాపరమేశ్వరి మహత్యం(1980)గానం : ఎస్.జానకి,రామకృష్ణ,బృందం**
**సంగీతం : ఎస్.రాజేశ్వరరావు రచన : భార్గవి**

పల్లవి: పరాశక్తి మహాశక్తి పాహిమాం పాహిమాం
పరాశక్తి మహాశక్తి పాహిమాం పాహిమాం
చ1) : అహంకార విధ్వంసిని ఆర్తజనోద్ధారిణీ
ఆయుధాలు విసర్జించి ఆశ్రయించినాము తల్లీ
రాజేశ్వరి జగదీశ్వరి రణదుర్గా రక్షమాం
భద్రకాళి పరమేశ్వరి బాలాంబిక పాహిమాం
చ2) : నీ జపమే అస్త్రం - నీ నామమే శాస్త్రం
నీ చరణం భయహరణం నిఖిలలోక శరణం
కౌమారీ కాత్యాయని కామాక్షీ రక్షమాం
జయలక్ష్మీ బ్రహ్మణీ జగజ్జనని పాహిమాం
చ3) : అహింస యొసగే ఆత్మోత్తేజము-అప్రతిహతమై అఖండబలమై
దారుణ మారణ శక్తులుతూలగ-ధరణి సర్వం శాంతివిరియగ
లోకపావనీ జీవనదాయిని పాలయమాం మహిషాసురదమనీ
చ4) : జయజయ మాతా జయహోమాతా
జయజయ జయజయ మూలకారిణీ
జయజయ జయజయ శత్రుహారిణీ
పాపవినాశని భక్తపోషణీ - సకలాధారిణి శాంతిదాయినీ
జయజయ జయజయ జయహోమాతా

www.mohanpublications.com

ఆధ్యాత్మిక జ్యోతిష,వాస్తు,వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములు
మోహన్ పబ్లికేషన్స్ - కోటగుమ్మం, రాజమండ్రి



**మరోచరిత్ర (1978)** **గానం : ఎస్.జానకి,**

**సంగీతం : ఎమ్.ఎస్.విశ్వనాథన్** **రచన : ఆచార్య ఆత్రేయ**

పల్లవి: పదహారేళ్ళకూ...నీలో నాలో
ఆ ప్రాయం చేసే చిలిపి పనులకు కోటిదండాలు ॥2
వెన్నెలల్లే విరియబూసీ వెల్లువల్లె ఉరకలేసే ॥పద॥

చ1) : పరువులు పరచిన ఇసుక తిన్నెలకు ॥2
పాటలు పాడిన చిరుగాలులకు ॥2
తెరచాటొసగిన చెలులు శిలలకు ॥2
దీవెన జల్లులు చల్లిన అలలకు
కోటిదండాలు శతకోటి దండాలు ॥పద॥

చ2) : నాతో కలసి నడచిన కాళ్ళకు-నాలో నిన్నే నింపిన కళ్ళకు
నిన్నే పిలిచే నా పెదవులకు-నీకై చిక్కిన నా నడుమునకు...
కోటి దండాలు శతకోటి దండాలు ॥పద॥

చ3) : భ్రమలో లేపిన తొలిజాములకు-సమయం కుదిరిన సందెవేళలకు
నిన్నూ నన్నూ కన్నవాళ్ళకు ॥2
మనకై వేచే ముందు వాళ్ళకు- కోటి దండాలు - శతకోటి దండాలు
కోటి దండాలు - శతకోటి దండాలు ॥పద॥

**పట్టుకుంటే లక్ష (1971)** **గానం : ఎస్.జానకి,తిరుపతి రాఘవులు**

**సంగీతం : ఘంటసాల** **రచన : కొసరాజు**

ప.దు: పట్టుకుంటె లక్ష వచ్చింది చూస్కో లక్షా
లక్ష లక్ష లక్షా - దేవుడు దయచూపి మనకు పెట్టాడే భిక్షా
మె : పట్టుకుంటే లక్ష...ఏమిటి ఆ లక్షా ?
లక్ష ....లక్ష...లక్షా....
ఆశకు పోయిన వాళ్ళకు పడకపోదు శిక్షా... దు :పట్టుకుంటె లక్ష
మె : ఏమిటి ఆ లక్ష దు :లక్ష....లక్ష....లక్షా...

చ1)దు : కావలసిన వాణ్నిపోయి పట్టుకొస్తాను
రావలసిన డబ్బు లక్ష కొట్టుకొస్తాను
మె : తినవలసిన దెబ్బలన్ని తినివస్తావూ
తెల్లమొగం వేసుకొని తిరిగొస్తావూ... ॥పట్టు॥

చ2)దు: డిటెక్టివ్ పుస్తకాలన్నీ తిరగేశానే
జేమ్సుబాండ్ పిక్చర్లన్నీ చూసేశానే
మె : అంతవాడివని చెబితే తెలుస్తున్నదీ
డబ్బు తెచ్చినపుడు సరుకు తేలిపోతదీ... ॥పట్టు॥

చ3)దు: ఆ డబ్బుతో నగలు నీకు చేయిస్తావే
కొత్త కొత్త కోకలెన్నో కొనిపెడతానే

మె : నీకోకల రైకల కోసం కూర్చుంటాలే
వట్టి చేతులతో వస్తే వడ్డిస్తాలే ॥పట్టు॥

**కిల్లర్ (1992)** **గానం : ఎస్.జానకి,**
**సంగీతం : ఇళయరాజా** **రచన : వేటూరి సుందరరామ్మూర్తి**

ఆలాపన : ఓ...ఓ...ఓ....
పల్లవి: పిలిచే కుహూ కుహూ...వయసే
పలికే తహతహ మనసే ఒళ్ళే ఉయ్యాలగ ఊగిందిలే
ఒళ్ళో తాపాలను రేపిందిలే ఓ...ఓ... ॥పిలిచే॥
చ1) : చురుక్కుమంటూ కొరుక్కుతింటూ చురచురామనే సూరీడు
కలుక్కుమంటూ తళుక్కుమంటూ ససేమిరా అనే నా ఈడు
అదేమిటోగానీ తడే తమాషా చలెందుకో గానీ భలే కులాసా
ఒహో...ఓ ఒయ్యారాలే ఓణీ..వేసే.. ॥పిలిచే॥
చ2) : పదాల తాళం పెదాల రాగం తనువులో లయే ఝుమ్మంది
కిలాడి ప్రాయం చలాకి గేయం పదపసాసరీ లెమ్మంది
కథేమిటోగానీ కలే నిజంలా మనస్సుతో పేచీ మజామజాగా
ఓహో ఓ...గాలే నాలో ఈలే వేసే... ॥పిలిచే॥

**అమ్మాయిపెళ్ళి (1974)** **గానం : ఎస్.జానకి,బాలు**
**సంగీతం : సత్యం, భానుమతిరామకృష్ణ** **రచన : దాశరథి**

ప.డు : పాలరాతి బొమ్మకు నీ వగలెక్కడివి
పొగడపూల కొమ్మకు నీ సొగసెక్కడిది
మె : నెలరాజులోన వలరాజులోన నీవలపెక్కడిది
నెలరాజులోన నీ చలువెక్కడిది – వలరాజులోన నీ వలపెక్కడిది
డు : పాలరాతి బొమ్మకు పొగడపూల కొమ్మకు నీ సొగసెక్కడిది
చ1)డు: కలువపూలు తెల్లవారితే కమిలిపోవును నీ
కనులైతే కలకాలం వెలుగుచిందును ॥కలువ॥
మె : ఆ...మధువుతీపి అంతలోనే మాసిపోవును
నీ మనసుతీపి బ్రతుకంతా నిలిచివుండును ॥పాల॥
చ2)డు: నీలనీలి మేఘాలు గాలికి చెదిరేను నీ
కురులనీడ ఎల్లపుడు నాకే దక్కెను
మె : ఆ...గలగలమని సెలయేరు...కదలిపోవును
కానీ...నీలోని అనురాగం నిలిచి వుండును... ॥పాల॥

**ఆనందభైరవి (1984)** **గానం : ఎస్.జానకి,బాలు**
**సంగీతం : రమేష్‌నాయుడు** **రచన : వేటూరి సుందరరామ్మూర్తి**

ప. డు: పిలిచిన మురళికి వలచిన మువ్వకి
ఎదలో ఒకటే రాగం అది ఆనంద భైరవి రాగం

www.mohanpublications.com

మె : మురిసిన మురళికి మెరిసిన మువ్వకి
ఎదలో ప్రేమ పరాగం మది ఆనంద భైరవి రాగం
చ1)డు: కులికే మువ్వల అలికిడి వింటే కళలే నిద్దురలేచే
మె : మనసే మురళీ ఆలాపనలో మధురానగరిగతోచె
డు : యమునా నదిలా పొంగినది స్వరమే వరమై సంగమమై ॥మురిసిన॥
చ2)డు: ఎవరీ గోపిక పదలయ వింటే ఎదలో అందియ మోగే
మె : కదమే పదమై మదిలో ఉంటే ప్రణయాలపన సాగే
డు : హృదయం లయమై పోయినదీ లయలే ప్రియమై జీవితమై॥మురిసిన॥

**శ్రీకృష్ణ సత్య (1971)** **గానం : ఎస్.జానకి,ఘంటసాల**
**సంగీతం : పెండ్యాల నాగేశ్వరరావు** **రచన : డా॥సి.నారాయణరెడ్డి**

ప.మె : ప్రియా....ప్రియా...మధురం..ప్రియా..ప్రియా...మధురం
ప్రియా...ప్రియా...మధురం...పిల్లనగ్రోవి...పిల్లవాయువు
భలే భలే మధురం...అంతకు మించి ప్రియుని కౌగిలి
ఎంతో ఎంతో మధురం...
డు : అన్నీవున్నా... సరసిజలోచన సరసనవుంటేనే
మధురం మనసిచ్చిన ఆ అలివేణి...అధరం
మరీ మరీ మధురం...ప్రియా..ప్రియా మధురం...
చ1)మె: ఏనాటి నా పూజాఫలమో ఏజన్మలో పొందిన
వరమో అందరుకోరే శ్యామసుందరుడే-నా పొందుకోరుట మధురం
డు : సత్యాకృష్ణుల సరస జీవనం సత్యాకృష్ణుల
సరసజీవనం నిత్యం నిత్యం మధురం
ప్రతినిత్యం అతిమధురం ప్రతినిత్యం అతి
మధురం ప్రియ ప్రియా మధురం
చ2)మె: సవతులెందరున్నా ఆ...ఆ....సవతులెందరున్నా
కృష్ణయ్య సత్యను వలచుట మధురం
భక్తికి రక్తికి లొంగని స్వామిని
కొంగున ముడుచుట మధురం నా
కడకొంగున ముడుచుట మధురం
డు : ఈ భామామణి ఏమి పలికినా ఈ భామామణి
ఏమి పలికినా ఔననుటే అతి మధురం
ఈ చెలి పలుకుల పర్యవసానం ఇంకా ఇంకా
మధురం ప్రియా ప్రియా మధురం
చ3)డు: ఎన్నో జన్మల బంధము మనది నేటికి
నిలుచుటయే మధురం చల్లని వాసతి

www.mohanpublications.com

ఆధ్యాత్మిక జ్యోతిష,వాస్తు,వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములు
మోహన్ పబ్లికేషన్స్ - కోటగుమ్మం, రాజమండ్రి


జాంబవతీ ఈ చల్లని వాసతి జాంబవతీ
నీ సాహచర్యమే మధురం
మె : ప్రాణనాథా నీ పాద సేవలో పరవశించుటే
మధురం తరియించుటే మధురం

**గురువును మించిన శిష్యుడు (1963)** **గానం : ఎస్.జానకి,**
**సంగీతం : ఎస్.పి.కోదండపాణి** **రచన : జి. కృష్ణమూర్తి**

పల్లవి: పూవులు పూయును పదివేలు భగవానుని మెడలో ఏది వ్రాలు ॥2॥
ప్రాణములున్నవి అందరికీ ప్రణయము తెలిసేదెందరికి ॥పూవులు॥
చ1) : అరుదైన వరం మన జీవితము ఆనందానికి అది అంకితము ॥2
అరచేతనే వున్నదిస్వర్గమురా అదిఎరుగనివారిదే నరకమురా ॥2॥పూవులు॥
చ2) : చేజారినది నిన్నటి దినమూ జనియించనిది రేపటి దినమూ ॥2
అవి అందరివీ మనకెందుకురా
ఈ దినమే మనదనుకుందుమురా ॥2 ॥పూవులు॥

**చందన (1974)** **గానం : ఎస్.జానకి,**
**సంగీతం : రమేష్‌నాయుడు** **రచన : ........**

పల్లవి: పొన్నపూలా ...ఉయ్యాలా...కన్నెవయసే వూగాలా...
ఆ పూవులో...ఆకాశమే ఆ పూవులో ఆకాశమే
అరికాలికే అందాలా ...అందాలా...అందాలా.. ॥పొన్న॥
చ1) : చిలకాలు చిలకాలు చిలకాలని అంటారే
చిలకాలు చిలకాలు చిలకాలని అంటారే
కానీ ఊ ఊ ఆ చిలకలేమన్నాయి పలుకులే ఉత్తుత్తి పలుకులే
కోయిలలు కోయిలలు కోయిలలని అంటారే ॥2
కానీ ఊఆ కోయిలకేమున్నాయి
పాటలే గాలి పాటలే ఆ...ఆ...ఆ....
ఆ పలుకులనే మించిన కలికితనం...
ఆ పాటలనే మించిన కమ్మదనం
కలిగివున్న కన్నె ఈ వనానికే వన్నె ॥పొన్న॥
చ2) : హంసలు హంసలు హంసలని అంటారే ॥2
కానీ ఊ ఆ హంసలకేమున్నాయి నడకలే బుడిబుడినడకలే
నెమళ్ళు నెమ్మళ్ళు నెమళ్ళని అంటారే ॥2
కానీ వూ...ఆ నెమ్మళ్ళకేమున్నాయి
కులుకులే వట్టొట్టి కులుకులే...ఆ...ఆ..
ఆ...నడకలనే మించిన వయ్యారం ఆ కులుకులనే మించిన సింగారం
కలిగివున్న కన్నె ఈ వనాలకే వన్నె... ॥పొన్న॥

www.mohanpublications.com

ఆధ్యాత్మిక జ్యోతిష,వాస్తు,వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములు
మోహన్ పబ్లికేషన్స్ - కోటగుమ్మం, రాజమండ్రి



**ముత్యమంత ముద్దు (1989)** **గానం : ఎస్.జానకి,బాలు**

**సంగీతం : హంసలేఖ** **రచన : వేటూరి సుందరరామ్మూర్తి**

ప.డు : ప్రేమలేఖ రాసా నీకందివుంటది
పూలబాణమేసా ఎద కందివుంటది
మె : నీటి వెన్నెల వేడెక్కుతున్నది పిల్లగాలికే పిచ్చెక్కుతున్నది
డు : మాఘమాసమా..మత్తెక్కుతున్నది మల్లెగాలికే వెర్రెక్కుతున్నది
వస్తే గిస్తే వలచి వందనాలు చేసుకుంటూ...
మె : హంసలేఖ పంపా నీకంది వుంటది
పూలపక్కవేసా అది వేచి వుంటది
చ1)డు: ఆడసొగసు ఎక్కడుందొ చెప్పనా
అందమైన పొడుపు కథలు విప్పనా
మె : కోడెగాడి మనసుతీరు చెప్పనా
కొంగుచాటు కృష్ణకథలు విప్పనా
డు : సత్యభామ అలకలన్ని పులకరింతలే అన్నాడు ముక్కుతిమ్మనా
మె : మల్లెతోటకాడ ఎన్ని రాసలీలలో అన్నాడు భక్తపోతనా
డు : వలచివస్తినే వసంతమాడవే
మె : సరసమాడినా క్షమించలేనురా
డు : కృష్ణా గోదారుల్లో ఏది బెస్ట్ చెప్పమంట... ॥హంసలేఖ॥
చ2)మె: మాఘమాస వెన్నెలెంత వెచ్చనా
మంచివాడివైతె నిన్ను మెచ్చనా
డు : పంటకెదుగుతున్న పైరు పచ్చనా
పైటకొంగు జారకుండ నిల్చునా
మె : సినీమాల కథలు వింటె చిత్తకానులే చాలించు నీకథాకేళీ
డు : ఆడవారి మాటలకు అర్థాలె వేరులే అన్నాడు గ్రేటు పింగళి
మె : అష్టపదులతో అలాగ కొట్టకు
డు : ఇష్టసఖివని ఇలాగవస్తినే
మె : సుయ్యో గొయ్యో ఏదో అడ్డదారి చూసుకుంటా... ॥ప్రేమలేఖ॥

**పదహారేళ్ళ వయసు (1978)** **గానం : ఎస్.జానకి,బాలు**

**సంగీతం : చక్రవర్తి** **రచన : వేటూరి సుందరరామ్మూర్తి**

ప. డు : పంటచేలో పాలకంకి నవ్వింది పల్లకిలో పిల్లఎంకి
నవ్వింది పూతరెల్లు చేలుదాటే ఎన్నెల్లా
లేతపచ్చ కోనసీమ ఎండల్లా అమ్మాడి నవ్వవే
గుమ్మాడి నవ్వవే గుమ్మాడి పువ్వులాగ అమ్మాడి నవ్వవే
బృం : అమ్మాడి నవ్వవే గుమ్మాడి నవ్వవే గుమ్మాడి పూవులాగ
అమ్మాడి నవ్వవే... ॥పంట॥

చ1)మె: ఇరగంగ తిరునాళ్లలో నెలవంక తానాలు సెయ్యాల
చిలకమ్మ పిడికిళ్ళతో గొరవంక గుడిగంట కొట్టాల
డు : నవ్వు కంటిసైగ సెయ్యాల నేకొండపిండి కొట్టాల
మల్లినవ్వే మల్లిపూవు కావాలా మల్లినవ్వే మల్లిపూవు కావాలా
ఆ నవ్వుకే ఈ నాపచేను పండాల..
బృం: అమ్మాడి నవ్వవే గుమ్మాడి నవ్వవే గుమ్మాడి పూవులాగ
అమ్మాడి నవ్వవే ॥పంట॥
చ2)మె: గోదారితరగళ్ళలో మాపైరు బంగారు పండాల
ఈకుప్ప నూర్పిళ్ళతో మా ఇల్లు వాకిళ్ళు నిండాల
డు : నీ మాట బాటకావాలా నా పాట ఊరు దాటాల
మల్లిచూపే పొద్దుపొద్దు పై పోవాలా మల్లిచూపే
పొద్దుపొదుపై పోవాలా – ఆ పొద్దులో మా పల్లె
నిద్దురలేవాల అమ్మాడి నవ్వవే గుమ్మాడి నవ్వవే
గుమ్మాడి పువ్వులాగ అమ్మాడి నవ్వవే.
బృం : అమ్మాడి నవ్వవే..గుమ్మాడి నవ్వవే..గుమ్మాడి పూవులాగ
అమ్మాడి నవ్వవే..
డు : పంటచేలో పాలకంకి నవ్వింది మె : అహహహహహ
పల్లకిలో పిల్లఎంకి నవ్వింది మె : అహహహహహ
పూతరెల్లు చేలుదాటే ఎన్నెల్లా మె : అహహహహహ
లేతపచ్చ కోనసీమ ఎండల్లా.. మె : అహహహహహ
బృం : అమ్మాడి నవ్వవే గుమ్మాడి నవ్వవే
గుమ్మాడి పూవులాగ అమ్మాడి నవ్వవే ॥అమ్మాడి॥

**జగదేకవీరుడు-అతిలోకసుందరి(1990)** **గానం : ఎస్.జానకి,బాలు**
**సంగీతం : ఇళయరాజా** **రచన : వేటూరి సుందరరామ్మూర్తి**

బృందం ఆలాపన : ఊఁ............
ప.మె : ప్రియతమా నను పలకరించు ప్రణయమా
అతిథిలా నను చేరుకున్న హృదయమా
బ్రతుకులోని బంధమా పలుకలేని భావమా
మరువలేని స్నేహమా మరలిరాని నేస్తమా
ప్రియతమా ప్రియతమా ప్రియతమా ....ఆ....
డు : ప్రియతమా నను పలకరించు ప్రణయమా
అతిథిలా నను చేరుకున్న హృదయమా
ఎదుటవున్న స్వర్గమా చెదిరిపోని స్వప్నమా
కనులలోని కావ్యమా కౌగిలింత ప్రాణమా
ప్రియతమా ప్రియతమా ప్రియతమా ...ఆ.. ॥ప్రియ॥

www.mohanpublications.com

ఆధ్యాత్మిక జ్యోతిష,వాస్తు,వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములు
మోహన్ పబ్లికేషన్స్ - కోటగుమ్మం, రాజమండ్రి


చ1)డు: నింగి వీణకేమో నేలపాటలొచ్చె తెలుగుజిలుగు అన్నీ తెలిసి
పారిజాత పువ్వు పచ్చిమల్లెమొగ్గ వలపే తెలిసే నాలో విరిసి
మె : మచ్చలెన్నొ ఉన్న చందమామ కన్న నరుడేవరుడై నాలోమెరిసే
తారలమ్మకన్నా చీరకట్టు కున్న పడుచువయసే నాలో మురిసే
డు : మబ్బులన్ని వీడిపోయి కలిసే నయనం తెలిసే హృదయం
మె : తారలన్నీ దాటగానే తగిలే గగనం రగిలే విరహం
డు : రాయలేని భాషలో ఎన్ని ప్రేమలేఖలో
మె : రాయిలాంటి గొంతులో ఎన్ని మూగపాటలో
అడుగే పడక గడువే గడిచి పిలిచే ॥ప్రియ॥
చ2)మె: ప్రాణవాయువేదొ వేణువూది పోయే శ్రుతిలో జతిలో నిన్నేకలిపి
దేవగానమంత ఎంకి పాటలాయె మనసు మమత అన్నీ కలిపి
డు : వెన్నెలల్లె వచ్చి వేదమంత్రమాయె బహుశా మనసావాచా వలచి
మేనకల్లే వచ్చి జానకల్లె మారె కులము గుణము అన్నీ కుదిరి
మె : నీవులేని నింగిలోన వెలిగే ఉదయం విధికే విలయం
డు : నీవులేని నేలమీద బ్రతుకే ప్రళయం మనసే మరణం
మె : వానవిల్లు గుండెలో నీటికెన్నిరంగులో
డు : అమృతాల విందులో ఎందుకిన్ని హద్దులో
జగమే అణువై యుగమే క్షణమై మిగిలే ॥ప్రియ॥

**సత్యభామా పరిణయం (1962)** **గానం : ఎస్.జానకి,**
**సంగీతం : విజయభాస్కర్** **రచన : శ్రీశ్రీ**

సాకీ : బుదీధ – సిద్ధీ –బుద్ధీ – సంధాతా! జైజైజై శ్రీగణేశా !
పార్వతీ మాతా ప్రియ పుత్రా! పరమేశ మనో వినోదా!
పల్లవి: ఆడెనే ఆడెనే ఆడేనే – ఆడెనెల్ల జగతి జంజం ॥ఆ
మాల్కోసు పాడగ మనసాయె !
మనముందర ధ్వనియించు సన్నాయి !
చూడగ సభయే సుందరగీతం ఓం జం ! జం ! జం! ॥ఆడనే॥
చ2) : తారలె చేసే కదా ప్రదక్షిణం ఇకపై ఆగడరాదె చంద్రతో !
సొగసయినా నీ రూపమే పున్నమి ! ఓం..జం ! జం ! జం ! ॥ఆడనే॥
చ3) : విశ్వగతియై తోచె స్వర్గం మధురమైనదీ చల్లని మార్గం
రాగమయమ్మీ శోభనగానం ఓం...జం ! జం ! జం ! ॥ఆడనే॥

**సాగర సంగమం(1983)** **గానం : ఎస్.జానకి,**
**సంగీతం : ఇళయరాజా** **రచన : త్యాగరాయకీర్తన**

కీర్తన : బాలకనకమయ చేల – సుజన పరిపాల కనకమయ చేల
సుజన పరిపాల కనకమయ చేల సుజన పరిపాల

www.mohanpublications.com

ఆధ్యాత్మిక జ్యోతిష,వాస్తు,వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములు
మోహన్ పబ్లికేషన్స్ - కోటగుమ్మం, రాజమండ్రి


శ్రీరమాలోల నిగ్రుత సరజాల – శుభద కరుణాలవాల ఘనలీల
నవ్య వనమాలికా భరణా... ఏలానీ...దయ ..రాదూ...
పరాకు చేసేవేలా...సమయము...కాదూ
రారా రారా రారా రారా దేవాదిదేవా రారా మహానుభావా
రారా దేవాదిదేవా రారా మహానుభావా ॥2
రారాదా...నీలనేత్రా రఘువర పుత్రా
సారసరసుధా పూరహృదయా
రారా ..రా...సారసరసుధా పూరహృదయ
పరివార జలధి గంభీర దనుజ సంహార
దశరథ కుమార భువజన విహార
సకల శ్రుతి సారనాదుపై ఏలా నీ దయారాదూ
సారీ మరిస తకతఝుం – దపమపదపఝుం
సనిరిసతకతఝుం – సనిస ధం సనిసరిస ధం
పదతకధిమి తకతఝుం పపమరొ మమరిస
సరిరిమ రిమమప తకఝుం పమగమరీ మరిస
రిమప తద్ధింగినతో దాదా నిపమ తద్ధింగిణితో
ఏలా నీ దయారాదూ పరాకు చేసేవేలా సమయము కాదూ
ఆ ఏలా.. నీ దయరాదూ...

**అభిలాష (1963)** **గానం : ఎస్.జానకి,బాలు**

**సంగీతం : ఇళయరాజా** **రచన : వేటూరి**

ప) డు : బంతి చామంతి ముద్దాడుకున్నాయిలే
మె : మల్లె మందారం పెళ్ళాడుకున్నాయిలే
డు : నిద్దురనే సెలవడిగి ఇద్దరినీ కలవమనీ
మె : నిద్దురనే సెలవడిగి ఇద్దరినీ కలవమనీ ॥బంతి॥
చ1)డు: తేనెవాగుల్లో మల్లెపూలల్లే తేలిపోదాములే
మె : గాలివానల్లో మబ్బు జంటల్లే రేగిపోదాములే
డు : విసిరే కొనచూపే–ముసుగైపోతుంటే
మె : ముసిరే వయసేమో మతి అసలే పోతుంటే
డు : వేడెక్కే గుండెల్లో తలదాచుకో
మె : పాదాలలో ఉన్న తడి ఆర్పుకో
డు : ఆకాశమంటే– ఎదలో జాబిల్లి నీవే యెన్నెల్లుతేవే
మె : బంతీ చామంతీ ముద్దాడుకున్నాయిలే
డు : నిద్దరనే సెలవడిగీ ఇద్దరినీ కలవమనీ ॥బంతి॥
చ2)మె: తారతా..తరర తరర డు : తారతా..తరర తరర

mohanpublications.com
www.mohanpublications.com

మె : పూతపెదవుల్లో ముద్దుగోరింక ఒట్టుపెట్టిందిలే
డు : ఎర్ర ఎర్రంగా కుర్రబుగ్గల్లో సిగ్గు తేరిందిలే
మె : ఒదిగే మనకేమో ఒకటై పొమ్మంటే
డు : ఎదిగే వలపంతా ఎదలొకటై రమ్మంటే
మె : కాలాలు కరిగించు కౌగిళ్ళలో
డు : దీపాలు వెలిగించు నీ కళ్ళలో
మె : ఆ మాటవింటే తరిగేనా ప్రాణమంతా నీ సొంతమేలే.. ॥బంతి॥

**బృందావనం (1992)** **గానం : ఎస్.జానకి,బాలు**
**సంగీతం : మాధవపెద్ది సురేష్** **రచన : వెన్నెలకంటి**

ప.డు : ఓహో ఓహో ఓహో బుల్లి పావురమా
అయ్యో పాపం అంటే అది నేరమా
అతివలకింత పంతవమో అలకలు వారి సొంతమా
మె : ఓహో ఓహో ఓహో బుజ్జి పావురమా
పదే పదే అదే వెటకారమా
అతివలు ఇంత సులభమా - శ్రుతి ఇంక మించనీకుమా
చ1)డు: మాటే వినకుంటే - బయటే పడకుంటే
మంచే పడునంటా-మంచే చెబుతుంటా
మె : అమ్మో మగవారు - అన్నిట తగువారు
హద్దే మరిచేరు - చాలిక జోరు
డు : కోపం తీరాలంటా - తాపం తగ్గాలంటా
మె : తాపం తగ్గాలంటే - గొడవే మానాలంటా
డు : మాటా మంచి మర్యాదే అపచారమా ॥ఓహో॥
చ2)డు: నెయ్యం తియ్యంగా చెయ్యగ రమ్మంటా
వియ్యాల పందిట్లో - కయ్యం తగదంటా
మె : గిల్లికజ్జాలే చెల్లవు - పొమ్మంట
అల్లరి చాలిస్తే ఎంతో మేలంటా
డు : వెండి వెన్నెలంతా ఎండగా మారిందంటా
మె : కొంటె కుర్రాళ్ళకు - అదియే సరియంటా
డు : తగని తెగని తగువంతా తననైజమా ॥ఓహో॥

**సప్తపది (1981)** **గానం : ఎస్.జానకి,**
**సంగీతం : కె.వి.మహదేవన్** **రచన : ....**

సాకీ : వ్యత్యస్థ పాదారవింద విశ్వవందిత ముకుంద
పల్లవి: భామనే సత్యభామనే వయ్యారి ముద్దుల సత్యభామనే
చ1) : భామనే పదియారువేల కోమలులందరిలోన

www.mohanpublications.com

ఆధ్యాత్మిక జ్యోతిష,వాస్తు,వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములు
మోహన్ పబ్లికేషన్స్ - కోటగుమ్మం, రాజమండ్రి



లలనా చెలియా మగువా సఖియా
రామరోగోపాల దేవుని ప్రేమనుదోచినదాన ॥సత్య॥
చ2) : ఇంతినే చామంతినే మరుదంతినే విరిబంతినే
జాణతనమున సతులలో నెరజాణనై వెలిగే దాటిదాన ॥సత్య॥

**దేవాంతకుడు (1960)** **గానం : ఎస్.జానకి,**
**సంగీతం : జి.అశ్వత్థామ** **రచన : ఆరుద్ర**

పల్లవి: భళిరా ! నీవెంత నెరజాణవౌరా – వేషాలు వేసే వేణుగోపాలా
నాకోసమే ఇలా అవతరించావా ॥భళిరా॥
చ1) : జనకుడు జాంబవంతుడు – తను చాలా బలవంతుడు
పగవాని కోటలోనే పాగాను వేశావు
లీలా మానుషరూపా ! చాలా సుందరనామా
నాకొరకే వచ్చావు నీకే మనిసిచ్చాను
నన్నెటులైనా దరిజేర్చరా ! ॥భళిరా॥

**చినరాయుడు (1992)** **గానం : ఎస్.జానకి,బాలు**
**సంగీతం : ఇళయరాజా** **రచన : భువనచంద్ర**

ప.మె : బుల్లిపిట్ట బుజ్జిపిట్ట గూటిలోని గువ్వపిట్ట
వెంట వెంట వచ్చేవారి పేరు చెప్పవే
ఎవరే ఎవరే పిలిచేది నేనెట్టా ఎట్టా పలికేది
డు : బుల్లిపిట్ట బుజ్జిపిట్ట గూటిలోని గువ్వపిట్ట
నక్కి నక్కి దాగేవారి పేరు చెప్పవే
ఎవరో ఎవరో తెలియందే నేనెట్టా ఎట్టా పిలిచేది
మె : బుల్లిపిట్ట బుజ్జిపిట్ట గూటిలోని గువ్వపిట్ట
వెంట వెంట వచ్చేవారి పేరు చెప్పవే
డు : బుల్లిపిట్ట బుజ్జిపిట్ట గూటిలోని గువ్వపిట్ట నక్కి నక్కి దాగేవారి పేరు చెప్పవే
చ1)మె: కొంటె కోణంగి ఈడూ కొట్టే కేరింత చూడు ఏదో గమ్మత్తుగుంది మామ
డు : లేనే లేదంటు హద్దు ముద్దూముద్దుకి పద్దు రాస్తే ఎట్టా సత్యభామ...
మె : బంగారు గిన్నెలోని పరువాల పాయసాలు నీకే ఉంచానయ్య పోకిరి
డు : చక్కంగ ముద్దుకొచ్చి సందేల విందులిస్తే కాదంటానా జతరామరి
మె : వారం వర్జ్యం చూడాలి ఆపైనే మీతో ఓడాలి ॥బుల్లి॥
చ2)డు: ఇంటితాళాలుదాచిగంట మోగించమంటే ఎట్టాగమ్మో గౌరమ్మో
మె : జంట బాణాలు దూసి ఇట్టా రెట్టిస్తే నన్ను వేగేదెట్టా మావయ్యో
డు : గోరింక గూటిముందు చిలకమ్మ చిందులేసి ఆడిందంటే అర్థమేమిటో
మె : మందార పూవుమీద మురిపాల తుమ్మెదొచ్చి వాలిందంటే మరిదేనికో
డు : నీలో నేనే దాగాలి చెలరేగే తాపం తీరాలి ॥బుల్లి॥

www.mohanpublications.com

ఆధ్యాత్మిక జ్యోతిష,వాస్తు,వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములు
మోహన్ పబ్లికేషన్స్ - కోటగుమ్మం, రాజమండ్రి


**ఒకే ఒక్కడు (1999)** **గానం : ఎస్.జానకి,శంకర్ మహదేవన్**
**సంగీతం : ఎ.ఆర్.రెహమాన్** **రచన : ఎ.ఎం.రత్నం, శివగణేశ్**

ప. డు : మగధీర ధీర ధీర ధీర ధీరా..మగధీర ధీర ధీర ధీర ధీరా..
మగధీరా..
మె : మగధీర నన్నేచేకొనరా..నాపైట నెగరవేయ సమయమిదిరా
ఓ ప్రేమపిచ్చి పట్టి వగచేరా ముద్దుల వర్షం కురిపించరా
కత్తుల సవ్వడి విన్నవీరా గాజుల సవ్వడి వినుకోవేరా మగధీరా..మగధీరా....
చ1)మె: ఆ...ఆ...ఆ...శుభఘడియచూసి కురులు తీసి...
పద్దురాయరా జబ్బపైనా
డు : ఆ...ఆ....బంగారు కుంచె...తేనెలొ ముంచి
సంతకం చేస్తా నీ గుండె పైనా...
మె : లోకం కోసం నిధిపంచు ఈ దేహం కోసం ఒడిపంచు
డు : ప్రభువుల మనుగడ విధి ధర్మం బలికావడమే చెలి ధర్మం
మె : ప్రియతమా ....ప్రియతమా నీకై వేచి వున్నా ॥మగధీర॥
చ2)మె: గుడులెన్నో తెరచి బడులు తెరచి పడకగదిచేర తీరికలేదా
డు : ఓ ...కలహాలు తీర్చి చట్టాలు మార్చి కౌగిలిచేరుట పాడికాదా..
మె : మోహంలో ననుముంచేసి మంత్రులతోనే మంతనమా
డు : నీ కంట నీరు తుడవంగా ఊళ్ళో కుళాయి నీళ్ళిచ్చునా
మె : ప్రణయమా ప్రణయమా నాపై దయ చూపుమా ॥మగధీర॥
మె : మగధీరా నన్నే చేకొనరా నాపైట నెగరవేయ సమయమిదిరా
ప్రేమపిచ్చి పిట్టి... డు : వగచేవా
మె : ముద్దుల వర్షం డు : కురిపిస్తా
మె : కత్తుల సవ్వడి డు : ఆగువేళ
మె : గాజుల సవ్వడి డు : నే వినుకుంటా...॥మగధీర॥

**దేవత (1965)** **గానం : ఎస్.జానకి,పి.బి.శ్రీనివాస్**
**సంగీతం : ఎస్.పి.కోదండపాణి** **రచన : పాలగుమ్మి పద్మరాజు**

ప.మె : భళారే ధీరుడ నీవేరా వహవ్వా వీరుడ నీవేరా
వయ్యారీ భామ వచ్చెరా నీకు ప్రేమనిచ్చెర ॥భళారే॥
చ1)మె: చుక్కల్లో చంద్రుడి నీవు చక్కనైన చుక్కను నేనూ
బ్రతుకంతా వెన్నెల పంట మదన మోహనా..ఓ.ఓ.ఓ. ॥చుక్కల్లో॥
డు : ఎగరాల గువ్వల జంటై రివ్వున మింట
పాడాలి కమ్మనినోట తియ్యనిపాట ॥ఎగరాల॥
ఇద్దరు: పాడాలి పువ్వుల బాటానా వరాల మూట ॥భళారే॥
చ2)డు: నీ నవ్వుల నవరత్నాలు నీ చూపుల కొంటెతనాలు

మాయదారి నాగకుమారి మతులు పోయెనే ఓఓఓ ॥నీ నవ్వుల॥
మె : కలిసింది వరుసావావి ముద్దులబావ
కుదిరింది ఈడూజోడూ మనకీనాడు ॥కలిసింది॥
ఇద్దరు: నీలాల పందిరి కింద నీకూ నాకు పెళ్ళి ॥భళారే॥

**అడుగుజాడలు (1966)** **గానం : ఎస్.జానకి,ఘంటసాల**
**సంగీతం : మాస్టర్ వేణు** **రచన : డా॥సి.నారాయణరెడ్డి**

ఆలాపన మె : ఆహహ.....ఆ....ఆ.....
ప. మె : మల్లెలు కురిసిన చల్లని వేళలో మనసే పలికెను నేడేలనో ఏలనో...
మల్లెలు కురిసిన చల్లని వేళలో మనసే పలికెను నేడేలనో ఏలనో...
డు : మల్లెలు కురిసిన చల్లని వేళలో మనసే పలికెను నేడేలనో ఏలనో...
చ1)మె: చలిచలి గాలులు చిలిపిగ వీచే
జిలిబిలి తలపులు చిగురులు వేసే, తొలకరి వలపే తొందరచేసే
డు : యవ్వనమేమో సవ్వడిచేసే యవ్వనమేమో సవ్వడిచేసే
సవ్వడిచేసే ॥మల్లెలు॥
చ2)డు : పిలువని కనులే పిలిచెను నన్నే
పలుకని జాబిలి వలచెను నన్నే అందాలేమో అలలై ఆడే
మె : అందని కౌగిలి అందెను నేడే
అందని కౌగిలి అందెను నేడే అందెను నేడే ॥మల్లెలు॥
చ3)మె: సొగసులు విరిసే వెన్నెలలోన ఎగిసే ఊహల పల్లకిపైన
డు : నీవే నేనై పయనించేమా మె :నేనే నీవై పయనించేమా
డు : జీవన రాగం పలికించేమా
మె : జీవన రాగం పలికించేమా పలికించేమా
ఇద్దరు: మల్లెలు కురిసిన చల్లని వేళలో మనసే పలికెను నేడేలనో ఏలనో..
ఆహాహా...ఆహాహా...ఆ.. ఆహాహా...ఆహాహా..ఆ...

**చల్లనినీడ (1968)** **గానం : ఎస్.జానకి,**

పల్లవి: మల్లెల కన్నా జాబిల్లి కన్నా-చల్లని పాపాయి లాలీజో
చల్లని పాపాయి లాలీజో.... ॥మల్లెల॥
చ1) : లోకాలు నిదురించు వేళాయెరా-కలలందు విహరించ రావేమిరా
జాబిలితో ఆడుకోవాలిరా-మేఘాలతో తేలిపోవాలిరా ఆ... ॥మల్లెల॥
చ2) : అందాలు చిందించు నీమోమున-కస్తూరి తిలకమ్ము తీర్చేనురా
నీ మీద ఏ నీడ పడబోదురా-ఏ గాలి ఏ ధూళి రాబోదురా ॥మల్లెల॥
చ3) : నీ వారు లేరన్న భయమేలరా-నేనుండగా నీకు లోటేమిరా
మీనాన్న నినుచూసిమురిసేనురా-ఈ అమ్మకింకేమి కావాలిరా॥మల్లెల॥

www.mohanpublications.com

**సప్తపది (1981)** **గానం : ఎస్.జానకి,**
**సంగీతం : కె.వి.మహదేవన్** **రచన : త్యాగరాజస్వామి**

పల్లవి: మరుగేలరా ఓ రాఘవా మరుగేలరా ఓ రాఘవా
మరుగేలరా ఓ రాఘవా మరుగేలరా ఓ రాఘవా
మరుగేల చరాచర రూప పరాత్పర సూర్య సుధాకరలోచన
మరుగేల చరాచర రూప పరాత్పర సూర్య సుధాకరలోచన
॥మరుగేలరా॥

చ1) : అన్ని నీవనుచు అంతరంగమున ॥2
తిన్నగా వెదకి తెలిసికొంటినయ్య-అన్ని నీవనుచు అంతరంగమున
తిన్నగా వెదకి తెలిసికొంటినయ్య
నిన్నెగాని మది ఎన్నజాల నొరల ॥2
నన్ను బ్రోవవయ్య త్యాగరాజనుత ॥మరుగేలరా॥

**శ్రీవారికి ప్రేమలేఖ (1984)** **గానం : ఎస్.జానకి,**
**సంగీతం : రమేష్‌నాయుడు** **రచన : వేటూరి సుందరరామ్మూర్తి**

పల్లవి: మనసా తుళ్లిపడకే అతిగా ఆశపడకే
అతనికి నీవు నచ్చావో లేదో-ఆ శుభఘడియ వచ్చేనో రాదో
తొందరపడితే అలుసే మనసా తెలుసా ॥మనసా॥

చ1) : ఏమంత అందాలు కలవని వస్తాడు నిన్నువలచి
ఏమంత సిరివుంది నీకని మురిసేను నిన్నుతలచి
చదువా...పదవా...ఏముంది నీకు
తళుకూ...కులుకూ..ఏదమ్మ నీకు...
శ్రుతిమించకే...నీవు మనసా... ॥మనసా॥

చ2) : ఏ నోము నోచావు నీవని దొరికేను ఆ ప్రేమఫలము
ఏ దేవుడిస్తాడు నీకని అరుదైన అంతవరము
మనసా వినవే మహ అందగాడు
తనుగా జతగా మనకంది రాదు-కలలాపవే కన్నెమనసా ॥మనసా॥

**తల్లితండ్రులు (1970)** **గానం : ఎస్.జానకి,ఘంటసాల**
**సంగీతం : ఘంటసాల** **రచన : ఆచార్య ఆత్రేయ**

ప.డు : మనిషిని చూసాను ఒక మంచి మనిషిని చూశాను
మనసు నిద్దురలేచింది మమత దగ్గరలాగింది
మానవత్వం ఉంది ఉందనిలోన ఏదో పలికింది

మె : మనిషిని చూశాను మనిషిలో మృగమును చూశాను
మనసు వికలమైపోయింది మమత వికలమై తోచింది
మానవత్వం లేదు లేదని లోన ఏదో అరిచింది ॥మనిషి॥

www.mohanpublications.com

చ1) : మమతే మనసులు కలిపేది మనసే మనిషిని తెలిపేది
మనసూ మమతా లేదనుకుంటే మనుగడ ఒకటే బీడయ్యేది
మహాత్ములందుకే వెలిశారు మానవతనే బోధించారు ॥మనిషి॥

చ2) : స్వార్థమే నేడు ఏలుతున్నది త్యాగమూర్తులను తరుముతున్నది
ధనమే అన్నిట గెలుస్తున్నది మనసును మమతను కొలుస్తున్నది
మంచికి ఎక్కడ తావేలేదు మనిషి మనిషిగా లేడీనాడు ॥మనిషి॥

చ3) : మానవుడెదుగుతువున్నాడు దేవుని కెదురై నిలిచాడు
తనయిల్లూ వాకిలి ఎల్లలుదాటి విశ్వమానవుడు తానైనాడు
పెరిగిన హృదయమె దేవాలయము ప్రేమే ధ్యానికి ధ్వజారోహణము
॥మనిషి॥

**బంగారు పంజరం (1969)** **గానం : ఎస్.జానకి,బాలు**
**సంగీతం : ఎస్.రాజేశ్వరరావు** **రచన : దేవులపల్లి**

ప.మె : మనిషే మారేరా రాజా మనసే మారేరా
మనసులో – నా మనసులో సరికొత్త మమత లూరేరా ॥మనిషే॥

చ1) : ఏచోటదాగేనో ఇన్నాళ్ళు ఈ సొగసు
ఆ తోట పువ్వులేనా అలనాటి లతలేనా
ప్రతిపొదలో ప్రతిలతలో పచ్చనాకుల గూడేరా
గూట గూట దాగుండి కొత్తగువ్వ పాడరా ॥మనిషే॥

చ2)డు: అడుగడుగున జగమంతా అనురాగపు కనులకు
కులుకుతూ కొత్త పెళ్ళికూతురిలా తోచెనే
ఆనాటివె పువ్వులైనా...అలనాటివె లతలైనా
మనసే మారెనే రాణీ..మనసే మారెనే.. ॥మనిషే॥

**గండర గండడు (1969)** **గానం : ఎస్.జానకి,బాలు**
**సంగీతం : ఎస్.పి.కోదండపాణి** **రచన : డా॥సి.నారాయణరెడ్డి**

ప.మె : మనసులోన మౌనవీణ–మధురగీతం పాడనీ
పాటవినగా కోటినాగులు పరవశించీ ఆడనీ
డు : మనసులోన మౌనవీణ మధురగీతం పాడనీ
పాట వినగా కోటినాగులు పరవశించీ ఆడనీ ॥మనసు॥

చ1)మె: అందిన తేడు అందిన నేడు – అలలై అందాలు పొంగనీ
డు : పొంగిన అందాలు గంగాతరంగాలై నిత్య వసంతాలు నిండించనీ ॥మనసు॥

చ2)డు: అల్లరి పెదవుల అల్లన ఒదిగిన–మల్లెల నవ్వులు దూయనీ
మె : దూసిన నీచేయి దోచిన తొలిహాయి
వీడని కౌగిట విరబూయనీ ఇద్దరు : మనసు॥

**దేవుళ్ళు (2000)** **గానం : ఎస్.జానకి,**
**సంగీతం : వందేమాతరం శ్రీనివాస్** **రచన : జొన్నవిత్తుల**

పల్లవి: మహాకనకదుర్గా విజయకనకదుర్గా పరాశక్తి లలితా
శివానంద భరితా శివంకరీ శుభంకరీ పూర్ణచంద్ర కళాధరీ
బ్రహ్మ విష్ణు మహేశ్వరులు సృష్టించిన మూలశక్తి
అష్టాదశ పీఠాలను అధిష్టించు ఆదిశక్తి ॥మహా॥

చ1) : ఓంకారరావాల...అలల కృష్ణాతీరంలో ఇంద్రకీలగిరిపైనా
వెలసెను కృతయుగములోన ఈ కొండపైన అర్జునుడు
తపమును గావించెను పరమశివుని మెప్పించి
పాశుపతమును పొందెను విజయుడైన కిరీటి పేరిట
విజయవాడ అయినది ఈ నగరము జగములన్నియు
జేజేలు పలుకగ కనకదుర్గకైనది స్థిరనివాసము
మేలిమి బంగరు ముద్దు పసుపు కలగలపిన వెన్నెలవో
కోటికోటి విభవాల అరుణమయ్యే కుంకుమ
అమ్మ మనసుపడి అడిగి ధరించిన కృష్ణవేణి ముక్కుపుడక
త్రిమూర్తులకు వాత్సల్యం కురిపించే దివ్యరూపం
ముక్కోటి దేవతలందరికి ఇదియే నీ ముక్తి దీపం... ॥మహా॥

చ2) : దేవి నవరాత్రులలో వేదమంత్ర పూజలలో
స్వర్ణ కవచమును దాల్చిన కనకదుర్గాదేవీ
భవబంధాలనుబాపే మహాత్రిపురసుందరీ నిత్యానందం కూర్చే
అన్నపూర్ణాదేవీ లోకశాంతిని సంరక్షించే
సుమంత్రమూర్తీ గాయత్రీ అక్షయ సంపదలెన్నో
అవని జనుల కందించే దివ్యరూపిణీ మహాలక్ష్మి
విద్యాకవనగాన మొసగువేదమయీ సరస్వతీ
ఆయురారోగ్యాలు భోగభాగ్యములు ప్రసాదించు మహాదుర్గా
శత్రువినాశిని శక్తి స్వరూపిణి మహిషాసురమర్దినీ
విజయకారిణి...అభయ రూపిణి...శ్రీరాజరాజేశ్వరీ
భక్తులందరికీ కన్నుల పండుగ అమ్మో నీదర్శనం
దుర్గమ్మో నీ దర్శనం.... ॥మహా॥

**బృందావనం (1992)** **గానం : ఎస్.జానకి,బాలు**
**సంగీతం : మాధవపెద్ది సురేష్** **రచన : వెన్నెలకంటి**

ఆలాపన : ఆ..ఆ...ఆ...ఆ...ఆ...ఆ...ఆ...

ప. డు : మధురమే సుధాగానం మనకిదే మరోప్రాణం
మదిలో మోహనగీతం మెదిలే తొలి సంగీతం ॥మధురమే॥

www.mohanpublications.com

ఆధ్యాత్మిక జ్యోతిష,వాస్తు,వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములు
మోహన్ పబ్లికేషన్స్ - కోటగుమ్మం, రాజమండ్రి


చ1)డు: చరణాలు ఎన్నివున్నా పల్లవొకటే కదా
కిరణాలు ఎన్నివున్నా వెలుగొక్కటే కదా
శతకోటి భావాలను పలుకు ఎదమారునా
సరిగమలు మారుతున్నా మధురిమలు మారునా ॥మధురమే॥
చ2)మె: ఆ...ఆ..ఆ....ఆ... వేవేల తారలున్నా నింగి ఒకటే కదా
ఎన్నెన్నిదారులున్నా గమ్యమొకటేకదా ఎనలేని రాగాలకు నాదమొకటే కదా
అనుభూతులెన్ని వున్నా హృదయమొకటే కదా ॥మధురమే॥

**రాక్షసుడు (1986)** **గానం : ఎస్.జానకి,బాలు**
**సంగీతం : ఇళయరాజా** **రచన : వేటూరి సుందరరామ్మూర్తి**

ప.మె : ఓ..ఓ..ఓ..మళ్ళీమళ్ళీ ఇది రానిరోజు
మల్లెజాజి అల్లుకున్న రోజు
డు : జాబిలంటి ఈ చిన్నదాన్ని చూడకుంటే నాకు వెన్నెలేది
మె : ఏదో అడగాలని డు :ఎంతో చెప్పాలని
మె : రగిలే ఆరాటంలో వెళ్ళలేను ఉండలేను ఏమికాను
డు : మళ్ళీ మళ్ళీ ఇది రానిరోజు మెమల్లెజాజి అల్లుకున్న రోజు
చ1)డు: చేరువైన రాయబారాలే చెప్పబోతే మాటమౌనం
మె : దూరమైన ప్రేమధ్యానాలే పాడలేని భావగీతం
డు : ఎండల్లో వెన్నెల్లో ఏం చేద్దాం మె :ఒక్కరం ఇద్దరం అవుతున్నా
డు : వసంతాలు ఎన్నొస్తున్నా కోకిలమ్మకబురేదీ
మె : గున్నమామి విరబూస్తున్నా తోటమాలి జాడేదీ
డు : నా ఎదే...తుమ్మెదై సన్నిధే..చేరగా ॥మళ్ళీ॥
చ2)మె: కళ్ళనిండా నీలి స్వప్నాలే మోయలేని వింతమోహం
డు : దేహమునలేవు ప్రాణాలే నీవు కాదా నాకు ప్రాణం
మె : సందెట్లో ఈ మొగ్గే పూయనీ డు :రాగాలే బుగ్గల్లో రాయనీ
మె : గులాబీలు పూయిస్తున్నా తేనెటీగ అతిథేదీ
డు : సందెమబ్బులెన్నొస్తున్నా స్వాతి చినుకు తడిఏదీ
మె : రేవులో నావలా నీ జతే కోరగా ॥జాబిలంటి॥
డు : లలలల.....లలలల..... మె :లలలల....లలలల.....

**ఒకరాధ ఇద్దరు కృష్ణులు (1986)** **గానం : ఎస్.జానకి,బాలు**
**సంగీతం : ఇళయరాజా** **రచన : వేటూరి సుందరరామ్మూర్తి**

ఆలాపన : ఆహా...ఆ.... బృందం : లలలా...
ప.మె : మధురమురళి హృదయరవళి అధరసుధల
యమున పొరలి పొంగే ఎదపొంగే
ఈ బృందా విహారాలలోన నా అందాలు నీవేరా కన్నా

www.mohanpublications.com

ఆధ్యాత్మిక జ్యోతిష,వాస్తు,వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములు
మోహన్ పబ్లికేషన్స్ - కోటగుమ్మం, రాజమండ్రి



డు : మధురమురళి హృదయరవళి ఎదలు కలుపు
ప్రణయ కడలిసాగే సుడిరేగే
ఈ బృందావిహారాలలోన ఎవరున్నారు రాధమ్మ కన్నా..
చ1)మె: గోధూళి వేళల్లో గోపెమ్మ కౌగిట్లో
లేలేత వన్నెచిన్నె దోచే వేళల్లో
డు : పున్నాగ తోటల్లో సన్నాయి సందిట్లో
నాజూకులన్నీ నాకే దక్కేవేళల్లో
మె : పగలో అవతారం రాత్రో శృంగారం ఎదలో తారంగం శ్రీవారికి
డు : రాగాలెన్నైనా వేణువు ఒకటేలే
రూపాలెన్నైనా హృదయం ఒకటేలే
మె : నాదే నీ గీతము ఇక నీదే ఈ సరసాల సంగీతం ॥మధర॥
చ2)డు: హేమంత వేళల్లో లేమందు పందిట్లో
నావీణ ఉయ్యాలుగే నీలో ఈనాడే
మె : కార్తీక వెన్నెల్లో ఏకాంత సీమల్లో
ఆరాధనేదో సాగే అన్ని నీవాయే
డు : ముద్దే మందారం మనసే మకరందం సిగ్గే సింధూరం శ్రీదేవికి
మె : అందాలెన్నైనా – అందేదొకటేలే
ఆరు ఋతువుల్లో – ఆమని మనదేలే
డు : ఆటే అనురాగమూ మనబాటే అందాల అనుబంధం ॥మధుర॥

**స్వాతిముత్యం (1986)** **గానం : ఎస్.జానకి,బాలు**
**సంగీతం : ఇళయరాజా** **రచన : డా.సి.నారాయణరెడ్డి**

ప.మె : మనసు పలికే డు : మనసు పలికే
మె : మౌనగీతం డు : మౌనగీతం
మె : మనసుపలికే మౌనగీతం నేడే....మమతలొలికే డు :మమతలొలికే
మె : స్వాతిముత్యం... డు : స్వాతిముత్యం
మె : మమతలొలికే స్వాతిముత్యం నీవే అణువు
అణువు ప్రణయ మధువు తనువు సుమధనువు
అ : ఊఁ మనసు పలికే మౌనగీతం నేడు
మె : మమతలొలికే స్వాతిముత్యం నీవే
చ1)మె: శిరసుపైని గంగనై మరుల జలకాలాడనీ
డు : మరుల జలకాలాడనీ బృం : ఆ....ఆ....
మె : సగము మేన గిరిజనై పగలు రేయీ ఒదగనీ
డు : పగలు రేయి ఒదగనీ బృం : ఆ...ఆ....

ఆధ్యాత్మిక జ్యోతిష,వాస్తు,వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములు
మోహన్ పబ్లికేషన్స్ - కోటగుమ్మం, రాజమండ్రి


మె : హృదయమేళనలో మధురలాలనలో ॥2
వెలిగిపోనీ రాగదీపం ॥2 వేయిజన్మలుగా
డు : మనసు పలికే మౌనగీతం మె : నేడే
డు : మమతలొలికే స్వాతిముత్యం మె : నీవే
బృం : ఆ...ఆ...

చ2)మె: కానరాని ప్రేమకే ఓనమాలు దిద్దనీ
డు : ఓనమాలు దిద్దనీ బృం : ఆ.....ఆ.....
మె : పెదవిపైని ముద్దునై మొదటి తీపి అద్దనీ
డు : మొదటి తీపి బృం : ఆ.....ఆ......
మె : లలిత యామినిలో.....కలల కౌముదిలో...
డు : లలిత యామినిలో...కలల కౌముదిలో...
మె : కరిగిపోనీ....కాలమంతా ॥2...కౌగిలింతలుగా
డు : మనసు పలికే డు : మనసుపలికే
మె : మౌనగీతం డు : మౌనగీతం
మె : మనసు పలికే మౌనగీతం నేడే మమతలొలికే
డు : మమతలొలికే... మె : స్వాతిముత్యం
మె : మమతలొలికే స్వాతిముత్యం మె : నీవే....
డు : అణువు అణువు ప్రణయ మధువు..తనువు సుమధనువు

**శ్రీకృష్ణసత్య (1971)** **గానం : ఎస్.జానకి,**
**సంగీతం : పెండ్యాల నాగేశ్వరరావు** **రచన : .....**

పల్లవి: మాట మీరగలడా నేగీసిన గీటు దాటగలడా
సత్యావతి మాట మీరగలడా ఆ...ఆ...ఆ..
మాట మీరగలడా ఆ...ఆ....ఆ...
మాట మీరగడా ఆ...ఆ....ఆ...ఆ... మాట మీరగలడా...
చ1) : సతి వలపంతా నావంతేనని – సవతులు వంతు రవంత లేదని
రాగ సరాగ వైభోగలీలల ఆ..ఆ..ఆ..ఆ...ఆ.
రాగ సరాగ వైభోగలీలల భరతకేళి చేసే నా స్వామీ ॥మాట॥
చ2) : నారీ లోకము ఔరా...ఆ...ఆ...ఆ...ఆ....
నారీ లోకము ఔరా..ఆఆ..ఆఆఆ..ఆ.....ఆ...
నారీ లోకము ఔరా ఆఆఆ...ఆఆఆ...ఆఆఆ...
నారీ లోకము ఔరాయనగా – నా సవతులంత తలలు వంచగ
వ్రతము సలుపుదాన ఆ...ఆ....
మాట మీరగలడా ఆఆ...ఆ....ఆ....ఆ...
మాట మీరగలడా నేగీసిన గీటుదాటగలడా

ఆధ్యాత్మిక జ్యోతిష,వాస్తు,వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములు
మోహన్ పబ్లికేషన్స్ - కోటగుమ్మం, రాజమండ్రి



సత్యావతి..మాట మీరగలడా ఆ..ఆ....ఆ..

**మహర్షి (1987)** **గానం : ఎస్.జానకి,బాలు**

**సంగీతం : ఇళయరాజా** **రచన : వెన్నెలకంటి**

ప.డు : మాటరాని మౌనమిది–మౌనవీణగానమిది
మాటరాని మౌనమిది–మౌనవీణగానమిది...
గానమిది నీ ధ్యానమిది–ధ్యానములో నా ప్రాణమిది
ప్రాణమైన మూగగుండె రాగమిది.. ॥మాటరాని॥

చ1)డు: ముత్యాల పాటల్లో కోయిలమ్మ ముద్దారబోసేది ఎప్పుడమ్మా
ఆ పాలనవ్వుల్లో వెన్నెలమ్మ దీపాలు పెట్టేది ఎన్నడమ్మా
మె : ఈ మౌనరాగాల ప్రేమావేశం ఏనాడో ఒకరిసొంతం
ఆకాశదీపాలు జాబిలి కోసం నీకేలా ఇంత పంతం
డు : నింగినేల కూడే వేళా నీకూ నాకూ దూరాలేలా
మె : అందరాని కొమ్మ ఇది కొమ్మచాటు అందమిది
డు : మాటరాని మౌనమిది మౌనవీణ గానమిది

చ2)మె: చైత్రాన కూసేను కోయిలమ్మ గ్రీష్మానికాపాట ఎందుకమ్మా
రేయంతా నవ్వేను వెన్నెలమ్మా నీరెండకానవ్వు దేనికమ్మా
డు : రాగాల తీగల్లో వీణానాదంకోరింది ప్రణయవేదం
చేశారు గుండెల్లో రేగే గాయం పాడింది మధురగేయం
మె : ఆకాశానా తారాతీరం అంతేలేని ఎంతో దూరం
డు : మాటరాని మౌనమిది మౌనవీణగానమిది
మె : అందరాని కొమ్మ ఇది కొమ్మచాటు అందమిది
కూడనిది జతకూడనిది చూడనిది మదిపాడనిది
చెప్పరాని చిక్కుముడి వీడనిది
డు : మాటరాని మౌనమిది మౌనవీణగానమిది
మె : అందరాని కొమ్మ ఇది కొమ్మచాటు అందమిది

**మంచుపల్లకి (1982)** **గానం : ఎస్.జానకి,**

**సంగీతం : రాజన్-నాగేంద్ర** **రచన : వేటూరి సుందరరామ్మూర్తి**

పల్లవి: ఆ...ఆ.... మేఘమా దేహమా మెరవకే ఈక్షణం
మెరిసినా కురిసినా కరుగునే జీవనం
మెరిసినా కురిసినా కరుగునే జీవనం ॥మేఘమా॥

చ1) : మెరుపులతోపాటు ఉరుములుగా దనిరిసారిమదనిస దనిపగా
మూగబోయే జీవస్వరములుగా వేకువ జామున వెన్నెల మరకలుగా
రేపటి వాకిట ముగ్గులుగా ఆ.... స్మృతిలో మిగిలే నవ్వులుగా
వేసవిలో మంచుపల్లకిగా ॥మేఘమా॥

చ2) : పెనుగాలికి పెళ్ళిచూపు పువురాలినవేళ
కళ్యాణం అందాక ఆరాటం ఆశలతో పేరంటం
నాకొక పూమాల తేవాలి నువ్వు అది ఎందుకో ॥మేఘమా॥

**అభినందన (1988)** **గానం : ఎస్.జానకి,బాలు**
**సంగీతం : ఇళయరాజా** **రచన : ఆచార్య ఆత్రేయ**

ప.మె : మంచుకురిసే వేళలో మల్లె విరిసేదెందుకో
దు : మల్లె విరిసే మంచులో మనసు మురిసేదెందుకో
మె : ఎందుకో ఏ విందుకో ఎవరితో పొందుకో
దు : ఎందుకో ఏ విందుకో ఎవరితో పొందుకో ॥మంచు॥
చ1)మె: నీవు పిలిచే పిలుపులో జాలువారే ప్రేమలో
జలకమాడి పులకరించే సంబరంలో
దు : జలదరించే మేనిలో తొలకరించే మెరుపులో
ఎందుకా ఒంపులో ఏమిటా సొంపులో ॥మంచు॥
చ2)దు: మొలకసిగ్గుబుగ్గలో మొదటి ముద్దు ఎప్పుడో
మన్మధునితో జన్మవైరం చాటినపుడో
మె : ఆరిపోని తాపము అంతుచూసేదెప్పుడో
మంచులే వెచ్చని చిచ్చులైనప్పుడో ॥మంచు॥
ఇద్దరు: మంచుకురిసే వేళలో...

**జగమే మాయ (1973)** **గానం : ఎస్.జానకి,**
**సంగీతం : సత్యం** **రచన : ....**

పల్లవి: మూగతనం మానుకో దొరబాబూ బేలతనం వదులుకో చినబాబూ
నవ్వ గలిగిందె మనసోయి బాబూ
నడవ గలిగిందె బ్రతుకోయి బాబూ తెలిసిందా..మా బాబూ....
చ1) : మువ్వల్లె గలగల మోగిపో-చిలిపి గువ్వల్లె అలఅలా సాగిపో
పిల్లగాలి నడిగీ అల్లరి నేర్చుకో
నీలిమబ్బు నడిగీ మమతలెన్నో కూర్చుకో
తెలిసిందా మా బాబూ... ॥మూగ॥
చ2) : కలలెన్నో నీకోసం కాచుకున్నాయి
అవి పండాలని మాకళ్ళు వేచి వున్నాయి
చీకటిని చిలకాలి వెన్నెలే తియ్యాలి
వెన్నెల్లో మాబాబు నూరేళ్ళు గడపాలి-తెలిసిందా మా బాబూ....॥మూగ॥

**పడమటి సంధ్యారాగం (1987)** **గానం : ఎస్.జానకి,**
**సంగీతం : ఎస్.పి.బాలు** **రచన : తాళ్ళపాక అన్నమాచార్య**

పల్లవి: ముద్దుగారే యశోద ముంగిట ముత్యము వీడు
తిద్దరాని మహిమల దేవకీ సుతుడు ॥ముద్దు॥

www.mohanpublications.com

ఆధ్యాత్మిక జ్యోతిష,వాస్తు,వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములు
మోహన్ పబ్లికేషన్స్ - కోటగుమ్మం, రాజమండ్రి



చ1) : అంతనింత గొల్లెతల అరచేతి మాణికము
పంతమాడే కంసుని పాలి వజ్రము
కాంతుల మూడులోకాల గరుడ పచ్చబూస
చెంతల మాలో నున్న చిన్నకృష్ణుడు ॥ముద్దు॥

చ2) : రతికేళి రుక్మిణికి రంగుమోవి పగడము
మితి గోవర్ధనపు గోమేధికము
సతమై శంఖచక్రాల సందుల వైఢూర్యము
గతియై మమ్ముకాచేటి కమలాక్షుడు ॥ముద్దు॥

చ3) : కాళింగుని తలలపై గప్పిన పుష్యరాగము
యేలేటి శ్రీవేంకటాద్రి యింద్రనీలము
పాల జలనిధిలోన బాయని దివ్యరత్నము
బాలుని వలె దిరిగీ బద్మనాభుడు ॥ముద్దు॥

**సాగర సంగమం (1983)** **గానం : ఎస్.జానకి,బాలు**
**సంగీతం : ఇళయరాజా** **రచన : వేటూరి సుందరరామ్మూర్తి**

ప.మె : మౌనమేలనోయి మౌనమేలనోయి ఈ మరపురాని రేయి
ఇక మౌనమేలనోయి ఈ మరపురాని రేయి
ఎదలో వెన్నెల వెలిగే కన్నుల ఎదలో వెన్నెల
వెలిగే కన్నుల తారాడే హాయిలో ఇక ॥మౌన॥

చ1)దు: పలికే పెదవి వణికింది ఎందుకో – ఒణికే పెదవి వెనకాల ఏవిటో
మె : కలిసే మనసుల విరిసే వయసుల ॥2
దు : నీలి నీలి పూసులు లేతగాలి బాసలు మె :ఏవేమో అడిగినా ఇక

చ2)మె: హిమమే కురిసే చందమామ కౌగిట–సుమమే విరిసే వెన్నెలమ్మ వాకిట
దు : ఇది ఏడడుగుల వలపు మడుగుల ॥2
మె : కన్నెయీడు ఉలుకులు కంటిపాప కబురులు
దు : ఎంతెంత తెలిసినా ॥మౌన॥

**మయూరి (1985)** **గానం : ఎస్.జానకి,బాలు**
**సంగీతం : బాలు** **రచన : వేటూరి సుందరరామ్మూర్తి**

ప.దు : మౌనం గానం మధురం మధురాక్షరం
మె : దేహం ప్రాణం కలిపే మంత్రాక్షరం
దు : నయన సంగీతం మె :హృదయ సందేశం
దు : ఈ సంధ్య దీపాలు వెలిగిన గుడిలో
మె : మౌనం గానం మధురం మధురాక్షరం
దు : దేహం ప్రాణం కలిపే మంత్రాక్షరం

చ1)మె: చైత్రపవనాలు వీచే మైత్రి గంధాలు పూసేను

www.mohanpublications.com

ఆధ్యాత్మిక జ్యోతిష,వాస్తు,వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములు
మోహన్ పబ్లికేషన్స్ - కోటగుమ్మం, రాజమండ్రి


డు : వయసు ముంగిళ్ళుతీసి వలపులే ముగ్గులేసేను
మె : సుమ వీధుల్లో భ్రమరాలెన్నో డు :చెలికన్నుల్లో భ్రమరాలెన్నో
బృం : ఆ....ఆ....ఆ...ఆ.......
మె : సాగేనులే శ్రుతిలో కృతిగా ॥మౌనం॥
చ2)డు: అరుణ చరణాలలోనే హృదయకిరణాలు వెలిగేను
మె : ముదిత పాదాల మువ్వే మువ్వగోపాల పాడును
డు : అవి మోహాలో మధుదాహాలో
మె : చెలిహాసాలో తొలిమాసాలో బృం :ఆ.....ఆ......ఆ.....ఆ......
డు : హంసధ్వని కళలే....కనగా.... ॥మౌనం॥

**పంతాలు-పట్టింపులు (1968)** **గానం : ఎస్.జానకి,ఎల్లారీశ్వరి**
**సంగీతం : పెండ్యాల నాగేశ్వరరావు** **రచన : ఆరుద్ర**

ప.మె : రమ్మంటే రాడు పెద్ద సోగ్గాడహో సోగ్గాడు ॥2
ఎ : రంగేళినంటాడు సోగ్గాడు వట్టి కంగారు
పడతాడు సోగ్గాడు రమ్మంటె రాడు పెద్ద సోగ్గాడహో సోగ్గాడు
చ1)జా: ఈదులన్ని కాస్తాడు సోగ్గాడు ఈలవేసి
నక్కుతాడు సోగ్గాడు ఊసులాడబోయి
ఆ పిల్లగాడు భలే ఉబలాటపడతాడు సోగ్గాడు ॥రమ్మంటె॥
చ2)ఎ: సిటికేసి పిలుస్తాడు పోరగాడు కళ్ళు సిట్లించి
సూస్తాడు పోరగాడు సెంగు తాకితెసాలు
సక్కనోడు ఒళ్ళు సెమటబోసి వణకుతాడు సోగ్గాడు ॥రమ్మంటె॥
చ3)జా: అహ నడుము సిన్నది నాజూకైనది నారాణి
అంటాడు సోగ్గాడు ఊరవతల పిల్లవూరిందిలే
అయ్యో ఉలకడు పలకడు సోగ్గాడు ॥రమ్మంటె॥
చ4)ఎ: సెంటుపూసుకొస్తాడు సిలకరాజు జంటకూడమంటాడుజమీందారు
ఇద్దరు: తాళి కట్టమంటె ఆ దరమరాజు
తనదారి చూసుకుంటాడు సోగ్గాడు... ॥రమ్మంటె॥

**జగదేకవీరుడు-అతిలోకసుందరి(1990)** **గానం : ఎస్.జానకి,బాలు**
**సంగీతం : ఇళయరాజా** **రచన : వేటూరి సుందరరామ్మూర్తి**

ప. డు : యమహో నీయమాయమా అందం-చెలరేగింది ఎగాదిగా తాపం
మె : నమహో నీ ఝుమాఝుమా వాటం-సుడిరేగింది ఎడాపెడా తాళం
డు : ఫోజుల్లో నేను యముడంటివాడ్ని-మోజుల్లో నీకు మొగుడంటి వాడ్ని
మె : అల్లారు ముద్దుల్లో గాయం
విరబూసింది పువ్వంటి ప్రాయం... ॥యమహో॥
చ1)మె: నల్లని కాటుకపెట్టి గాజులుపెట్టి గజ్జాకట్టి

www.mohanpublications.com

గుట్టుగా సెంటుకొట్టి వడ్డాణాలే వంటికి పెట్టి
తెల్లని చీరకట్టి మల్లెలు చుట్టి కొప్పునపెట్టి
పచ్చనీ పాదాలకు ఎర్రని బొట్టు పారాపెట్టి
చీకటింట దీపామెట్టి చీకూచింత పక్కానెట్టి
నిన్ను నాలో దాచిపెట్టి నన్ను నీకు దోచుపెట్టి
దు : పెట్టుపోతావద్దే చిట్టెంకి చేయిపట్టి పట్టిన్నాడే
ఊసే వల్లంకి పెట్టేది మూడే ముళ్ళమ్మి
నువు పుట్టింది నాకోసమమ్మో ఇక నీ సొగసు
నా వయసు పేనుకునే ప్రేమలలో యమహా.. ॥నీయమా॥
చ2)దు: పట్టెమంచమేసిపెట్టి పాలుపెట్టి పండుపెట్టి
పక్కమీద పూలుగొట్టి పక్కా పక్కా నొళ్ళు పెట్టి
ఆకులో వక్కాపెట్టి సున్నాలెట్టి చిలకాబెట్ట
ముద్దగా నోట్లో పెట్టి పరువాలెన్ని పండాబెట్టి
చీరగుట్టు సారిపెట్టి సిగ్గులన్నీ ఆరబెట్టి
కళ్ళలోన ఒట్టులెట్టి కౌగిలింత మాటూపెట్టి
మె : ఒట్టేపెట్టి ఒగ్గేసాకా మామా నిను ఒళ్ళోపెట్టి
లాలించేది ప్రేమ పెట్టేయి సందె సీకట్లోనా
నను చుట్టేయి కౌగిలింత ఇక ఆ గొడవా ఈ
చొరవా ఆగవులే అలజడిలో యమహో.... ॥నీయమా॥

**రామచిలుక (1978)** **గానం : ఎస్.జానకి,**
**సంగీతం : సత్యం** **రచన : వేటూరి సుందరరామ్మూర్తి**

ఆలాపన : ఆ...ఆ....ఆ....ఆ..
పల్లవి: రామచిలుక పెళ్ళికొడుకెవరే
మాఘమాసం మంచిరోజు మనువాడే పెళ్ళికొడుకెవరే... ॥రామ॥
చ1) : ఏరులాంటి వయసు–ఎల్లువైన మనసు
ఎన్నెలాంటి వన్నెచూసి–ఎవరొస్తారో
ఏరులాంటి వయసు – ఎల్లువైన మనసు
ఎన్నెలాంటి వన్నెచూసి–ఎవరొస్తారో
తుళ్ళిపడకే తుళ్ళిపడకే కన్నెపువ్వా
తుమ్మెదెవరో రాకముందే – ఈడూకోరే తోడుకోసం
గూడువెతికే కన్నె మనసా ॥రామ॥
చ2) : ఊరుదాటే చూపు–చూపుదాటే పిలుపు
ఆరుబైట అందమంతా –ఆరబోసెనే
ఊరుదాటే చూపు చూపుదాటే పిలుపు

www.mohanpublications.com

ఆరుబైట అందమంతా ఆరబోసెనే
గోరువంకా గోరువంకా మారినంగా
కోరుకున్న జంటకోసం ఆశలెన్నో
అల్లుకున్న అంతలోనే ఇంత ఉలుకా ॥రామ॥

**రావణుడే రాముడైతే (1979)** **గానం : ఎస్.జానకి,బాలు**
**సంగీతం : జి.కె. వెంకటేష్** **రచన : వేటూరి సుందరరామ్మూర్తి**

ఆలాపన : మె : ఆ...ఆ...ఆ...ఆహా
ప. డు: రవివర్మకే అందని ఒకే ఒక అందానివో
రవిచూడని వాడని నువ్వు నాదానివో ॥రవి॥
చ1)డు: ఏ రాగమో తీగదాటి ఒంటిగా నిలిచే
ఏ యోగమో నన్నుదాటి జంటగా పిలిచే
ఏ మూగ భావాలో అనురాగ యోగాలై
మె : ఆ..ఆ..ఆ....ఆ....ఆహా డు :ఆ...పాటలే పాడనీ
చ2)డు: ఏ గగనమో కురులజారి నీలమైపోయే
ఏ ఉదయమో నుదుటజేరి కుంకుమైపోయే
ఆ కావ్య కల్పనలే నీ దివ్య శిల్పాలై
మె : ఆ....ఆ.....ఆ.....ఆహా డు :కదలాడనీ ఆడనీ... ॥రవి॥

**చెల్లెలి కాపురం (1971)** **గానం : ఎస్.జానకి,పి.బి.శ్రీనివాస్,బృందం**
**సంగీతం : కె.వి.మహదేవన్** **రచన : దేవులపల్లి**

సాకీ.మె: ఈదారి నా స్వామి నడిచేనే పాదాల జాడలు ఇవిగోనే
ప.మె : రానేవచ్చాడు తీరా తానే వచ్చాడు కృష్ణుడు ॥2
పొదరింట లెండే పొగడ గోరింట ॥రానే॥
బృం: ఎవరే....ఎవరే...ఎవరే....
అ.ప.: మువ్వల మురళిని నవ్వే పెదవుల ముద్దాడే వాడే నన్నేలువాడు
కన్నుల చల్లని వెన్నెల జల్లుల విరజిమ్మేవాడే నన్నేలువాడు
బృం: ఓహో...ఓహో..ఓహో...ఈ నల్లని రూపము చూసి
ఈ పిల్లసోయగము వలచి వ్రేపల్లె విడిచి
రేయెల్ల నడిచి మన పల్లెకు దయచేశాడటే
లేవంటే పొదరింట లెండే పొగడ గోరింట ॥రానే॥
డు : అటు అడుగిడితే నాతోడు-ఇటు చూడు
ఇట నిరిచినాడు నీకోసం-నీలాప్రియుడు
అటు అడుగిడితే నాతోడు-ఇటుచూడు
వలచి వలచివచ్చినదెవరో-పిలిచి పిలిచి
అలసిన ఈ పిల్లగ్రోవివినదుగు-ఇటుచూడు

www.mohanpublications.com

మె : కృష్ణా ఏలస్వామీ దయమాలి
ఈ దీనురాలిని ఎగతాళి–నీ కళ్ళ ఎదుట నిలువలేని
నీడకైనా నోచుకోని రేయికన్నా
నల్లనైనా దీనురాలిని ఎగతాళి
డు : కనులకు తోచేది కాదు సోయగము–మనసులో పూచేటి మధురిమగాని
నీ చెలులు చూచేది నీ బాహ్యమూర్తి–నేను వలచేది నా నీలలో దీప్తి

**బుల్లెమ్మ బుల్లోడు (1972)** **గానం : ఎస్.జానకి,**
**సంగీతం : సత్యం** **రచన : దాశరథి/రాజశ్రీ**

ఆలాపన : రాజా రాజా రాజా
పల్లవి: పిలుపు నాదేనురా నీ నీడగా – నీతోడుగా నీవెంట వుంటానురా
నినువీడి పోలేనురా రాజా రాజా
చ1) : నీ ముందు నేనిలిచినా నినుచేరుకోలేనురా
ఏ చోట నేనున్నా నీ కోసమే నేనురా
మరుజన్మలోనైనా నీ దానౌతానురా – ఈ బంధము అనుబంధము
కడలేని కథరా దొరా కడలేని కథరా దొరా... ॥రాజా॥
చ2) : పల్లవిలేని పాటనురా పగలే చూడని రేయినిరా
కరిగిన కలనేనురా రాజా కదలని శిలనైతిరా ఆ
పల్లవిలేని పాటనురా పగలే చూడని రేయినిరా
కరిగిన కలనేనురా రాజా కదలని శిలనైతిరా–ఈ బంధము
అనుబంధము కడలేని కథరా దొరా...కడలేని కథరా దొరా...॥రాజా॥

**ఆదిత్య 369 (1991)** **గానం : ఎస్.జానకి,బాలు**
**సంగీతం : ఇళయరాజా** **రచన : వెన్నెలకంటి**

ప.డు : రాసలీలవేళ రాయబారమేల–మాటే మౌనమై మాయచేయనేల
మె : రాసలీల వేళ రాయబారమేల–మాటే మౌనమై మాయచేయనేల
చ1)మె: కౌగిలింత వేడిలో కరిగే వన్నె వెన్నెలా
తెల్లబోయి వేసవి చల్లె పగటి వెన్నెల
డు : మోజులన్ని పాడగ జాజిపూల జావలి
కందెనేమో కౌగిట అందమైన జాబిలి
మె : తేనె వానలోన చిలికే తీయనైన స్నేహము
అ : మేని వీణలోన పలికే సోయగాల రాగము
మె : నిదురరాని కురుదులేని ఎదలలోన సొదలుమాని ॥రాసలీల॥
చ2)డు: మాయచేసి దాయకు సోయగాల మల్లెలు
మోయలేని తీయని హాయిపూల జల్లులు
మె : చేరదీసి పెంచకు భారమైన యవ్వనం
దోరసిగ్గు తుంచకు ఊరుకోదు ఈ క్షణం

www.mohanpublications.com

ఆధ్యాత్మిక జ్యోతిష,వాస్తు,వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములు
మోహన్ పబ్లికేషన్స్ - కోటగుమ్మం, రాజమండ్రి


డు : చేపకళ్ళ సాగరాల అలల ఊయలూగనా
మె : చూపుముళ్ళు ఓపలేను కలలు తలుపు తీయనా
డు : చెలువసోకు కలువరేకు చలువసోకి నిలువనీదు ॥రాసలీల॥

**ముగ్గురు మొనగాళ్ళు (1994)** గానం : ఎస్.జానకి,బాలు
**సంగీతం : కీరవాణి** రచన : వేటూరి సుందరరామ్మూర్తి

ప.మె : రాజశేఖరా ఆగలేనురా–సైగలో స్వరాలనే మీటి చూడరా
డు : ఓ సఖీ చెలీ తేనె జాబిలీ తీరని సుఖాలలో తీపి ఆశలో... ॥రాజ॥
చ1)డు: చాటుగా తెరచాటుగా కసికాటులో పెదవే
మె : మాటుగా అలవాటుగా ఒడిపాఠమే చదివే
డు : చిరుచిత్రాలలో నడుమే అడిగే వగలే
మె : మధుపంతాలతో నలిగే నడుమే సగమే
డు : శృంగార గంథం పొంగేటివేళ మరిగేమత్తులో ॥రాజ॥
చ2)మె: కొంటెగా నడిరాతిరి చలిమంటలే పుడితే
డు : జంటలో కసిచాకిరి గిలిగింతలే కోరితే
మె : గురి చూసేయనా ఎదనే ఎగసేసుడిలో
డు : తెర తీసేయవా ఎదలే కరిగే బరిలో
మె : నాలేత ఒళ్ళు నీ చూపుముళ్ళు సెగలే తగిలే రేయిలో ॥రాజ॥

**దానవీరశూరకర్ణ (1977)** గానం : ఎస్.జానకి,
**సంగీతం : పెండ్యాల నాగేశ్వరరావు** రచన : డా॥సి.నారాయణరెడ్డి

సాకీ : ఓ..కురుసార్వభౌమా...ఓ...కురుసార్వభౌమా....
పల్లవి: రారా...ఇటురారా...రసిక రాణ్మౌళీ
కొసరి తేలించరా కుసుమ శరకేళీ ॥రారా॥
చ1) : ఆ చుక్కలదొర సోయగమ్మునే ధిక్కరించు జిగికాడా
చక్కెరవింటి జోడునే వెక్కిరించు వగకాడా
హైసరే నీమైసిరి మాయురే నీ మగసిరి
మొలక మీసమున లలిత హాసమును మలచుకున్న రారేరా... ॥రారా॥
చ2) : నిద్దపు టద్దపు ముద్దుల చెక్కిట నిలుపరా నెలవంకలు
కెంపుల సొంపులు గిలుకుమోవి ముద్రింపరా మధురేఖలు
ఎల నిగారపున్నడలతో కళలొలకరించు పొన్నాడలితో
నిను వరించి కలవరించి వేచిన ప్రణయవల్లనిరా
కురువరా....వీరా... ॥రారా॥

**శ్రీదేవి (1970)** గానం : ఎస్.జానకి,బాలు
**సంగీతం : జి.కె.వెంకటేష్** రచన : దాశరథి

ప.డు : రాశాను ప్రేమలేఖలెన్నో దాచాను ఆశలన్ని నీలో

భువిలోన మల్లియలాయె దివిలోన తారకలాయె నీ నవ్వులే ॥రాశాను॥
చ1)దు: కొమ్మల్లో కోయిలమ్మ కోయన్నది ॥2
నా మనసు నిన్నే తలచి ఓయన్నది
మురిపించే ముద్దు గులాబి మొగ్గేసింది
చిన్నారి చెక్కిలికేమో సిగ్గేసింది ॥రాశాను॥
చ2)మె: ఆ...ఆ...ఆ...ఆ....
నీ అడుగుల సవ్వడి వుంది నా గుండెలో
నీ చల్లని రూపం వుంది నా కనులలో
నాలోని సోయగమంతా విరబూసెలె ॥2
మనకోసం స్వర్గాలన్నీ దిగివచ్చెనులే
రాశాను ప్రేమలేఖలెన్నో దాచాను ఆశలన్ని నీలో
దు : భువిలోన మల్లియలాయె దివిలోన తారకలాయె నీ నవ్వులే
చ3)దు: ఊఁ ఊఁ ఆ...ఆ....ఆ.... అందాల పయ్యెద నేనై ఆటాడనా
మె : ఆ....ఆ..... దు :కురులందు కుసుమము నేనై చెలరేగనా
మె : ఆ...ఆ...నీచేతుల వీణనునేనై పాటపాడనా
నీ పెదవిని గుసగుస నేనై పొంగిపోదనా ॥రాశాను॥
దు : లలల...లలల...లలలల... మె :ఆ....ఆ.....ఆ.....ఆ.....

**పట్టుకుంటే లక్ష (1971)** **గానం : ఎస్.జానకి,ఘంటసాల**
**సంగీతం : ఘంటసాల** **రచన : జి.వెంకటరత్నం**

ప.మె : రెడీ రెడీ రెడీ...ఎందుకైన మంచిది
విల్‌యూ ప్లీజ్ గెట్ రెడీ... విల్‌యూ ప్లీజ్ గెట్ రెడీ....
దు : రెడీ రెడీ రెడీ...ఎందుకైన మంచిది
విల్‌యూ ప్లీజ్ గెట్‌రెడీ... విల్‌యూ ప్లీజ్ గెట్ రెడీ...
చ1)దు: కూలిస్తే గొంతుకోయురాబందులు
మె : కళ్ళుమూసుకున్న నిషా కామందులు
దు : అడుగడుగున ఉన్నారు మె :హద్దు మీరుతున్నారు
దు : భూమాతను బంతిలా ఆటలాడుచున్నారు
మె : కబడ్డార్ దు : కబడ్డార్
ఇద్దరు: కబడ్డార్ ॥ఇ : రెడీ॥
చ2)మె: నీ పక్కన పొంచివున్న బాకులు
దు : నిక్కినిక్కి చూస్తున్నవి బాంబులు
మె : అణువణువున చీకటి అణగారని ఆకలి
ఇ : పెంచుతున్న లోకానికి ఇదే ఇదే హెచ్చరిక
మె : కబడ్డార్... దు : కబడ్డార్

www.mohanpublications.com

ఆధ్యాత్మిక జ్యోతిష,వాస్తు,వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములు
మోహన్ పబ్లికేషన్స్ - కోటగుమ్మం, రాజమండ్రి


ఇ : కబడ్దార్... ॥ఇ : రెడీ॥
చ3)దు: ఊరు సద్దుమణిగిందని మేను మరువకు
చల్లగుండె కాళరాత్రి ఇదే మరవకు
మె : వెన్నుపోటు పొడవాలని కాచుకుని కూర్చున్నది
దు : అందుకనే చెబుతున్నా ముందుగనే మేలుకో
మె : కబడ్దార్.... దు : కబడ్దార్....
ఇ : కబడ్దార్... ॥ఇ : రెడీ॥

**జ్వాలాద్వీప రహస్యం (1965)** **గానం : ఎస్.జానకి,**
**సంగీతం : ఎస్.పి.కోదండపాణి** **రచన : డా.సి.నారాయణరెడ్డి**

ఆలాపన : ఓ...ఓ...ఓ...ఓ...రావోయీ ఈ..ఈ...
పల్లవి: రావోయీ రావోయీ ఈ...ఈ...ఈ...
ఓ...ఓ...ఓ...నా రాజువి నీవోయి
నారాజువి నీవోయి-ఎవ్వరులేరు సవ్వడి లేదు
రవ్వల మేడకు రావాయే రావో యీ
నా రాజువి నీవోయి...నా ఆ....రాజువి నీవోయీ....
చ1) : ఆహ్హాహ్హా....(నవ్వు)
ఎటుపోదామని అనుకున్నావు - కటిక రాళ్ళపై కూర్చున్నావు
బొండుమల్లియల చిందులు-పండు వెన్నెలల
పానుపు లేదా లేరా... పిలిచే చెలిని కనలేవా.... ॥రావోయీ॥
చ2) : ఇహిఁహిఁహిఁ.....(నవ్వు)
ఘుమ ఘుమలాడే రమణిని నేను
కోరికలూరే కోమలి నేను-వన్నెకాడ నిను వదలగ లేను
నన్నలరించగ వున్నావు ఇక-నా బంధము విడిపోలేవు నా...
రాజువి నీవోయి నా...రాజువి నీవోయి... ॥రావోయీ॥

**శ్రీవారి ప్రేమలేఖ (1984)** **గానం : ఎస్.జానకి,బాలు**
**సంగీతం : రమేష్‌నాయుడు** **రచన : వేటూరి సుందరరామ్మూర్తి**

ప.దు : లిపిలేని కంటిబాస...తెలిపింది చిలిపి ఆశ
నీ కన్నుల కాటుక లేఖలలో నీ సొగసుల కవితా రేఖలలో
ఇలా ఇలా చదవనీ నీ లేఖనీ ప్రణయలేఖనీ....
మె : బదులైనలేని లేఖ బతుకైన ప్రేమలేఖ...
నీ కౌగిట బిగిసిన కాంక్షలతో నీ కవితలు నేర్పిన
ప్రాసలతో ఇలా ఇలా రాయనీ - నా లేఖనీ ప్రణయలేఖనీ
దు : లిపిలేని కంటిబాస... మె :తెలిపింది చిలిపి ఆశ...
చ1)దు: అమావాస నిశిలో కోటితారలున్న ఆకాసం

ఆధ్యాత్మిక జ్యోతిష,వాస్తు,వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములు
మోహన్ పబ్లికేషన్స్ - కోటగుమ్మం, రాజమండ్రి


ఎదుగుతోంది వేదనతానై విదియనాటి జాబిలికోసం
మె : వెలుగునీడలెన్నున్నా వెలగలేని ఆకాశం
డు : లలలల మె : ఆఆఆ...
డు : లలలల మె : ఆఆఆ...
డు : తనన తనన తనన...
మె : ఎదుగుతోంది వెన్నెలతానై ఒక్కనాటి పున్నమికోసం ॥లిపి॥
చ2)డు: అక్షరాల నీడలలో నీజాడలు చూసుకునీ
ఆ పదాల అల్లికలో నీ పెదవులు అద్దుకునీ
మె : నీ కంటికి పాపను నేనై నీ ఇంటికి వాకిలి నేన
గడపదాటలేక నన్నే గడియ వేసుకున్నాను
డు : ఘడియైనా నీవులేక నడవలేక ఉన్నాను.. ॥బదులైన॥

**అభినందన (1988)** **గానం : ఎస్.జానకి,బాలు**
**సంగీతం : ఇళయరాజా** **రచన : వేటూరి సుందరరామ్మూర్తి**

ఆలాపన : ఆ....ఆ.....ఆ.....
ప.డు : రంగులలో కలవో ఎదపొంగులలో కళవో
నవ శిల్పానివో రతి రూపానివో-తొలి ఊహల ఊయలవో ॥రంగుల॥
చ1)డు: కాశ్మీర నందన సుందరివో -కాశ్మీర నందన సుందరివో
కైలాస మందిన లాస్యానివో ఆమని పూచే యామినివో
మె : ఆ.... డు : ఆమనిపూచే యామినవో
మె : ఆ.... డు : మరుని బాణమో
మె : ఆహో... డు : మధుమాస గానమో..
మె : ఆహోc.....
డు : నవపరిమళాల పారిజాత సుమముల
మె : రంగులలో కలనై-ఎదపొంగులలో కళనై
నవ శిల్పాంగినై రతి రూపాంగినై -నీఊహల ఊగించనా...॥రంగుల॥
చ2)డు: ముంతాజ అందాల తానివో షాజాను
అనురాగ సౌధానివో లైలా కన్నుల ప్రేయసివో
మె : ఆ....... డు : లైలా కన్నుల ప్రేయసివో
మె : ఆ....... డు : ప్రణయగీతమో
మె : ఆ...... డు : నా విరహతాపమో
మె : ఆ.......
డు : నా చిత్రకళను చిత్రచిత్ర రథమో
మె : రంగులలో కళనో డు : దడదడాడడడా
మె : ఎద పొంగులలో కళనై డు : దడదడాడడడా

www.mohanpublications.com

ఆధ్యాత్మిక జ్యోతిష,వాస్తు,వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములు
మోహన్ పబ్లికేషన్స్ - కోటగుమ్మం, రాజమండ్రి



మె : నవశిల్పాంగినై రతి రూపాంగినై – నీ ఊహల ఊగించనా

**తోడూనీడ (1965)** **గానం : ఎస్.జానకి,పి.బి.శ్రీనివాస్**

**సంగీతం : కె.వి.మహదేవన్** **రచన : ఆచార్య ఆత్రేయ**

ప.దు : వలపులోని చిలిపితనం ఇదేలే–నీచెలిమిలోని గట్టి చిక్కు అదేలే॥వలపు॥
మె : వలపులోని చిలిపితనం ఇదేలే–నీచెలిమిలోని గట్టి చిక్కు అదేలే
చ1)మె: కన్నులకీ అల్లరి నేర్పినది ఎవ్వరూ
మనసులోన జొరపడిన మగసిరిగల ధీరుడూ
దు : అంతధీరుడీనాడూ ఏమైనాడూ ॥2
నీ ఇంతగుండెలోన ఇమిడి పోయినాడూ ॥2 ॥దు :వలపు॥
చ2)మె: తెలిసీ తెలియని మనసు తెరచినది ఎవ్వరూ
లోనికి రాగానే మూసినదెవ్వరూ ఎవ్వరూ
దు : తీయని కలలను తినిపించిన దెవ్వరూ ॥2
తినిపించీ చిటికెలోన ఓడించినదెవ్వరూ ॥వలపు॥
చ3)దు: చలివేసే వేళలో వేడైనది ఎవ్వరూ
వేడైన విరహంలో తోడైనది ఎవ్వరూ
మె : నాలోన వుండి నాకు నీడైనది ఎవ్వరూ ॥2
తోడునీడగా ఉండి దోచినది ఎవ్వరూ ॥2
దు : వలపులోని చిలిపితనం ఇదేలే ఇ :నీ చెలిమిలోని గట్టి చిక్కు అదేలే

**ఇంటింటి రామాయణం (1979)** **గానం : ఎస్.జానకి,బాలు**

**సంగీతం : రాజన్-నాగేంద్ర** **రచన : వేటూరి సుందరరామ్మూర్తి**

ప.దు : వీణవేణువైన సరిగమ విన్నావా
మె : ఓ...తీగరాగమైన మధురిమ కన్నావా...
దు : తనువు తహతహలాడాల చెలరేగాల
చెలి ఊగాల ఉయ్యాలలీవేళలో... ॥వీణ॥
చ1)మె: ఊపిరి తగిలిన వేళ నే వంపులు తిరిగినవేళ
నా వీణలో నీ వేణువే పలికే రాగమాల
దు : ఆ...ఆ...ఆ లలలా ఆ...చూపులు రగిలినవేళ
ఆ చుక్కలు వెలిగిన వేళ నా తనువున
అణువణువున జరిగే రాసలీల ...ఆ... ॥వీణ॥
చ2)దు: ఎదలో అందం ఎదుట ఎదుటే వలచిన వనిత
నీ రాకతో నాతోటలో వెలసే వనదేవత
మె : ఆ...ఆ...లలలా....ఆ....కదిలే అందం కవిత
అది కౌగిలికొస్తే యువత నా పాటలో
నీ పల్లవే నవతా..నవ్యమమతా... ॥వీణ॥

www.mohanpublications.com

ఆధ్యాత్మిక జ్యోతిష,వాస్తు,వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములు
మోహన్ పబ్లికేషన్స్ - కోటగుమ్మం, రాజమండ్రి



**శ్రీకాకుళం ఆంధ్రమహావిష్ణుకథ (1966)** **గానం : ఎస్.జానకి,**

**సంగీతం : పెండ్యాల నాగేశ్వరరావు** **రచన : పింగళి**

పల్లవి: వల్లభా..ప్రియవల్లభా - వల్లబా...ప్రియవల్లభా నాలోవలెనే
నీలోనూ జిలిబిలి వూహలుసాగేనా-కలవరములు చెలరేగేనా॥వల్లభా॥

చ1) : అపుడే విరిసిన పూవులలో-గుప్పుమనే పరిమళమువలె
బుగ్గలకావిరి తగిలేనా-సిగ్గులు సెగలై చెలగేనా... ॥వల్లభా॥

చ2) : చంద్రుని చూసిన సంద్రంలో-సందడి చేసే అలలవలె
కొల్లగ మమతలు లేచేనా-చల్లగ వలపులు వీచేనా... ॥వల్లభా॥

**ఆరాధన (1976)** **గానం : ఎస్.జానకి,మహ్మద్‌రఫీ**

**సంగీతం : ఎస్.హనుమంతరావు** **రచన : డా॥సి.నారాయణరెడ్డి**

డు : లైలా...నిరుపేద మనసునే మురిపించి నీవు
రతనాల మహలులో నిదురించినావా

మె : బంగారు గూటిలో పడివున్న చిలుకను
పెదవి దాటగలేని ఒకమూగ పిలుపును

డు : ఇకనైన నను చేరరాదా ఒకసారి నీ మోము
తిలకించనీవా ఇకనైన నను చేరరాదా

డు : (వచనం) అందని పండును కోరి ఆశపడే వెర్రివాడా
అంతి లైలాను వలచే అర్హత నీకెక్కడిదిరా
బ్రతుకు మీద ఆశవుంటే పారిపోరా ఇప్పుడే...

డు : (వచనం) ప్రేమించిన వాడెవ్వడు పిరికివాడు కాడు
అనురాగ ప్రవాహాన్ని అడ్డగించలేడెవ్వడు....
ఎవ్వరెంత కాదన్నా మా అనుబంధం శాశ్వతం...
లైలాకే నా జీవితం అలనాడే అంకితం...

డు : (వచనం) ఏయ్ నోర్ముయ్ వదరుబోతా పెట్టండి కత్తుల బోనులో
నిలబెట్టండి నిలువెత్తు గోతిలో పాతిపెట్టండి

డు : కత్తులు ఛేదించలేవు నిప్పులు దహియింపలేవు
స్వచ్ఛమైన మా ప్రేమను ఏ శక్తులు బంధింపలేవు
అనురాగమన్నదీ విడదీయలేనిదీ
అది వున్న మదిలోనే ఆ దైవమున్నది ఆ దైవమున్నది
కులముతో పనిలేనిది ధనముతో కొనలేనిదీ ॥2
దేవుడిచ్చిన వరమిదీ మనిషి ఎన్నడు మానలేనిదీ
అనురాగమన్నదీ విడదీయలేనిదీ అదివున్న మదిలోనే
ఆ దైవమున్నది ఆ దైవమున్నది
విరబూసే పూలలో మా చిరునవ్వులే వుంటాయి

www.mohanpublications.com

ఆధ్యాత్మిక జ్యోతిష,వాస్తు,వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములు
మోహన్ పబ్లికేషన్స్ - కోటగుమ్మం, రాజమండ్రి



కదిలే చిరుగాలిలో మా కనుల బాసలుంటాయి
పొంగే కెరటాలలో మా పెదవుల మాటలుంటాయి
కురిసే మేఘాలలో మాకన్నీటి ధారలుంటాయి
నేల ఉన్నంతకాలం...గాలి ఉన్నంత కాలం...
నీరు ఉన్నంతకాలం...నిప్పు ఉన్నంత కాలం...
వెలుతురున్నంతకాలం...కాలమున్నంతకాలం...
ధర్మమున్నంతకాలం...దైవమున్నంత కాలం..
ఇలలోన మిగిలేను ఈ విషాధగాథా....

మె : ఓ ప్రియతమా ప్రియతమా నా పిలుపే వినలేవా
నీ చెలినే కనలేవా ఎందున్నావో ఏమైనావో
ప్రహరీలు, పహరీలు దాటి పయనించి నేవచ్చినాను
ప్రళయమ్ముగాని మరణమ్ముగాని నినువీడి నే...
నిలువలేనులే ఎందున్నావో ఏమైనావు.....

డు : ఇక్కడే వున్నాను - ఎక్కడికీ పోలేను
కడవూపిరితో నేనీకై వేచివుంటాను

మె : నీవులేని ఈ లోకం నరకం-నీవున్న చోటే నా స్వర్గం
నిన్నే కలుసుకోనీ...నీలో నిలిచిపోనీ...

ఇద్దరు: కాలమున్నంతకాలం...ధర్మమున్నంతకాలం
దైవమున్నంతకాలం....ఇలలోనా మిగిలిలేను
మా ప్రేమగాధ....ఈ అమరగాధ..

**శ్రీకాకుళ ఆంధ్రమహావిష్ణుకథ (1966)గానం : ఎస్.జానకి,డా.ఎం. బాలమురళీకృష్ణ**

**సంగీతం : పెండ్యాల నాగేశ్వరరావు** **రచన : పింగళి**

ఆలాపన : డు : ఆ....ఆ...... మె : ఆ....ఆ....
డు : ఆ....ఆ...

ప.డు : వసంతగాలికి వలపులు రేగ వరించుటబాలిక
మయూరికాగా వసంతగాలికి వలపులు రేగ
వరించు బాలిక మయూరి కాగా తనువూ మనసూ
వూగీ తూగీ తనువూ మనసూ వూగీతూగీ....
ఒకమైకం కలిగేనులే ఈ మహిమ నీదేనులే...

మె : ఆ...ఆ...ప్రేమతీరు ఇంతేనులే ఏ....ఏ....

ఇద్దరు : ఈ మహిమ నీదేనులే...

చ1)మె: రవంత సోకిన చల్లనిగాలికి - మరింత సోలిన వసంతుడనగా
రవంత సోకిన చల్లనిగాలికి మరింత సోలిన-వసంతుడనగా ఆ....ఆ...

డు : తనువూ మనసూ వూగీ వూగీ-ఈలోకం మారేనులే ఈ మహిమ నీదేనులే

www.mohanpublications.com

ఆధ్యాత్మిక జ్యోతిష,వాస్తు,వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములు
మోహన్ పబ్లికేషన్స్ - కోటగుమ్మం, రాజమండ్రి



మె : ఆ...ప్రేమతీరు బలే హాయిలే...ఏ....ఏ.... ఈ మహిమ నీదేను ....లే...
చ2)డు: విలాస మాధురీ వెన్నెలకాగా మె :విహార లీలలు విందులుకాగా
డు : విలాస మాధురీ వెన్నెలకాగా మె :విహార లీలలు విందులు కాగా
డు : ఏకాంతంలో నీవూ నేనూ ఏకాంతంలో నీవూ నేనూ...
మె : ఒక స్వర్గం కనిపించెలే....ఏ...ఏ..
ఇద్దరు: ఈ మహిమ నీదేనులే ప్రేమతీరు ఇంతేనులే...ఈ మహిమ నీదేనులే...ఏ....

**ప్రేమించు పెళ్ళాడు (1985)** **గానం : ఎస్.జానకి,బాలు**
**సంగీతం : ఇళయరాజా** **రచన : వేటూరి సుందరరామ్మూర్తి**

ప.డు : వయ్యారి గోదారమ్మ ఒళ్ళంత ఎందుకమ్మ
కలవరం కడలి ఒడిలో కలిసిపోతే కలవరం
మె : ఇన్ని కలలిక ఎందుకో కన్నె కలయిక కోరుకో
కలవరింతే కౌగిలింతై... ॥వయ్యారి॥
చ1)డు: నిజము నా స్వప్నం మె : ఒహో..కలనో
డు : ఒహో... మె : లేనో...
డు : ఓహో... మె : హో...
డు : నీవు నా సత్యం మె : ఓహో...ఔనో
డు : ఒహో... మె : కానో
డు : ఒహో... మె : ఓ...
డు : ఊహ నీవే మె : అహ ఆహో ..ఆ....
డు : ఉసురు కారాదా ....ఆ... మె : ఆఁ....
డు : మోహమల్లై మె : ఆహహో...
డు : ముసురుకోరాదా మె : ఆహా
డు : నవ్వేటి నక్షత్రాలు మువ్వల్ని ముద్దాడంగ మువ్వగోపాలుని రాధిక
మె : ఆకాశవీణ గీతాలలోన ఆలాపనై నేకరిగిపోనా... ॥ఒయ్యారి॥
చ2)డు: తాకితే తాపం మె : ఒహో...కమలం
డు : ఒహో... మె : భ్రమరం
డు : ఓహో... మె : ఓ....
డు : పలికితే మైకం మె : ఒహో అధరం...అధరం...
డు : ఆటవెలది మె : ఆహో...
డు : ఆడుకోరావే మె :ఆఁ....
డు : తేటగీతి మె : ఆహో..
డు : తేలిపోనీవే... మె : ఆ...
డు : పున్నాగ కోవెల్లోన పూజారి దోసిళ్ళన్నె యవ్వనాలకు కానుక
మె : చుంబించుకున్న బింబాధరాల సూర్యోదయాలే పండేటి వేళ॥ఒయ్యారి॥

www.mohanpublications.com

ఆధ్యాత్మిక జ్యోతిష,వాస్తు,వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములు
మోహన్ పబ్లికేషన్స్ - కోటగుమ్మం, రాజమండ్రి



**ఇల్లు ఇల్లాలు (1972)** **గానం : ఎస్.జానకి,రాజబాబు(నటుడు)**
**సంగీతం : కె.వి.మహదేవన్** **రచన : అప్పలాచార్య**

మె : వినరా సూరమ్మ కూతురు మొగుడా విషయము చెబుతాను
అసలు విషయము చెబుతాను డు :చెప్పుమరీ
మె : కారుమబ్బులు కమ్మేవేళా కాకులు గూటికి చేరేవేళా డు :కా....కా...
మె : చందమామ తొంగిచూసేవేళాసన్నజాజులు పూచేవేళా; డు :ఆహో...ఓహో...
మె : ఒంటిగ నేను ఇంట్లో ఉంటే ఉయ్యాల ఎక్కివూగుతు వుంటే
లాలిలాలి లాలి లాలిలో డు :ఏం జరిగింది
మె : తలుపు కిర్రున చప్పుడైనదీ గుండె ఝల్లునా కొట్టుకున్నదీ
మెల్లమెల్లగా కళ్ళుతెరచి నేవచ్చినదెవరో చూశాను డు :ఎవలాలు
మె : నల్లనివాడు గుంటకన్నులవాడు గుబురు మీసాలవాడూ
డు : అయ్యబాబోయ్
మె : ఆరడుగుల పొడుగువాడు ముద్దులిమ్మని నన్ను అడిగినాడు
డు : ఏయ్ వాణ్ణి నేనరికేత్తాను
మె : నేనివ్వ నేనివ్వ రానివ్వనంటూ మొఖము దాచుకున్నా
పోనివ్వ పోనివ్వ ముద్దివ్వమంటూ జడను లాగినాడూ
అమ్మా నాన్నా అమ్మానాన్నా కాపాడమంటూ అల్లాడిపోయానూ
అయినా కాని వదలక నన్ను ఒడిసి పట్టినాడు అంతలో వచ్చింది
డు : ఏమిటి మూల్చా మె: కాదూ మా అమ్మ డు : ఏమందీ
మె : వెళ్ళవే నా తల్లి వెళ్ళవే అమ్మా ముద్దులిస్తే నీకు డబ్బులిస్తాడు
మంచి బట్టలిస్తాడు అని ముందుకు తోసింది
డు : ఆ...అది తల్లాకాదు లాక్షసి, పిచాచి దయ్యాం తల్వాతేమయిందోచెప్పు
మె : తప్పనిసరియై వెళ్ళాను సిగ్గుపడుతు నిలుచున్నాను
గదిలోకెత్తుకుపోయాడు కథలూ కబుర్లు చెప్పాడు తన దుప్పటిలోచోటిచ్చాడు
డు : ఛీ కులతా పాపాత్ములాలా నువు నాకొద్దుపో వాడి దగ్గలికే పో
మె : అంతకోపం ఎందుకయ్యా అపుడు నావయసైదయ్యా
డు : ఏమితీ అప్పుడు నీకైదేళ్ళా
మె : ఆ వచ్చినదీ మా తాతయ్యా తాతయ్యా
డు : తాతయ్యా మలి చెప్పవే తాతయ్య మె : తాతయ్య
డు : తాతయ్యా నేను ఎవలోననుకున్నాను తాతయ్యా కొంపముంచేశాడు

**యముడికి మొగుడు (1988)** **గానం : ఎస్.జానకి,బాలు**
**సంగీతం : కీరవాణి** **రచన : వేటూరి సుందరరామ్మూర్తి**

ప. మె : వానజల్లు గిల్లుతుంటే ఎట్టాగమ్మా
నీటిముల్లే గుచ్చుతుంటే ఎట్టాగమ్మా

ఆధ్యాత్మిక జ్యోతిష,వాస్తు,వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములు
మోహన్ పబ్లికేషన్స్ - కోటగుమ్మం, రాజమండ్రి


సన్న తొడిమంటి నడుముందిలే – లయలే చూసి లాలించుకో
డు : ఓ..వానజల్లు గిల్లుడింక తప్పదమ్మా
ఒంటిమొగ్గ విచ్చుకోక తప్పదమ్మా
చితచితలాడు ఈ చిందులో – జతులాడాలి జతచేరుకో
మె : ఓ...వానజల్లు గిల్లుతుంటే ఎట్టాగమ్మా...

చ1)మె: వానవిల్లు చీరచాటు వన్నెలేరుకో వద్దులేదు నా భాషలో
డు : మబ్బుచాటు చందమామ సారెపెట్టుకో హద్దులేదు ఈహాయిలో
మె : కోడె ఊపిరే తాకితే ఈడూ ఆవిరే ఆగదా
డు : కోకగాలులే హోయ్ సోకితే కోరికన్నదే రేగదా
మె : వడగట్టేసి బిడియాలనే ఒడి చేరాను వాటేసుకో
డు : ఊఁ వానజల్లు గిల్లుడింక తప్పదమ్మా
మె : నీటిముల్లే గిల్లుతుంటే ఎట్టాగయ్యా

చ2)డు: అందమంత ఝల్లుమంటే అడ్డుతాకునా చీరకట్టు కానాగునా
మె : పాలపుంత ఎల్లువైతే పొంగుదాగునా జారుపైట కానగునా
డు : కొత్తకోణమే ఎక్కడో పూలబాణమై తాకగా
మె : చల్లగాలిలో సన్నగా కూనిరాగమే సాగదా
డు : తొడగొట్టేసి జడివానకే గొడుగేశాను తలదాచుకో
మె : ఓ...ఓ...వానజల్లు గిల్లుతూంటే ఎట్టాగమ్మా
డు : ఒంటిమొగ్గ విచ్చుకోక తప్పదమ్మా; మె :సన్నతొడిమంటినడుముందిలే
డు : జతులాడాలి జతచేరుకో మె : ఓ....

**గురువును మించిన శిష్యుడు (1963)** **గానం : ఎస్.జానకి,**
**సంగీతం : ఎస్.పి.కోదండపాణి** **రచన : జి.కృష్ణమూర్తి**

పల్లవి: వెన్నెల్లో కనుగీటే తారకా వినవే కన్నె మనసు కరిగించే కోరిక
ఎదలో బాధా ప్రేమే చేదా..ఎదలో బాధా ప్రేమే చేదా
యిది తీరే దారేలేదా... ॥వెన్నెల్లో॥

చ1) : మొగ్గవంటి చిన్నదాన్ని మనసిచ్చానే ॥2
సిగ్గుతోనా నోరువిప్పి చెప్పగలేనే
సొగసరి మొనగాడే గడుసరివాడే ॥2
గుబులు గుండెలో నింపాడే ॥వెన్నెల్లో॥

చ2) : ఒక్కసారి ఓరకంట ననుజూచాడే ॥2
చక్కిలిగింతలు లేపి మది దోచాడే
చుక్కల రేడనే చక్కనివాడే ॥2
మక్కువతో చూడరాడే ॥వెన్నెల్లో॥

www.mohanpublications.com

ఆధ్యాత్మిక జ్యోతిష,వాస్తు,వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములు
మోహన్ పబ్లికేషన్స్ - కోటగుమ్మం, రాజమండ్రి


**అత్తగారు-కొత్తకోడలు** **గానం : ఎస్.జానకి,**
**సంగీతం : ఎస్.రాజేశ్వరరావు** **రచన : కొసరాజు**

పల్లవి: వెన్నెల తెచ్చాడు మాపాపడూ నవ్వులు పంచాడూ
నాకూ నీకూ నీకూ నాకూ అందరికీ మనకందరికి
ఇంటికీ నాకంటికీ పండుగ తెచ్చాడూ
చ1) : మిలమిలలాడే కన్నులతో – జిలిబిలి మెరుపుల చూపులతో
మనసుల మత్తులు కలిగించి–ఆ.....ఆ....ఆ....ఆ...ఆ.... ॥వెన్నెల॥
చ2) : బుడిబుడి నడకలు నడిచాడు – పులకించింది భూదేవి
ముద్దుల మూటల మాటలతో – మురిసిపోవును విద్దెల రాణి
ఆ...ఆ...ఆ...ఆ.....ఆ... ॥వెన్నెల॥
ఆలాపన : ఊ ఊ ఆ...ఆ....ఆ......ఆ.....ఊ

**ఇద్దరు (1997)** **గానం : ఎస్.జానకి,**
**సంగీతం : ఎ.ఆర్.రెహమాన్** **రచన : వేటూరి సుందరరామ్మూర్తి**

పల్లవి: వెన్నెలా వెన్నెలా వెళ్ళిరావె రెచ్చెనే మొదటి కాంక్ష
కన్నులా చల్లకే మధురధార–కలిగెనే ముద్దుకాంక్ష
తూలుతూ వున్నా తుళ్ళిపోతున్నా
కారణం నేనా....నీవే నీవే లే... ॥వెన్నెలా॥
చ1) : వెన్నెలా కన్నులా ఏదెంత మత్తెకించే
ఎదకే ఎదురై హిమాలెన్నో కన్నులపూసే
నీ వేడో పుట్టంగా నేనేడో పూయ్యంగ
ఒడిచేరే ప్రేమికా ఉసురే దోచా... ॥వెన్నెలా॥
చ2) : కన్నులే మూసినా కలలోవచ్చి వయసే గిల్లు
కౌగిలే చేరితే తెలవారుతుంది కాలం
వేసంగి వెన్నెల్లో వేధించే కన్నుల్లా
కవ్విస్తున్న కాంక్షలే కలిపే వరమా ॥వెన్నెలా॥

**రంగుల రాట్నం (1967)** **గానం : ఎస్.జానకి,బి.గోపాలం**
**సంగీతం : ఎస్.రాజేశ్వరరావు** **రచన : కొసరాజు**

ప.మె : వెన్నెలరేయి చందమామ వెచ్చగనున్నది మామ
మనసేదోలా గున్నది నాకేదోలాగున్నది
డు : తీరిచి వెన్నెలకాయువేళ దోరవయసులో పిల్లా
నీకాలాగే వుంటది మనసాలాగే వుంటది
చ1)మె: చల్లనిగాలి తోడురాగా సైగలతో నువు చూడగా
కనుసైగలతో వలవేయగా గుండెలదరగా నీతో
చాటుగా గుసగుసలాడగ సిగ్గౌతున్నది... ॥వెన్నెల॥

ఆధ్యాత్మిక జ్యోతిష,వాస్తు,వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములు
మోహన్ పబ్లికేషన్స్ - కోటగుమ్మం, రాజమండ్రి



చ2)డు: నడకలతోటి వియ్యమంది నవ్వులతో నను పిల్వగా
చిరునవ్వులతో పక్కనిల్వగా చిన్ననాటి ఆ సిగ్గు ఎగ్గులు
చిన్నబుచ్చుకుని చిత్తైపోవటే... ॥వెన్నెల॥
చ3)మె: తీయతీయగా సరసమాడి చేయిచేయి కల్పుతూ
మాటలతో నువు మత్తెక్కించితే
మనసే నాతో రాలేనన్నదోయ్... ॥వెన్నెల॥

**శుభలేఖ (1982)** **గానం : ఎస్.జానకి,**
**సంగీతం : కె.వి.మహదేవన్** **రచన : శ్రీతాళ్ళపాక అన్నమాచార్యులు**

పల్లవి: విన్నపాలు వినవలె – వింతవింతలు
పన్నగపు దోమతెర పైకెత్త వేలయ్యా ॥విన్న॥
చ1) : తెల్లవారు జామెక్కె దేవతలు మునులు
అల్లనల్లనంత వింత నదిగో వారే
చల్ల తమ్మిరేకుల సారసపుగన్నులు
మెల్లమెల్లనె విచ్చి మేలుకొనవేలయ్యా ॥విన్న॥
చ2) : పొంకపుశేషాదులు తుంబురు నారదాదులు
పంకజ భవాదులు నీ పాదాలు చేరి
అంకెల నున్నారులేచి అలమేలు మంగను
వేంకటేశుడా ఆ వేంకటేశుడా రెప్పలు విచ్చి చూచి లేవయ్యా....॥విన్న॥

**సితార (9184)** **గానం : ఎస్.జానకి,**
**సంగీతం : ఇళయరాజా** **రచన : వేటూరి సుందరరామ్మూర్తి**

పల్లవి: వెన్నెల్లో గోదారి అందం నది కన్నుల్లో కన్నీటి దీపం
అది నిరుపేద నా గుండెలో చలి నిట్టూర్పు సుడిగుండమై ॥వెన్నెల్లో॥
బృం : ఆ....ఆ.....
చ1) : జీవిత వాహిని అలలై ఆ....ఆ....
జీవిత వాహిని అలలై ఊహకు ఊపిరివలలై
బంధనమై జీవితమే...నిన్నటి చీకటి గదిలో
ఎడబాటే ఒకపాటై పూలతీవెలో... సుమ వీణమోగునా... ॥వెన్నెల్లో॥
చ2) : నిన్నటి శరపంజరాలు దాటిన స్వరపంజరాన నిలచి
బృం : ఆ.....ఆ....
మె : కన్నీరే పొంగి పొంగి తెరలచాటు నా చూపులు
చూడలేని మంచుబొమ్మనై యవ్వనాలు
అదిమి అదిమి పువ్వులన్నీ చిదిమి చిదిమి
వెన్నెలంత ఏటిపాలు చేసుకొంటినే
నాకు లేదు మమకారం బృం : తనానా

www.mohanpublications.com

ఆధ్యాత్మిక జ్యోతిష,వాస్తు,వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములు
మోహన్ పబ్లికేషన్స్ - కోటగుమ్మం, రాజమండ్రి


మనసు మీద అధికారం బృం : తనానా
నాకు లేదు మమకారం మనసుమీద అధికారం
ఆశలు బాసిన వేసవిలో – ఆవేదనలో రేగిన ఆలాపన సాగే
మదిలే కలలే నదిలో వెల్లువలై పొంగారే
మనసు వయసు కరిగి మదించిన సరాగమే
కలతను రేపిన వలపుల ఒడిలో
తిరిగే సుదులై ఎగసే ముగిసే కథనేనా... ॥వెన్నెల్లో॥

**భక్త కన్నప్ప (1976)** **గానం : ఎస్.జానకి,రావుగోపాలరావు**
**సంగీతం : సత్యం** **రచన : ......**

దు : శివ....శివ...
ప.మె : శివ శివ అననేలరా...శివశివ అననేలరా
కౌగిలిలోనే కైలాసమందగా – కౌగిలిలో నే కైలాసమీయగా
శివ శివ అననేల రా....రా....రా...
చ1) : కొందరికేమో జన్మకో శివరాత్రి ...ఈ
సుందరికీ ప్రతిరాత్రి శుభరాత్రి ॥2
భక్తులకు బ్రతుకు గడుపగా...గడుపగా...ముక్తి
మనబోటి రక్తులకు...సగమ గమద మనిద మదప...
మనబోటి రక్తులకు...ఘడియ ఘడియాకూ ముక్తి...ఈ...
దు : శివ......శి....న మె : శివ
చ2) : టక్కరి మరుని ముక్కడగించెను నాటి ముక్కంటి చూపు
కాలిన మదనుని మేలుకొలిపెను నేటి నీ కొంటెచూపు
సగము మేనిలో..మగువను నిలిపిన ॥2
చంద్రధరుడు ఆ హరుడు – తనువు కానుక ఈ తరుణి కొసగిన
రసిక హరుడు ఈ నరుడు ఊ.....
దు : శివ....శివ.... మె : శివ॥

**లక్ష్మీపూజ (1979)** **గానం : ఎస్.జానకి,**
**సంగీతం : సత్యం** **రచన : వేటూరి సుందరరామ్మూర్తి**

పల్లవి: శ్రీలక్ష్మి జయలక్ష్మి సిరులను కురిపించే శ్రీలక్ష్మి
కరుణించరావే మహాలక్ష్మి మము కరుణించరావే మహాలక్ష్మి
చ1) : పాలకడలిలో ప్రభవించినావు – మురిపాల మాధవుని వరియించినావు
శ్రీపతి హృదయాన కొలువైతివమ్మా
నాపతి పాదాల నను నిలుపవమ్మా ॥సిరులను॥
చ2) : అన్ని జగాలకు మూలము నీవే ఆదిలక్ష్మివమ్మా
పాడి పంటలను ప్రసాదించు నవధాన్య లక్ష్మీవమ్మా

ఆధ్యాత్మిక జ్యోతిష,వాస్తు,వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములు
మోహన్ పబ్లికేషన్స్ - కోటగుమ్మం, రాజమండ్రి


భీరులైనా వీరులచేసేధైర్యలక్ష్మివమ్మా
జగతికి జయమును కలిగించే గజలక్ష్మివినీవమ్మా
వంశము నిలిపే పాపలనిడు సంతాన లక్ష్మివమ్మా
కార్యములన్నీ సఫలము చేసే విజయలక్ష్మివమ్మా
జనులకు విద్యాబుద్ధులునేర్పే విద్యాలక్ష్మివి నీవమ్మా
సర్వ సౌభాగ్య సంపదలిచ్చే భాగ్యలక్ష్మివి నీవమ్మా

**పూజా ఫలము (1964)** **గానం : ఎస్.జానకి,**
**సంగీతం : ఎస్. రాజేశ్వరరావు** **రచన : ఘనం శీనయ్య**

పల్లవి: శివదీక్షా పరురాలనురా నే – శీలమింతైన విడువజాలనురానే
శివదీక్షా పరురాలనురా
అ.ప.: శివశివ గురునాజ్ఞ మీరనురా నే
శ్రీవైష్ణవుడంటే చేరనురా – నే ॥శివదీక్షా॥
చరణం: వడిగ వచ్చి మతము చొరవకురా – శివార్చనవేళ తలుపు తెరవకురా
నా మడుగుకావి చెరగు తీయకురా
మాటి మాటికి నోరు మూయకురా ॥శివదీక్షా॥

**శ్రీవారికి ప్రేమలేఖ (1984)** **గానం : ఎస్.జానకి,**
**సంగీతం : రమేష్‌నాయుడు** **రచన : వేటూరి సుందరరామ్మూర్తి**

సాకీ. : శ్రీమన్మహారాజ మార్తాండ తేజ ప్రియానంద భోజా
మీ శ్రీచరణాంబుజములకు – ప్రేమతో నమస్కరించి మిము వరించి...
మీగురించి ఎన్నో కలలు కన్న కన్నె బంగారు
భయముతో భక్తితో అనురక్తితో శాయంగల విన్నపములు
వచనం: సంధ్యారాగం చంద్రహారతి పడుతున్నవేళ మసకచీకటి
మధ్యమావతి పాడుతున్నవేళ ఓ శుభముహూర్తాన...
పల్లవి: తొలిసారి మిమ్మల్ని చూసింది మొదలు
కదిలాయి మదిలోన ఎన్నెన్నో కథలు ఎన్నెన్నో కథలు
జో అచ్యుతానంద జోజో ముకుందా
లాలి పరమానంద రామగోవిందా...జో...జో....
అ.ప.: నిదురపోని కనుపాపలకు జోలపాడలేక
ఈలవేసి చంపుతున్న ఈడు నాపలేక
ఇన్నాళ్ళకు రాస్తున్న ఊహుఁ ...ప్రేమలేఖ.... ॥తొలిసారి॥
చ1) : ఏ తల్లికుమారులో తెలియదుకాని
ఎంతటి సుకుమారులో తెలుసు నాకు
ఎంతటి మగధీరులో తెలియలేదు గానీ
నా మనసును దోచిన చోరులు మీరు

వలచి వచ్చిన వనితను చులకన చేయక తప్పులుంటే మన్నించి
ఒప్పులుగా భావించి చప్పున బదులివ్వండి ॥తొలిసారి॥

చ2) : తలలోన తురుముకున్న తుంటరి మల్లే
తలపులలో ఎన్నెన్నో మంటలురేపే అబ్బా...అబ్బా..
సూర్యుడు చుట్టూ తిరిగే భూమికి మల్లే
నా ఊర్పుల నిట్టుర్పుకు జాబిలివీడే ఆ..ఆ...
నీజతనే కోరుకుని లతలాగా అల్లుకుని
నాకు మీరు మనసిస్తే ఇచ్చినట్టు మాటిస్తే ఇప్పుడే
బదులివ్వండి ఇప్పుడే బదులివ్వండి... ॥తొలిసారి॥

**పవిత్ర హృదయాలు (1971)** **గానం : ఎస్.జానకి**
**సంగీతం : టి. చలపతిరావు** **రచన : డా.సి.నారాయణరెడ్డి**

సాకీ : శ్రీవెంకటాచల శిఖరాగ్రవాసా
ఆశ్రిత మందార! హే శ్రీనివాసవా హే శ్రీనివాసా !

పల్లవి: శరణన్న వారిని కరుణించే తిరుమలవాసా ! జగదీశా
చల్లని నీ చూపే చాలును స్వామీ
సురుచిర సుందర దరహాస తిరుమలవాసా జగదీశా....

చ1) : అందరు నీ కనుపాపలేకాదా ఈ దీనులపై నీ దయ రాదా ?
ఇలవేలుపై వెలసిన దేవా ఈయింటి చీకటి తొలగించరావా
తిరుమలవాసా జగదీశా... ॥శరణన్న॥

చ2) : ఏ సిరులూకోరి నిను కొలువలేదు ఏ వగములు మేము ఆశించలేదు
కలతలు కనరాని కన్నీరులేని బ్రతుకుంటే చాలు అదే పదివేలు
తిరుమలవాసా...జగదీశా... ॥శరణన్న॥

**అమ్మమాట (1972)** **గానం : ఎస్.జానకి,**
**సంగీతం : రమేష్‌నాయుడు** **రచన : .......**

పల్లవి: ఉష్...సద్దుమణగనీయవోయ్ చందురూడ
ముద్దు తీరుతుందిలే అందగాడ కుదిరింది ఇద్దరికీ భలే జత
ముందుంది చూడవోయ్ అసలు కథ... ॥సద్దు॥

చ1) : మల్లెపూలు మరికాస్త విచ్చుకోనీ – మామగారు మరికాస్త పుచ్చుకోనీ
మల్లెపూలు విచ్చుకోనీ మామగారు పుచ్చుకోనీ
అందాకా ఆగితే మరో ఘడియ దాటితే
అనుక్నుది చేద్దాము అందు చూసుకుందాము ॥సద్దు॥

చ2) : పుట్టినిల్లు విడిచి ఈ పుట్ట చేరుకుంటి
పుట్టెడాశతో నిన్నే చేపట్టాలనుకుంటి – పట్టు చిక్కువరకు ఫలం దక్కువరకు
ఓ పట్టాన వదలనని ఒట్టేసుకుంటి ఉష్.....

www.mohanpublications.com

ఆధ్యాత్మిక జ్యోతిష,వాస్తు,వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములు
మోహన్ పబ్లికేషన్స్ - కోటగుమ్మం, రాజమండ్రి



**క్షత్రియపుత్రుడు** **గానం : ఎస్.జానకి,బాలు**

**సంగీతం : ఇళయరాజా** **రచన : వేటూరి సుందరరామ్మూర్తి**

ప. అ: సన్నజాజి పడకా మంచెకాడ పడకా
చల్లగాలి పడక మాటవినకుందీ ఎందుకే
మనసులో ప్రేమే ఉంది మరువని మాటే ఉంది
మాయని ఊసే పొంగి పాటై రావే... ॥సన్న॥

చ1)దు: కొండమల్లి పువ్వులన్నీ గుండెల్లో
నీనవ్వులన్నీ దండే కట్టి దాచుకున్నా నా కోరికే
పండు వెన్నెలంటి ఈడు ఎండల్లోన
చిన్నబోతే పండించాగా చేరుకున్నా నా దరికే
అండాదండా నీవేనని పండగంతా నాదేనని
ఉండి ఉండి ఊగింది నామనసే
కొండాపల్లి బొమ్మా ఇకా పండు చెండు
దోచెయ్యగా గుండె పంచే వేళైనది రావే
దిండే పంచే వేళైనది రా ....వే.. ॥సన్న॥

మె : అడిగితే సిగ్గేసింది సిగ్గులో మొగ్గేసింది
మొగ్గలా బుగ్గేకంది పో....యే... మాట వినకుంది ఎందుకే...

**కంచుకోట (1967)** **గానం : ఎస్.జానకి,పి.సుశీల**

**సంగీతం : కె.వి.మహదేవన్** **రచన : డా॥సి.నారాయణరెడ్డి**

ప.సు : సరిలేరు నీకెవ్వరు సరసాల సుధాకర
సరిలేరు నీకెవ్వరు సురవైభవాన భూసుర కీర్తిలోన ॥సరి॥

జా : సరిలేరు నీకెవ్వరు రతిరాజ సుందరా
సరిలేరు నీకెవ్వరు సిరిలోనగానీ మగసిరిలోనగానీ... ॥సరి॥

చ1)సు: ప్రజలను నీకంటి పాపలుగా కాచి ఆ
పరరాజులదరంగ కరవాలమును దూసి
శాంతిని వెలయించి సౌఖ్యము పండించి
మము కడుమురిపెంగ పాలించినావు ॥సరి॥

చ2)జా: మరుడే తొందరచేయ విరిబోణులను గూడి
మధువే పొంగులు వార మనసార తూగాడి
ఆ....ఆ......ఆ....ఆ.....ఆ. ॥మరుడే॥
నవ్వులు చిలికించి మువ్వలు పలికించి
యౌవన వీణను కవ్వించినావు... ॥సరి॥

చ3)సు: రాజభోజ రవితేజ దానశ్రిత కల్పభూజ జోహార్...

జా : నీటుగుల్కి సుమకోటి తేనెలానేటి తేటి జోహార్

www.mohanpublications.com

ఆధ్యాత్మిక జ్యోతిష,వాస్తు,వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములు
మోహన్ పబ్లికేషన్స్ - కోటగుమ్మం, రాజమండ్రి



సు : అసమప్రభావ జోహార్ జా :రసికావతంస జోహార్
సు : జోహార్ జోహార్ జా :జోహార్ జోహార్
సు : ఆ....ఆ.....ఆ..... జా :ఆ....ఆ......ఆ.... ॥సరి॥

**శివ (1989)** **గానం : ఎస్.జానకి,బాలు**
**సంగీతం : ఇళయరాజా** **రచన : సిరివెన్నెల**

ప.మె : సరసాలు చాలు శ్రీవారూ వేళకాదు
విరహాల గోల ఇంకానా వీలుకాదు
వంటింట్లో గారాలు ఒళ్ళంతా కారాలేసారు
డు : చురుకైన ఈడు వద్దన్నా ఊరుకోదు
విరజాజి పూలు వంటింట్లో వాడరాదు
చ1)మె: సూర్యుడే చురచుర చూసినా – తీరమే వదలని చీకటే చదివినా
డు : ఆకులే కేకలు వేసినా కౌగిలే వదలను ఆకలే పిలిచినా
మె : స్నానానికే సాయమే రావాలనే తగువా
డు : నీ చూపులే సోకుగా కావాలనే సరదా
మె : పాపిడి తీసి పౌడరుపూసి బయటకే పంపేయనా
డు : పైటతో పాటేలోనికే రానా పాపలా పారాడనా
మె : తీయగా తిడుతూనే లాలించనా ॥సరసాలు॥
చ2)ఆలాపన : తనానన....ననానాన...తానా...తనానన...ననానన
నాన..తనాననన....నాననన....తనాననానననా....
డు : కొత్తగా కుదిరిన వేడుక–మత్తుగా పెదవుల నీడకే చేరదా
మె : ఎందుకో తికమక తొందర–కొద్దిగా కుదరక ఉండనే ఉండదా
డు : ఆరారగా చేరక–తీరేదెలా గొడవా
మె : ఆరాటమే ఆగదా సాయంత్రమే పడదా
డు : మోహమే తీరే మూర్తమే రాదా మోజులే చెల్లించవా
మె : జాబిలే రాడా జాబులే తేడా రాతిరే రాదా ఇకా
డు : ఆగదా అందాకా ఈడుగోల మె : ఇహిహి....(నవ్వు) ॥చురుకైన॥

**శంకరాభరణం (1980)** **గానం : ఎస్.జానకి,బాలు**
**సంగీతం : కె.వి.మహదేవన్** **రచన : వేటూరి & త్యాగరాజస్వామి**

ప.మె : సామజ వరగమనా...సాధుహృత్ సారసాబ్జపాల
కాలాతీత విఖ్యాత సామజవరగమనా సాధుహృత్
సారసాబ్జపాల కాలాతీత విఖ్యాత సామజవరగమనా
అ.ప.: సామని గమజ సుధా ఆ...ఆ...ఆ...సామని గమజ
సుధామయగాన విచక్షణ గుణశీల దయాలవాల
మాంపాలయ సా మజ వరగమనా ఆ...ఆ.....

www.mohanpublications.com

చ1)దు: ఆమనికోయిల ఇలా నా జీవన వేణువులూదగా ॥2
మధురలాలసలమధుపలాలనల ॥2
పెదవిలోని మధువులాను వ్రతము పూని జతకు చేరగా
మె : నిసా...దనీ...మదా..గమా...సమమగ...గదదమ
మనినిద సనిదమ దనిసా దనిసా
గదదమ మనినిద దససని గసనిద
నిసగ నిసగ సమగమ గససని నిగసగ సనినిద
దనినిద మదదని గమదని సనిదమగస ॥సామజ॥
చ2)దు: వేసవిరేయిలా ఇలా నా ఎదలో మల్లెలు చల్లగా ॥2
మదిని కోరికలు మదన గీతికలు ॥2
పరువమంత విరులపాన్పు పరచి నిన్ను పలకరించగా
మె : ఊఁ ఆ...ఆ...ఆ...గమా గమదమగమా
గమనిదమదా మదనిసదని నినిని మదనినినిని
గమదా దదాదదాని మదనీని నీదమగసా
సాసా సానీ సదా సగమద గమదని
మదనిస మదనిస దనిసగమా ఆఁ ఆఁ ఆ దు :శారదా !

**శ్రీరామకథ (1968)** **గానం : ఎస్.జానకి,పి.సుశీల**
**సంగీతం : ఎస్.పి.కోదండపాణి** **రచన : వీటూరి**

ప.మె : సర్వకళాసారము నాట్యము నయన మనోహరము
నవరస భరితము రసిక జనానందము కైవల్యసాధనము ॥సర్వ॥
చ1)సు: అంగ భంగిమల అందము వెలయించే - హావ భావములు ప్రకటించే
జా : రాగ రాగిణుల రక్తిని కలిగించీ-లయలో హొయలే కులికించీ
సు : అలల నిక్వాణము విరహవేదనము
జా : జలద గర్జనము కడలి జృంభణము
ఇద్దరు: క్షణములోన చూపవలెను - అభినయమున తెలుపవలెను ॥సర్వ॥
చ2)సు: హంసగమనమున - అమిత మోహమున విభుని చేరునదే అభిసారిక
జా : అలుకను నటియించు ఖండిత నాయక వలచీ కొలచే స్వాధీన పతిక
సు : శాస్త్రములను గని లక్షణములగొని
సాదనము చేయవె అభినయము
మయూరివై వయారివై చరించవే మెరుపువలె
నడకలోన రాజహంస కదలగ
జా : నటనలోన జగజగాలు కురుగగ
ఇ : జణజ్జణ జ్జణ జ్జణజణనల
హృదయముల పరవశము కలుగవలె ॥సర్వ॥

www.mohanpublications.com

ఆధ్యాత్మిక జ్యోతిష,వాస్తు,వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములు
మోహన్ పబ్లికేషన్స్ - కోటగుమ్మం, రాజమండ్రి



**ఛాలెంజ్ (1984)** గానం : ఎస్.జానకి,బాలు
**సంగీతం : ఇళయరాజా** రచన : వేటూరి

ప.దు : సాయంకాలం సాగరతీరం నాచెలి ఒళ్ళో
చెలి సందిళ్ళో రోజూ మోజుగా జల్సాచేయరా
విరజాజి పూల గంధమంటి అందమంతా నీదిరా
మె : సాయంకాలం సాగరతీరం వెచ్చని ఒళ్ళో
వెన్నెల గుళ్ళో తాజామోజులే రోజూ చూడరా
నడి రాతిరల్లే పగటిపూట రాసలీలలాడరా
చ1)దు: కాపురమొస్తే కాదంటానా కౌగిలి నీకే లేదంటానా
కవ్వించి నవ్వించి కసితీరా కరిగించి కధకాస్త నడిపించవా...
మె : మరుమల్లె మరుగిచ్చుకునేవేళ కళ్ళు
మరిగుచ్చుకునేవేళ లేనంటావా పొదరింటికి
పూతకొచ్చి పొంగుతున్న పులకరింతవేళకి ॥సాయం॥
చ2)మె: సిగ్గనిచెప్పి పొమ్మంటావా చక్కెర విందే లేదంటావా
రేపంటు మాపంటు అంతటితో ఆపంటూ తెల్లారిపోనిస్తావా
దు : చెలిగాలి మరిపించే వేళ జంటచలి పెంచుకునే వేళ
రమ్మంటావా సందిళ్లకి ఒంటిగుండె చావలేని
పలకరింత గోలకి... ॥సాయం॥

**శంకరాభరణం (జతిస్వరం)** గానం : ఎస్.జానకి,బాలు
**సంగీతం : కె.వి.మహదేవన్** రచన : .......

దు : సారిగరీ గపదాపా మె :సారిగరీ గపదాపా
దు : సరిగపదా పగరీ మె :సరిగపదా పగరీ
దు : రిగపదసానీ దాపా మె :రిగపదసానీ దాపా
దు : గపదపదప గపదపదప గపదప మె :గపదదదప
దు : ఊఁ గపదపదప గపదపదప గపదప
మె : గపదపదప గపదపదప గపదప
దు : రిగ పగపగ రిగపగపగ రిగపగ మె :రిగ పగపగ రిగపగపగ రిగపగ
దు : సరిగ రిగప గపద పదరిసా మె :సరిగ రిగప గపద పదరిసా
దు : రిగప గపదపదస దసగరీ మె :రిగప గపదపదస దసగరీ
ఇ : ససరిరి...గగపప...రిరిగగ...పపదద...
గగపప...దదసస...పపదద...ససరిరిసా
రిసా...రిసా...రిసా....
దు : ఆ...ఆ.....ఆ....ఆ....ఆ.....ఆ
మె : ఆ...ఆ....ఆ.....ఆ.....ఆ...ఆ..

ఆధ్యాత్మిక జ్యోతిష,వాస్తు,వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములు
మోహన్ పబ్లికేషన్స్ - కోటగుమ్మం, రాజమండ్రి



డు : ఆ..ఆ...ఆ...గపద పగరి రిగప గరిస
మె : ఆ..ఆ..ఆ...ఆ..గపద పగరి రిగప గరిస
డు : దసరి పదసా గపదా రిగపా
మె : దసరి పదసా గపదా రిగపా
డు : సానిద నీదప దాపగ పదప
మె : పదసరీగరి — డు : సరీగరీ
మె : రిగపదాపదా — డు : పదాపదా
మె : పదసరీగరి — డు : సరీగరీ
మె : రిగపదాపదా — డు : పదాపదా
ఇ : సా...రీ...గా..సా..దా...పా...

**స్వయంకృషి (1987)** — **గానం : ఎస్.జానకి,బాలు,శైలజ**
**సంగీతం : ఇళయరాజా** — **రచన : వేటూరి**

ప.మె : సిగ్గుపూబంతి ఇసిరే సీతామాలచ్చి మొగ్గ
ఊఁ మొగ్గ ....తన...మొ...మొగ్గ..
డు : మొగ్గ సింగారం ఇరిసే సుదతీ మీనాచ్చి
ఇ : సిగ్గు పూబంతి ఇసిరే
మె : ఇసిరే సీతామాలచ్చి
డు : సిగ్గు పూబంతి ఇసిరే సీతామాలచ్చి
మె : సిగ్గు పూబంతి ఇసిరే సీతామాలచ్చి
ఇ : మొగ్గ సింగారం ఇరిసే సుదతీ మీనాచ్చీ
మె : సొగసు సంపెంగ గుత్తులు మెత్తగ తాకంగ
డు : సొగసు సంపెంగ గుత్తులు మెత్తగ తాకంగ
ఇ : రాముని సిత్తంలో కాముడు సింతలురేపంగ ॥సిగ్గు॥

చ1)డు: విరజాజి పూలబంతి అరసేతి మోయలేని విరజాజిపూలబంతి
అరచేతి మోయలేని సుకుమారి ఈసిన్నిదేనా
శివుని విల్లుమోసిన జాణ ఈ సిన్నిదేనా
మె : ఔరా అని రామయ కన్నులు మేలమాడి నవ్విన సిన్నెలు
ఔరా అని రామయ కన్నులు మేలమాడి నవ్విన సిన్నెలు
సూసి అలకలొచ్చిన కలికి సూ సీ అలకలొచ్చిన
కలికి ఏసినాది కులుకుల మొలికి ॥సిగ్గు॥

చ2)మె: సిరసొంచి కూరుసున్న గురిచూసి సేరుకున్న
సిరసొంచి కూరుసున్న గూరిచూసి సేరుకున్న
శై : తేరే...ఆ రామయ్య తళుకు మసురుతున్న
రామయ్య కులుకు తేరే ఆ రామయ్య తళుకు

mohanpublications.com www.mohanpublications.com

ఆధ్యాత్మిక జ్యోతిష,వాస్తు,వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములు
మోహన్ పబ్లికేషన్స్ - కోటగుమ్మం, రాజమండ్రి


ముసురుతున్న రామయ్య కులుకు మెరిసి మెరుపు
మొగ్గయిసాగె...వలపుపంట సిగ్గైనాది
జా,శై : సిగ్గుపూబంతి ఇసిరే సీతామాలచ్చి ॥సిగ్గు॥

**ఆఖరిపోరాటం (1988)** **గానం : ఎస్.జానకి,బాలు**
**సంగీతం : ఇళయరాజా** **రచన : వేటూరి**

ప.దు : స్వాతి చినుకు సందెవేళలో లేలేత వణకు
అందగత్తెరో హాయ్ మబ్బే కనుగీటే
అరె మత్తేపైట దాటే చలే కొరుకుతుంటే
చెలే ఒదుగుతుంటే భలేగుంది పడుచు ముచ్చటా హాయ్...
భలే కదా గాలి యిచ్చటా
మె : స్వాతి చినుకు సందెవేళలో లేలేత వలపు
అందగాడిలో మాయ్ ఈడే ఉరుముతుంటే
నీడే తరుముతుంటే సరాగాల తోటే
స్వరాలల్లుకుంటే పద అంది పడుచు పూపొద
ఇదే కదా చిలిపి ఆపద...
చ1)దు: ఈ గాలితో ఒకే చలి ఈ దెబ్బతో ఆరే బలి
మె : ఈ ప్రేమలో ఒకేగిలి..ఈ పొద్దుతో సరేసరి
దు : ఈ తీగకే గాలాడక
మె : నా వీణలే అల్లాడగా
దు : నరాలన్నీ వేడి పదాలెన్నో పాడ
మె : వరాలిచ్చి పోరా వరించాను లేరా
దు : సన్నని జల్లుల సన్నని గిల్లులు సాగినవేళా కురిసిన ॥స్వాతి॥
చ2)మె: ఈ వానలా కథేమిటో నా వంటిలో సడెందుకో
దు : నీ కంటిలో కసేమిటో నా కంటికి తడెందుకో
మె : తొలివానలా గిలిగింతలో....
మె : పెనవేసిన కవ్వింతలో
మె : ఏదోమాట నాతో పెదాలందు ఆడ
దు : శ్రుతి మించిపోయి లయే రేగిపోగా
మె : మబ్బుల చాటున యెండలు సోకిన అల్లరివేళ మురిసిన ॥స్వాతి॥

**జ్యోతి (1976)** **గానం : ఎస్.జానకి,బాలు**
**సంగీతం : చక్రవర్తి** **రచన : కొసరాజు**

ప.దు : సిరిమల్లె పూవల్లె నవ్వు చిన్నారి పాపల్లె నవ్వు
చిరకాల ముండాలి నీనవ్వు చిగురిస్తు ఉండాలి
నీ నవ్వు నీ నవ్వు... ॥సిరి॥

www.mohanpublications.com

ఆధ్యాత్మిక జ్యోతిష,వాస్తు,వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములు
మోహన్ పబ్లికేషన్స్ - కోటగుమ్మం, రాజమండ్రి


చ1) : చిరుగాలి తరగల్లె మెలమెల్లగా సెలయేటి నురగల్లె తెలతెల్లగా
చిననాటి కలలల్లె తియ తియ్యగా
ఎన్నెన్నో రాగాలు పలికించగా పలికించగా ॥సిరి॥
చ2) : నీ పదెవిపై నవ్వులే కెంపుగా నా కనులలో నవ్వు తొలి మెరుపుగా
చెక్కిళ్ళపై నవ్వు నునుసిగ్గుగా
పరువాన్ని ఉడికించి ఊరించగా ఊరించగా ॥సిరి॥
చ3) : నీ నవ్వు నా బ్రతుకు వెలిగించగా ఆవెలుగులో నేను పయనించగా
మె : ఆ...ఆ..ఆ... వెలుగుతూ ఉంటాను నీ దివ్వెగా
నే మిగిలి ఉంటాను తొలి నవ్వుగా తొలినవ్వుగా ॥సిరి॥

**పదహారేళ్ళవయసు (1978)** **గానం : ఎస్.జానకి,**
**సంగీతం : చక్రవర్తి** **రచన : వేటూరి సుందరరామ్మూర్తి**

పల్లవి: సిరిమల్లెపువ్వా సిరిమల్లె పువ్వా చిన్నారి చిలకమ్మా
నావాడు ఎవరే నాతోడు ఎవరే ఎన్నాళ్ళకొస్తాడే ॥సిరిమల్లె॥
చ1) : తెల్లారబోతుంటే నాకల్లోకి వస్తాడే
కళ్ళార చూదామంటే నాకళ్ళు మూస్తాడే
ఆ అందగాడు నా ఈడుజోడు ఏడే
ఈ సందెకాడ నా చందమామ రాడే
